**శ్రీకాళహస్తి,అక్టోబర్ 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గం చైతన్య వంతులైన ప్రజలు.2014 ఎన్నికల్లో వైకాపా నాయకుడు పరాజయం పొందారు. అయితే నియోజకవర్గంలో వైకాపాను పటిష్టం చేయటానికి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పక్కా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు. ఆయన గెలిచినప్పటి నుంచి నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తమ సమస్యలుగా పరిష్కరిస్తున్నారు.ఇక ఎవరు కష్టంలో ఉన్నా ఎవరు బాధల్లో ఉన్నా తానున్నానని భరోసా కల్పిస్తున్నారు. ఇక ఆయన గెలిచిన తరువాత ప్రభుత్వ పథకాలే కాకుండా తన సొంత పథకాలు అందజేస్తున్నారు.తోపుడు బండ్లు, కరోనా కష్ట కాలంలో నేనున్నానని ఆదుకోవటం,పేద ముస్లిం వధువులకు సుమారు 40వేలనుంచి 50వేల విలువచేసే బహుమానాలు,ఇక కార్యకర్తలకు తనతో నమ్మకంగాఉన్న వారికి మోటార్ సైకిళ్లు, ప్రతిగ్రామంలోనూ తన అనుచరునికి ఏర్పాటుచేసుకొని వారికి జీతాలు,పార్టీకార్యాలయంలో అందులో సుమారు వందమంది ఉద్యోగులు వారికి జీతభత్యాలు అందిస్తున్నారు.గెలిచిన తరువాత బెంగళూరు వెళతాడులే మా ఇష్టారాజ్యంగా పరిపాలించివచ్చునని భావించిన నాయకుల అంచనాలు తలకిందులయ్యాయి. ఆయన గెలిచినప్పటినుంచి నియోజకవర్గంలోనే ఉంటూ పార్టీ కార్యక్రమాలను రాష్ట్రంలో ఏ శాసనసభ్యుడు అమలు చేయనిరీతిలో అమలు చేస్తూ గడపగడపకు కార్యక్రమం అందిస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం 'ప్రజా దర్బార్' పేరుతో పార్టీ కార్యాలయంలో సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఇలా తనకు ఎదురులేకుండా చేసుకుంటూ పార్టీ తిరుగులేని రీతిలో తీర్చి దిద్దారు.



## అల్లూరి జిల్లాలో లంపిస్కిన్ వ్యాధి

**రాజవొమ్మంగి, అక్టోబరు 18, ప్రభాతవార్త:** దేశాన్ని వణికిస్తున్న లంపిస్కిన్ వ్యాధికి వ్యాక్సిన్ అందుబాటులో లేదు. ఒరిస్సా, చత్తీష్‌గడ్, తమిళనాడు బోర్డర్లులో ఈవ్యాధి బయటపడగా ఆబోర్డరు జిల్లాల్లో మాత్రమే వ్యాక్సిన్ వేస్తున్నట్లు పశువైద్యులు ధ్రువీకరిస్తున్నారు. ఈవ్యాధి సోకిన పశువుల్లో శరీరం అంతా బొబ్బలు ఏర్పడి తరువాత పుండ్లుగా మారి పశువు యొక్క ఆరోగ్యస్థితి క్రమేపీ తగ్గుతూ చనిపోవడం జరుగుతుంది, అల్లూరి సీతారామరాజు జిల్లాలో రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంఈవ్యాధి బయట పడింది. చికిలింత పంచాయతీ మద్ది బందల గ్రామసమీప కాళ్ల గోవింద్ అనే గిరిజనుడుకి చెందిన పశువులు, చిన్నయ్యపాలెం గ్రామానికి చెందిన చీమల అప్పలకొండకు చెందిన రెండు ఎద్దులు, చిన్ని నూకరాజుకు చెందిన పశువులు, జమ్మిచావిడి గ్రామానికి చెందిన బొడ్డు నానాజీకి చెందిన నాలుగు దూడలుల్లో ఈవ్యాధికి గురైనాయి. జెడ్డంగి పశువైద్యశాల వెటర్నరీ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావును ప్రభాతవార్త వివరణ కోరగా వ్యాధి సోకిన పశువులకు మెలోనెక్స్, డిసిఆర్, ఎవిల్, వంటి మందులను వేస్తున్నామన్నారు. మూడు రోజులు పాటు ఈమందులు క్రమం తప్పకుండా వేస్తే వ్యాధి తగ్గుదల ఉంటుందని అన్నారు. ఈవిషయంపై రాజవొమ్మంగి మండల పశువైద్యాధికారి తరుణ్‌ను ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా ఈవ్యాధికి ఇంకా వ్యాక్సిన్ రాలేదన్నారు. ప్రస్తుతం పశువులు ఎక్కడా చనిపోయిన దాఖలాలు లేవన్నారు.

## పవన్ ఓ పొలిటికల్ జోకర్: మంత్రి కాకాణి

**నెల్లూరురూరల్, అక్టోబరు18 ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఓ పొలిటికల్ జోకర్ అని రాష్ట్ర వ్యవసాయ, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి విమర్శించారు. మంగళవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని వైయస్సార్సీపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సుపుత్రునిపై నమ్మకంలేని ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు దత్తపుత్రుడైన పవన్‌తో రాజకీయ విన్యాసాలు చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమం అంశాల్లో ఏమీ మాట్లాడలేని ప్రతిపక్షాలు ఏదో ఒక అంశంతో రాజకీయ దుమారాన్ని లేపాలని ప్రయత్నిస్తున్నాయన్నారు. హైదరాబాద్‌ను గ్రేటర్ స్థాయిలో అభివృద్ధి చేసినందువల్లే ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిందని గతంలో పవన్ పదేపదే వ్యాఖ్యానించారన్నారు. అందుకు సంబంధించిన ఆధారాలు న్నాయన్నారు. ప్రస్తుతం మాట మార్చి మూడు రాజధానుల పేరిట మూడు ప్రాంతాల అభివృద్ధిని వ్యతిరేకించడం తగదన్నారు. ఆయా వ్యాఖ్యలపై ఆయనకే స్థిరత్వం లేదని ఎద్దేవా చేశారు. గతంలో 64 అసెంబ్లీ స్థానాలు గెలిచి, పటిష్ట ప్రతిపక్ష నేతగా ఉన్న వైయస్ జగన్మోహన్‌రెడ్డిని విశాఖ ఎయిర్‌పోర్టులో రన్‌వే మీదే అరెస్ట్ చేశారని గుర్తుచేశారు. ఆరోజు' నారా' వారి రాజ్యాగం అమలులో ఉందన్నారు. ప్రస్తుతం కేవలం ఒక్క స్థానం గెలువక పోయినా పవన్ స్వేచ్ఛగా విహరించేందుకు అమలులో ఉన్న అంబేద్కర్ రాజ్యాంగమే కారణమని స్పష్టంచేశారు. రహస్య ఒప్పంద రాజకీయాలు చేస్తోన్న చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్‌లు చరిత్ర హీనులుగా మిగిలిపోతారన్నారు. ప్రతిపక్ష హోదాకు అర్హతలేని పవన్‌కు ముఖ్యమంత్రిని విమర్శించే నైతికహక్కు లేదన్నారు. విమర్శలు స్థాయికి తగినట్టుగా ఉండాలని, వ్యక్తిగత విమర్శలు చేస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



## చంద్రబాబుకు పదవి కట్టబెట్టడమే పవన్ లక్ష్యం

### ప్రజలకు మంచి చేస్తే.. వైసీపీ విముక్తి నినాదమా!: అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి పదవిలో కూర్చో బెట్టాలన్నదే పవన్‌కళ్యాణ్ తాపత్రయం తప్పా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం ఏ కోశానా లేవని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు రాష్ట్రంలో ప్రజా ఆమోదం లేదని, గత ఎన్నికల్లో రెండు చోట్ల ఓడిపోవడమే ఇందుకు నిదర్శనమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 24వ డివిజన్‌లో మంగళవారం స్థానిక కార్పొరేటర్ సంపంగి రామాంజినేయులతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి స్థానికంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలన్న తపన తప్పా ప్రజలకు మేలు చేయాలన్న ఆకాంక్ష ఏ మాత్రం లేదన్నారు. గతంలో జనసేన టీడీపీ, బిజెపికి మద్దతు ఇచ్చి ఐదేళ్లపాటు వారు అధికారంలో ఉన్నా రాష్ట్ర అభివృద్ధిపట్ల, ప్రజా సంక్షేమం పట్ల ఏ ఒక్క నాడూ ఐదేళ్ల పాలనలో ప్రశ్నించిన పాపాన పోలేదన్నారు. నేడు అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికార వికేంద్రీకరణకు ప్రయత్నం చేస్తుండటం అందుకు మద్దతుగా విశాఖ వాసులు నిర్వహించిన సదస్సు విజయవంతం కావడంతో ఓర్వలేని పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపైన వ్యక్తిగత కక్షతో విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ వైసీపీ విముక్తి నినాదం ఎందుకు చేస్తున్నారని, అన్నివర్గాలు సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నందుకా, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాన్ని చేరువ చేస్తున్నందుకా అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నందుకా వైసిపి విముక్త ఆంధ్ర ప్రదేశ్ కావాలని ఆయన ప్రశ్నించారు. ఎవరో వ్యక్తిగత అజెండాతో నపిచేస్తున్న పవన్‌కళ్యాణ్‌ను రాష్ట్ర ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. మూడేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు గడప వద్దకే చేరాయన్న ఆనందంతో ఉన్నారని వైసీపీ ప్రభుత్వంతోనే మాకు మేలు జరుగుతుందన్న భావన ప్రజల్లో ఉందన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా వైసీపీ ప్రభుత్వంకు వచ్చిన ఇబ్బంది ఏమీ లేదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓ బిరెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నేతలు అనంత చంద్రారెడ్డి, ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, బిసి రమేష్‌గౌడ్, పోతులయ్య, చిరంజీవి, ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, ఆరెకటిక సంఘం నేతలు దివాంజీ, నాగేంద్ర, సంపంగి రాయుడు, గోవిందు, చంద్రనాయక్, రామయ్య, కార్పొరేటర్లు సైఫుల్లాబేగ్, లీలావతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

## 'యు' జీనియస్ నేషనల్ క్విజ్, లక్ష్యాల్లోనే ఉత్తమమైన విద్య



**విజయవాడ, అక్టోబరు 18, ప్రభాతవార్త :** లక్ష్యాలలో ఉత్తమమైన విద్య వెదికి వెదికి ఎంపిక చేసుకోవాలని జివిఎస్‌డబ్ల్యుఎస్ జివిఎమ్‌వి స్టేట్ డైరెక్టర్ సగిలి షాన్ మోహన్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. మంగళవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆంధ్రాబ్యాంక్, కార్పొరేషన్ బ్యాంక్) జాతీయ స్థాయిలో నిర్వహించిన 'యు' జీనియస్ నేషనల్ క్విజ్ కార్యక్రమంలో 18 జిల్లాల నుండి 400 పాఠశాలల నుండి హాజరైన సుమారు 850 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం క్విజ్‌లో పాల్గొన్న విద్యార్థులకు మొమెంటోలు, కప్‌లు, సర్టిఫికెట్లు అందచేశారు. కార్యక్ర మంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఫీల్డ్ జనరల్ మేనేజర్ నవనీత్ కుమార్, డిప్యూటి జోనల్ హెడ్ పివిజెఎన్ మూర్తి, డిజిఎమ్ వి.రమేష్, రీజనల్ హెడ్ రజనీకాంత్‌లు పాల్గొన్నారు.

19-10Pg4 :Layout 1 10/19/22 11:49 PM Page 1



వార్త

ప్రభుత్వ పదవిని చేపట్టిన ప్రతి వ్యక్తి తనను తాను ప్రజల ఆస్తిగా భావించుకోవాలి.

-థామస్ జఫర్సన్

# యువతపై 'మాదక' వలయం

దేశంలో అదుపులేకుండా పెరుగుతున్న మాదకద్రవ్యాల ఉత్పత్తి, సరఫరా, వినియోగం ప్రమాదఘంటికలు మోగిస్తున్నాయి. ఒకనాడు కేవలం నగరాలకే పరిమితమైన ఈ విష సంస్కృతి ఇప్పుడు పొగమంచులా పట్టణాలకు, గ్రామాలకు కూడా విస్తరిస్తున్నది. భారతదేశ జనాభాలోదాదాపు ఐదు శాతం మత్తుమందులకు బానిస అయ్యారనే వార్తలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. మత్తువ్యాపారం ఇప్పటి కిప్పుడు ప్రారంభమైందికాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. యేడాదియేడాదికి ఇది పెరిగిపోతున్నది. ప్రమాదకర పరిస్థితులను నివారించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వయంత్రాంగం కంటితుడుపు దాడులతో చేతులు దులుపుకుంటున్నది. మాదకద్రవ్యాలపై కొన్ని పాశ్చాత్య దేశాలు యుద్ధమే చేస్తుంటే మన దేశంలో ఆ పరిస్థితి ఏమాత్రం కన్పించడంలేదు. ఎలా నిరోధించాలో స్పష్టంగా తెలిసినా ఈ రక్కసిని పారద్రోలలేకపోతున్నారు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి దేశాన్ని అభివృద్ధివైపు నడిపించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈ మత్తు రక్కసికోరల్లో చతికిల పడుతున్నాడు. మనదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఈ మత్తుసామ్రాజ్యం విస్తరించిపోతున్నది. కేంద్ర సామాజిక, న్యాయ సాధికారిత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో అఖిలభారత వైద్యవిజ్ఞానసంస్థ నేషనల్ డ్రగ్స్ డిపెడెన్లెన్స్ సెంటర్ సంయుక్తంగా చేసిన సర్వేలో అనేక విస్తుపోయే వాస్తవాలు ఇటీవల వెల్లడయ్యాయి. దేశవ్యాప్తంగా నూట ఎనభైఆరు జిల్లాల్లో దాదాపు రెండు లక్షలకుపైగా ఇళ్లల్లో నాలుగు లక్షల డెబ్బైవేల మందిని పైగా కలుసుకుని వివరాలు సేకరించారు. మత్తుమందుల వినియోగంలో క్షేత్రస్థాయిలో ఇంతటిసమగ్రంగా పరిశీలన గతంలో ఎప్పుడూ జరగలేదనే చెప్పొచ్చు. దేశజనాభాలో 2.8శాతంగంజాయి, రెండు శాతం ఓపియం వంటి నల్లమందు, హెరాయిన్ వంటి మత్తుమందులు వాడుతున్నట్లు సర్వేలో బయటపడింది. కొద్దిమంది మాత్రమే రసాయనాలతో కూడిన మాదకద్రవ్యాలు వాడుతున్నట్లు వెల్లడయింది. ఇప్పుడు ఇక గంజాయి సాగు విపరీతంగా పెరిగిపోయింది. అటు రసాయనిక మాదకద్రవ్యాల ఉత్పత్తి నేరుగా విదేశాల నుంచి దిగుమతి అవుతున్న ఖరీదైన మత్తుమందులు ముఖ్యంగా యువతను మత్తుకోరల్లో విలవిల్లాడిస్తున్నాయి. దేశంలో ఉత్తరప్రదేశ్, పంజాబ్, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల్లో భారీగా వినియోగం, ఉత్పత్తి జరుగుతున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్, ఒడిశా సరిహద్దుల్లో ఉన్న అడవుల్లో భారీస్థాయిలో గంజాయి సాగు జరుగుతుంది. ఈ విషయం ఇటు అధికారులకు, అటు పాలకులకు తెలిసినా భౌగోళిక పరిస్థితుల కారణంగా అడ్డుకోలేకపోతున్నారు. ఆ ప్రాంతాల్లో పండే గంజాయి భారతదేశం మొత్తానికి ఎగుమతి అవుతున్నది. ముంబయి నుంచి జలమార్గంలో విదేశాలకు కూడా సరఫరా అవుతున్నట్లు ఇటీవల పట్టుబడుతున్న కేసులు వెల్లడిస్తున్నాయి. అమెరికా తర్వాత గంజాయిని అత్యధికంగా భారతదేశంలోనే స్వాధీనం చేసుకుంటున్నారు. యాంపిటమైన్ టైప్ స్టిమ్యులెన్స్ తరహా రసాయనిక మందుల తయారీలో ఆసియాఖండం మొత్తంమీద మయన్మార్, ఇండియాలోనే అత్యధికంగా ఉన్నట్లు వెలుగుచూసింది. ఔషధతయారీ పరిశ్రమకు కేంద్రంగా మారిన హైదరాబాద్‌లో చాపకింద నీరులా ఎటిఎస్‌తరహా మత్తుమందుల ఉత్పత్తి విస్తరిస్తున్నది. మూతబడ్డ ఔషధ పరిశ్రమలను లీజుకు తీసుకొని కొంతమంది మాదకద్రవ్యాలను ఉత్పత్తి చేసే వ్యాపారం చేస్తున్నారు. హైదరాబాద్ నగర శివారులో ఇలాంటి పరిశ్రమ ఒకటి పట్టుబడింది. ఆ పరిశ్రమ నుంచి ఆసియా దేశాలకు ఈ మత్తుమందును ఎగుమతి చేస్తున్న విషయం కూడా వెలుగు చూసింది. నాచారం పారిశ్రామిక వాడలో కూడా ఇలాంటి పరిశ్రమను కొనుగొన్నారు. ఇక విదేశాల నుంచి వస్తున్న కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటివి పెద్ద ఎత్తున పట్టుబడుతున్నాయి. మొన్న జలమార్గంలోవస్తున్న పన్నెండువందల కోట్ల విలువైన మత్తుమందులు ఆకస్మిక దాడుల్లో కొనుగొన్నారు. మంగళవారం పంజాబ్‌లో రెండున్నర కోట్ల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. ప్రతిరోజూ దేశంలో ఎక్కడో దగ్గర వందలాది కోట్ల విలువైన ఈ మత్తుమందులు పట్టుబడుతూనే ఉన్నాయి. సరఫరా అవుతున్న దాంట్లో పట్టుబడుతున్నది పదిశాతం కూడా ఉండకపోవచ్చునని అధికారవర్గాలే చెప్తున్నాయి. ఈ పట్టుబడిన కేసుల్లో కూడా నేరస్తులు జైళ్లకు వెళ్లి వచ్చి తిరిగి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. పోలీసులు, చట్టాలు, జైళ్లన్నా ఈ వ్యాపారులకు భయంభక్తి లేదనే విషయం మళ్లీ పట్టుబడుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. చాలా కేసులు వీగిపోతుండడం కూడా ఇందుకు కారణం. ఈ వ్యాపారం, వాడకం ఏరూపంలో ఉన్నా నిర్దాక్షిణ్యంగా కూకటివేళ్లతో పెకిలించాల్సిందే. అందులో మరోవాదనకు తావులేదు. ఇప్పుడు ఈరక్కసి సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పాఠశాలలకు కూడా విస్తరించడంఆందోళన కలిగిస్తున్నది. ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న బాలబాలికలను కూడా ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి ఈమత్తులోకి దించుతున్నారు. ఈమాదకద్రవ్యాల వ్యసనం వినాశనానికి దారితీస్తుందని, దీనిని సమైక్యంగా ఎదుర్కొని నిరోధించాలని ఎందరో పెద్దలు ఏనాటి నుంచో పిలుపునిస్తున్నారు. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన తరుణమిది. స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్యవాదులు కలిసికట్టుగా ఈ మహమ్మారిపై పోరుతలపాల్సిన సమయమిది.

ప్రతిభ గనిలోని బంగారం వంటిది అయితే, తెలివి ఆ బంగారాన్ని బయటకు తెచ్చే కార్మికుని వంటిది.



బ్లెస్సింగ్‌టన్

ప్రభుత్వ విధానంలో ఒక ప్రయోగం ప్రజాస్వామ్యం. అది ఓట్లను లెక్కించగలదే కాని, దాని బరువును చూడలేకపోవడం దాని దౌర్బల్యం.



విలియం రాల్ఫ్ఇంగే

## ప్రజావాక్కు



### చిట్‌ఫండ్స్ మోసాలు అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ చిట్ ఫండ్స్ మోసాలు శృతిమించి పోతూ ఉన్నాయి. ముఖ్యంగా ఉమ్మడివరంగల్ జిల్లాలో కొన్ని చిట్‌ఫండ్స్ సంస్థలుప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుండి చిట్టీలు వేయించుకుని ప్రతీ నెలా చిట్టీ డబ్బులు తీసుకుని చిట్టీ పూర్తి అయిన తర్వాత కూడా చిట్టీల డబ్బులు ఇవ్వకపోవడంతో వారు నరకయాతన పడుతూ ఆయా చిట్‌ఫండ్స్ సంస్థల ముందు ధర్నాలు, గొడవ చేస్తున్న సందర్భాలు ఎక్కువగా ఉంటున్నాయి. అనేక చిట్‌ఫండ్స్ సంస్థలు చిట్ వసూళ్ల పేరు మీదకోట్లాది రూపాయలు కూడబెట్టి ఇల్లు, భూములు కొంటూ వారి ఆస్తులు పెంచుకుంటూ చీటీలు వేసేవారికి ఎగనామం పెడుతూ ఉన్నారు. ప్రభుత్వం, పోలీసుశాఖ స్పందించి చిట్ ఫండ్స్ సంస్థల ఆగడాలను అరికట్టి చిట్టీ దారులకు డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, కలువాయి నెల్లూరుజిల్లా

### రైతుల పరిస్థితి దయనీయం!

అటు దేశంలో, ఇటురాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. అధికవర్షాలు, అనూహ్యంగా పెరిగిన ఎరువుల, క్రిమిసంహారక మందుల ధరలు, కూలీల సమస్యతో వ్యవసాయం ఏ మాత్రంగిట్టుబాటుకావడం లేదు. పంట చేతికొచ్చే సమయంలో అధిక వర్షాలు తీవ్రనష్టం కలిగిస్తున్నాయి. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న పాలకులు అందుకు భిన్నంగా రైతుల వ్యవసాయ, కుటుంబ ఖర్చులను రెట్టింపు చేశారు. మరల ఏదోరైతులకు పెద్ద సాయం చేసినట్లు రైతు భరోసా, కిసాన్ సమ్మాన్ అంటూ పత్రికల్లో భారీ ప్రకటనలు గుప్పిస్తున్నారు. తాము చేసిన వాగ్దానాలమాట మరిచి కోట్ల రూపాయల ఖర్చుతో మభ్యపెట్టే భారీప్రకటనలు విడుదల చేయడం సిగ్గుచేటు.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### బయటపడేస్తున్న బయో వ్యర్థాలు

ఆస్పత్రులు, ల్యాబ్‌లలో వినియోగించే సిరంజీలు, చీము, రక్తం అద్దినదూది, చేతితొడుగులు, మాస్కులు, కాలంచెల్లిన మందులు, ఇంజక్షన్ సీసాలు తదితర ఆస్పత్రి వ్యర్థాల నిర్వహణ నిబంధనల ప్రకారం జరగట్లేదు. ప్రభుత్వ ఆస్పత్రులలో కొంతమేర నిబంధనలను పాటిస్తున్నా, కొన్నిప్రైవేట్ ఆస్పత్రులు, గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్నవారు తమ ఇష్టానుసారంగా వీటిని బయట పడేస్తున్నారు. బయటపడేసిన సూదులు, బ్లేడ్లు గుచ్చు కొనిచెత్తసేకరణ సిబ్బందిఅనారోగ్యం పాలవుతున్నారు. నిబంధనలను చాలా ఆస్పత్రులు పాటించడం లేదు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఆకలి తీర్చని ఆర్థికశక్తి!

ప్రపంచ ఆకలి సూచీ తాజా గణాంకాల ప్రకారం భారత్ 121 దేశాలో దిగువన 107వస్థానంలోఉంది. ఆసియాలో పాకిస్థాన్, శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ కన్నా తీసికట్టుగా ఉంది. అంతర్గత అలజడులతో సతమతమవుతున్న అఫ్ఘానిస్థాన్ కన్నా మాత్రమే కాస్తా మెరుగ్గా ఉంది. ఈ స్థితి గత సంవత్సరం ఉన్న స్థితి కన్నా దిగజారింది. ఈ మధ్యనే ఆర్థిక శక్తిగా బ్రిటన్‌ని వెనక్కి నెట్టి భారత్ ప్రపంచంలోనే ఐదోస్థానం ఆక్రమించిన ఘనతను చూశాం. మరికొన్నేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా అవతరించబోతుందన్నవార్తలు వింటున్నాం. అయితే ఆర్థిక శక్తి నాణేనికి మరోవైపుఆకలిశక్తిగా అవతరిస్తే ఫలితమేముంటుంది? ప్రపంచ ఆకలిసూచీగణాంకాలు కూడా ఆషామాషీగా లెక్కించినవి కాదు. 2030సంవత్సరానికల్లా ఆకలిని నిర్మూలించాలన్న ఐక్యరాజ్య సమితి లక్ష్యానికి భారత్ దూరంగానే ఉందనిచెప్తోన్న గణాంకాల్లో ఉన్నవాస్తవాన్ని గుర్తించిప్రభుత్వం తగుపథకాల్ని చేపట్టాలి.

- డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ప్రధాని చెప్పాలి

రాష్ట్రానికి రాజధాని అమరావతేనని రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రులు ప్రకటనలు చేస్తున్నారు. ఎనిమిది సంవత్సరాలక్రితం అమరావతిలో రాజధాని శంకుస్థాపన చేసిన ప్రధాని మోడీ రాజధాని విషయంలో అనేక వాగ్దానాలు చేశారు. అంతేగాక దేశ ప్రధానిగా రాష్ట్రం బాగోగులు చూడాల్సిన బృహత్తర బాధ్యత ఆయన మీద ఉంది. అయితే దురదృష్టవశాత్తు రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంలోనూ అమరావతి గురించి ఒక్క మాట కూడా చెప్పలేదు. ఈ విషయంలో ప్రధానిగా ఆయన వ్యవహారశైలి బాధ్యతారాహిత్యంగా ఉంది. రాష్ట్ర బిజెపి నేతలు కూడా విభజన హామీల అమలులో రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ లబ్ధి కోణంలోనే చూస్తున్నారు. హామీలు అమలు చేయకుండా మనుగడ లేదన్న సత్యాన్ని నేతలు గ్రహించాలి.

-జి.రామకృష్ణ,ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ముందడుగు

ఎవరైనా ఒక కార్యం చేయతలపెడితే చాలు వీరిని అనేక సమస్యలు చుట్టుముడుతుంటాయి. అవరోధాలు, ఆటంకాలు ఏర్పడుతూంటాయి. వారంటే ఇష్టంలేని వారు ఏవేవో అంటుంటారు. తమ మాటలతో వీరినినిరుత్సాహ పరుస్తుంటారు. కార్యసాధన కోసంవేగంగా వెళుతున్న వీరికి మోకాలు అడ్డుపెట్టి పడేయాలని చూస్తుంటారు. అయితే ఇలాంటి వారిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ సంకల్పబలంతో ధైర్యంగా తమ లక్ష్యం వైపు సాగిపోవటం చేయాలి. అదే ఉత్తమం.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజల గోడు పట్టని మునుగోడు ఎన్నిక!

**ఈ ఉప ఎన్నికల ఓటింగ్ నాటికి ఎన్ని చిత్రాలు ఎన్ని ఘర్షణలు తలెత్తినా అన్నింటిని చిత్తుచేస్తూ ఓటర్ మహాశయుడు మటన్ ముక్క, మందు, మనీ మాయలో పడకుండా ఎక్కడికక్కడ వివేకంతో గతంలోని ఈ గడ్డపోరాటాల వారసత్వ స్ఫూర్తితో చైతన్యవంతులై పార్టీల కుతంత్రాలను కట్టడిచేస్తూ కూడబలుక్కునే తోడు దొంగల బాగోతాన్ని బద్దలు కొడుతూ ముందుకు వెళితే ఏ గోడు ఉండదు. అంబేద్కర్ అందించిన ఓటు వజ్రాయుధంతో మరెక్కడా మరో ఉప ఎన్నికలు పునరావృతం కాకుండా సరైన నిర్ణయంతో పార్టీలకు నాయకులకు వణుకుపుట్టేలా చరిత్రను తిరగరాయండి.**



మేకిరి దామోదర్

మునుగోడు ఉప ఎన్నిక ఎందుకోసం. ఈ నియోజకవర్గంలో స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి అభివృద్ధిలో ఎవరిది ఎంతపాత్ర ఉంది. ఈ నియోజకవర్గంలో ఏ సామాజిక వర్గ ప్రజలు ఉన్నారని పరిశీలిస్తే బిసి, ఓబిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బహుజనులు అధికంగా నివసిస్తున్నారు. కానీ ఈ నియోజకవర్గం అగ్రకులాల ఆధిపత్య కబంధహస్తాల్లో ఇన్నాళ్లు కొనసాగుతుంది. సుమారు 90 శాతం ఉన్న బహుజనుల మధ్య అనైక్యతను రెచ్చగొడుతూ కులాల, మతాల మధ్య చిచ్చుపెడుతూ విభజించి పాలిస్తున్నారు. అంతేకాకుండా ఎన్నికల వేళ ఓట్ల కోసం ధనం, మద్యం, ఉచితాలు, బహుమతులు, తాయిలాల పేరుతో మెజారిటీ ఓట్లను కొల్లగొడుతూ స్వాతంత్ర్యం వచ్చిననాటి నుండి అగ్రకులాల వారు చట్టసభలో కూర్చుంటున్నారు. మెజార్టీ జనాభా అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా అన్నిపార్టీలు వ్యవహరిస్తున్నాయి. ఈ ఉపఎన్నికలో ఏ ఒక్క ప్రధాన పార్టీ కూడా బహుజనులకు అవకాశంఇవ్వడం లేదు. అగ్రకులాలకు ఓట్లు వేసే అనామకులుగా బహుజనులు భావిస్తున్నారు. నేడు ఉప ఎన్నికల పేరుతో ప్రజాస్వామ్యంలోని బహుళపార్టీల వ్యవస్థలో ప్రజాభివృద్ధి కోసం పార్టీలు మారుతున్నామని బూటకపు మాటలతో వారి వారి వ్యక్తిగత, స్వార్థ ప్రయోజనాల ప్రతిష్టగా భావించి మధ్యంతరంగా ఉప ఎన్నికలకు సిద్ధపడ్డారు. పార్టీ ఏదైనా, నాయకులు ఎవరైనా అందరూ 'ఎర్ర గురిగింజ నీతినే అవలంబిస్తున్నారు. ఎన్నికలు వస్తేగాని ప్రజల సమస్యలు, బాధలు గుర్తుకురావడం లేదు. ఓట్ల వేటలో వాటినే వల్లె వేస్తూ కపట ప్రేమను ప్రకటిస్తారు. ద్వితీయ శ్రేణి నేతలకు డబ్బులు వలవేస్తూ జంపింగ్ జిలానీలుగా మారుస్తున్నారు. కోట్ల ధనం కుమ్మరిస్తూ రణక్షేత్రంగా మారుస్తున్నారు. అప్యాయంగా కలిసి ఉండే ప్రజలు తోపులాటలు, ఘర్షణలు, కక్షలతో వీడు ఆ పార్టీవాడు, వాడు ఈ పార్టీ వాడని విభజన రేఖలు సృష్టించుకుని గొడవపడుతున్నారు. మరోవైపు ఈ నియోజకవర్గంలో ఎక్కువ శాతం ఓట్లు కలిగిన పద్మశాలి, యాదవ, గౌడ కులాలను కులసంఘాల పేరుతో విందులు నజరానాలతో ఆశల వల వేస్తున్నారు. ఒకరిని మించి ఒకరు ఎత్తులు, జిత్తులు వేస్తూ చిత్తు చేస్తున్నారు. బహురూపుల వేషాలు, మాటలతో మునుగోడు ప్రజలతో మైండ్‌గేమ్ (మానసిక క్రీడ) మొదలెట్టారు. ఇది ప్రజల కోసమా! వారి స్వార్థ ప్రయోజనాల కోసమా! అనేది విచక్షణతో ఆలోచించాలి ఓటరు మహాశయులు. మునుగోడులో తాజా గణాంకాల ప్రకారం మొత్తం ఓటర్లు రెండు లక్షల 41వేల 367 కాగా, పురుషులు ఒక లక్ష 21వేల 501, స్త్రీలు ఒక లక్ష 19వేల 859గా నమోదు అయినారు. ఇందులో బోగస్ ఓట్లుఎన్ని ఉన్నాయో! ఏ పార్టీ వాటా ఎంతో ఓటింగ్ తర్వాత తెలుస్తుంది.

ఇవన్నీ పార్టీలు, నాయకులు ఆడే ఓటు గేమ్‌గానే విశ్లేషకులు భావిస్తున్నారు. 'ఏరు దాటాక బోడ మల్లయ్య' అనే తీరుగా వ్యవహరిస్తున్నారు. ఉపఎన్నిక అనేది ఏదో ప్రత్యేక అసాధారణ పరిస్థితుల్లో వస్తే ఆహ్వానించక తప్పదు. వ్యక్తుల, పార్టీల స్వార్థ ప్రయోజనాల కోసం మధ్యంతరంగా ఉపఎన్నికలకు పాల్పడుతున్నారు. ఓటర్లు ఓట్ల ద్వారా ఐదేళ్ల ఆయుష్షు పోస్తే, ఆయా నియోజకవర్గాలకు ప్రజలకు అభివృద్ధి చేయమని, కంటికి రెప్పలా కాపాడుకోవాలనే దాన్ని విస్మరించి స్వార్థ అనైతిక రాజకీయ క్రీడకు వేదికగా ఉప ఎన్నికలను మార్చుతున్నారు. గతంలో దుబ్బాక, హుజురాబాదు, నేడు మునుగోడు ఉప ఎన్నికలు ఆయా నియోజకవర్గ ప్రజలు ఆకాంక్షించినవి కావు. దుబ్బాక, హుజురాబాద్ నియోజకవర్గాల్లో గతంలో ఇచ్చిన ఉపఎన్నికల హామీలన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగానే ఉన్నాయి. పార్టీల స్వార్థ ప్రయోజనాలు తీరినాయి కానీ ప్రజలపై భారం తప్పలేదు. త్వరలో ఎలాగూ శాసనసభ సాధారణ ఎన్నికలు జరగాల్సి ఉండగా




మునుగోడు నియోజకవర్గం ప్రజలపైన ఉపఎన్నికల పిడుగు పడింది. కాదుకాదు పార్టీ నాయకులే వేసినారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడడం భావ్యమా! పారదర్శకంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో విఫలమవుతుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ధనం, మద్యం, ఉచితాలతో అరచేతిలో స్వర్గం చూపుతూ ఓటర్లను మభ్యపెడుతున్న అన్నిపార్టీల, నాయకులు ఆగడాలకు అంతులేకుండాపోతుంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా రాజ్యాంగం స్వయం ప్రతిపత్తి కల్పించిన సంస్థలను దుర్వినియోగం చేస్తూనే ఉంది. పేరుకే ప్రజాస్వామ్యం ఎన్నికల్లో అంతా ధనస్వామ్యమే చెలామణి అవుతుంది. దీనికి అన్ని పార్టీలు నాయకులు బాధ్యులే. బాధ్యత వహించాల్సిందే. రాబోయే మునుగోడు ఉపఎన్నిక తీర్పుతో ఓ పార్టీ అధికారం మాదే అని, మరో పార్టీ వారు జాతీయ పార్టీకి బహుమానమని, సెక్యులరిస్టులకు మేమే పేటెంట్లమని, ఇంకో పార్టీవారు మెజార్టీ ప్రజల భావజాలానికి పేటెంటు మాదే అని ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. ఇక్కడ చెప్పొచ్చే విషయమేమంటే? నియోజకవర్గ ప్రజల సమస్యలు, బాధలు వారి ఆకాంక్షలు ఈ ఉపఎన్నికల్లో చర్చించకుండా పక్కదారి పట్టిస్తున్నారు. మరోవైపు ఎన్నికల్లో నేడు ప్రధాన రాజకీయ పార్టీలు నిలబెట్టింది ఒకే ధనిక సామాజిక ఉన్నతవర్గం వారినే. మెజార్టీ ప్రజలైన బహుజనులను ఏ ఒక్కపార్టీ అభ్యర్థిగా నిలపలేదు. ప్రజల ముందు మాత్రం గెలుపు గుర్రాలంటూ చిలుక పలుకులు పలుకుతున్నారు. ఓట్ల కోసం మాత్రం అనైతికంగా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారు. ప్రజాధనాన్ని ఖాజేసేవారు. వీరిలో అంతర్గతంగా ఉన్న ఐక్యతను బహుజనులు గ్రహించాలి. వీరి వ్యక్తిగత, స్వార్థ ప్రయోజనాలు పార్టీల ఆధిపత్య ధోరణులకు ఆటస్థలంగా చేస్తూ ఉప ఎన్నికలను తెస్తూ ప్రజాస్వామ్యాన్ని నడమంతరాన ఖూనీ చేస్తున్నారు. విడ్డూరం ఏందంటే ఓటర్ మహాశయుడు తన ఓటుతో వీరికి ఐదేళ్ల ఆయుష్షు పోస్తే ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని ఇంతదారుణంగా అపహాస్యం చేస్తూ ఇది అభివృద్ధి కోసం, ప్రజల కోసం అంటూ మాయమాటలతో ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. అంతెందుకు నేటికీ పార్టీల్లో అగ్రకుల ఆధిపత్యం కొనసాగుతుంది. రాజరికంలోనూ నేడు కూడా ప్రజాస్వామ్యంలో రూపం మారి చెలామణి అవుతూనే ఉంది. పార్టీలు, నాయకులు ప్రజలకు ఏం చేయకపోయినా అండగా ఉంటారనుకుంటున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోయినా నెత్తినెత్తుకొని ఊరేగుతారు అనుకుంటున్నారు. ఎందుకంటే నేతలదంతా ఒకే కులం, ఒకే మతం. అందరూ 'ఆ తాను ముక్కలే' అదే ప్రజాధనాన్ని దోచుకుని దాచుకోవడంలో ఆరితేరినారు. అందరిది ఇందులో అందవేసిన చేయే. ప్రజలను కులాలు, మతాల పేరుతో అజ్ఞానంలో మూఢ త్వంతో తన్నుకు చచ్చేలా చేయడం వీరికి వెన్నతో పెట్టిన విద్య. ప్రజలకు గానుగెద్దులా కండ్లకు గంతలు కట్టడం పరిపాటిగా మారింది. 75 ఏళ్ల స్వాతంత్ర్య వజ్రోత్సవాలు దేశంలో జరుపు కున్నాం కానీ ఆకలి, పేదరికం, రైతుల ఆత్మహత్యలు, మహిళా రిజర్వేషన్లు, స్వేచ్ఛ, సమానత్వం, రాజకీయ, ఆర్థిక, సామాజిక సమానత్వం అందని ద్రాక్షగానే మిగిలిపోతుంది. అధికారం, దేశ సంపద, కొన్ని ధనిక అగ్రవర్ణాల కులాల చేతుల్లోనే బంధీ కాబడింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు కల్పించిన నియోజకవర్గాల్లో మాత్రమే వారికి ప్రాతి నిధ్యం తప్ప వేరేచోట్ల అన్ని పార్టీల్లో అగ్రవర్ణాలదే పెత్తనం చెలామణి అవుతుంది. ఈ ఉప ఎన్నికల ఓటింగ్ నాటికి ఎన్ని చిత్రాలు ఎన్ని ఘర్షణలు తలెత్తినా అన్నింటిని చిత్తుచేస్తూ ఓటర్ మహాశయుడు మటన్ ముక్క, మందు, మనీ మాయలో పడకుండా ఎక్కడికక్కడ వివేకంతో గతంలోని ఈ గడ్డపోరాటాల వారసత్వ స్ఫూర్తితో చైతన్యవంతులై పార్టీల కుతంత్రాలను కట్టడిచేస్తూ కూడబలుక్కునే తోడు దొంగల బాగోతాన్ని బద్దలు కొడుతూ ముందుకు వెళితే ఏ గోడు ఉండదు. అంబేద్కర్ అందించిన ఓటు వజ్రాయుధంతో మరెక్కడా మరో ఉప ఎన్నికలు పునరావృతం కాకుండా సరైన నిర్ణయంతో పార్టీలకు నాయకులకు వణుకుపుట్టేలా చరిత్రను తిరగరాయండి. ●

# మహిళా ఖైదీల హక్కులకు రక్షణ ఏది!

ఎం. సుమన్‌గౌడ్

పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధి ధ్యేయంగా అన్నిసంస్థల అభివృద్ధి జరిగేలా ప్రభుత్వం పనిచేయాలి. కానీ తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి ఆదాయం ఇవ్వడమేకానీ అభివృద్ధికి దూరంగా ఉంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కేవలం మహిళలకు స్పెషల్ జైలు ఒకటి మాత్రమే ఉంది. అన్ని జిల్లా జైలులో పురుషులతో పాటే మహిళా జైళ్లు కలిగి ఉన్నాయి. వాటికి పురుషులే అధికారులుగా ఉండడం వలన వారి కిందనే మహిళా సిబ్బంది పనిచేయాలి. పురుష అధికారుల కింద పనిచేయడం మహిళలకు ఇబ్బందికరమే. మహిళాఖైదీలకు పురుష ఖైదీలకు ఒక్కరే డాక్టర్‌గా ఉండడం వలన అది ఇబ్బందికరం. మహిళలకు అనేక ఆరోగ్యసమస్యలు ఉంటాయి. ఇతర సమస్యలు అన్నీ మహిళా ఖైదీలు సమస్యలను పురుష అధికారులకు చెప్పలేరు. వారు పొందవలసిన హక్కులు పూర్తిస్థాయిలో పొందలేకపోతున్నారు. అదే మహిళా జైలుకి మహిళలే అధికారులుగా ఉంటే సాటి మహిళగా అన్ని సమస్యలు అర్థం చేసుకొని వారికి పూర్తి న్యాయం చేయవచ్చు. దానికి అనుగుణంగా మహిళా సిబ్బందిని నియమించి మహిళా జైలు నడపాలి. అనేక మంది మహిళా ఖైదీలువారి సమస్యలు పురుషఅధికారులకు చెప్పుకోలేక ఇబ్బంది పడుతున్నారు. ప్రతి మహిళా జైలుకి ఒక మహిళా అధికారి, ఒక మహిళా డాక్టర్ ఒక సైకాలజిస్ట్‌ను నియమించి ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో వారి హక్కులను పొందేలా చూడాలి. ఎన్నో సార్లు ప్రముఖ వ్యక్తులు వివిధ సందర్భాలలో అరెస్టయి జైలు జీవితం గడిపిన వారు పురుషులు అధికారులు సిబ్బంది మహిళల బ్యారక్లోకు వస్తున్నారు. రక్షణ లేదు అని పత్రికల మీడియా



ముందు చెప్పినా సమస్యను ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం. వరంగల్ సెంట్రల్ జైలులో మహిళా స్పెషల్ జైలు ప్రతిపాదన వచ్చినా దానిని కూల్చివేసి ఇంతవరకు ముగ్గు కూడా పోయలేదు. నిర్మాణ జరగలేదు. అక్కడి మహిళా ఖైదీలను సిబ్బందిని హైదరాబాద్, దూర ప్రాంతాలకు తరలించారు. అన్నింటికీ దూరంతో ఇబ్బందిపడుతున్న సందర్భాలు ఉన్న నిజామాబాద్ సంగారెడ్డి సెంట్రల్ జైల్ ప్రతిపాదన ఉన్నా నిజామాబాద్‌లో అన్ని సౌకర్యాలు ఉన్నా జైలు సెంట్రల్ జైలుకు అనుమతి ఇచ్చి మహిళలకి ప్రత్యేక జైలు ఏర్పాటు చేయాలి. మహిళా అధికారులను మహిళా సిబ్బందిని నియమించాలి. మహిళలకు ప్రత్యేక జైళ్లు ఏర్పాటు చేయడం వలన మహిళా అధికారి ఉంటుంది. కాబట్టి వారి సమస్యలు అన్ని చెప్పుకోవడానికి మహిళగా వారి సమస్యలు తీర్చడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మహిళ వృత్తి నైపుణ్యం వారికి ఆశ్రమలో శిక్ష అనుభవించిన తరువాత బయటకి వస్తే సమాజంలో తమ స్వశక్తితో సంపాదన చేసుకునేలా వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు, కుట్టుమిషన్ ఇంకా అనేకరకాల శిక్షణఇచ్చి వారికి నైపుణ్యం పెంపొందిస్తే తన స్వశక్తితో బయట సమాజంలో బతకడానికి సులభం అవుతుంది. హైదరాబాద్‌లో తప్ప మిగతా అన్ని చోట్ల పురుషులతో పాటే వాటి పక్కనే మహిళలకు ప్రత్యేక బ్యారక్‌లు పెట్టి మహిళా ఖైదీలను ఉంచుతున్నారు. వాటికి పురుషులే అధికారులుగా ఉన్నారు. మహిళా జైళ్ల ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తే మహిళా అధికారిగా చేస్తారు. ప్రమోషన్స్ కూడా తొందరగా వచ్చే అవకాశాలు ఉంటాయి. సిబ్బందికి కూడా పోస్టులు పెరిగి ప్రమోషన్స్ తొందరగా వస్తాయి. మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి అని చట్టాలు చెబుతున్నాయి. ప్రభుత్వం అన్ని విధాల ఆలోచన చేసి వారికి తగిన న్యాయం చేయాలి. ●

# హింసాత్మకంగా హిజాబ్ వ్యతిరేక నిరసనలు

బుర్ర మధుసూదన్ రెడ్డి

ఇరవై రెండేళ్ల కుర్దిస్థాన్ ప్రాంత యువతి 'మహసా అమిని' సెప్టెంబర్ 16, 2022న టెహరాన్ పోలీస్ కస్టడీలో మరణించిన వార్త విన్న ఇరానీ మహిళా లోకం గళమెత్తి పలుపట్టణ వీధుల్లో ముస్లిం సంప్రదాయ ఛాందసవాద ప్రభుత్వానికి వ్యతిరేక ఉద్యమాలను తీవ్రతరం చేయడంతో పలువురి ప్రాణాలు గాలిలో కలవడం జరిగింది. గత నెల మహసా అమిని ఇరాన్ రాజధాని టెహ్రాన్ నగరంలో ముస్లిం సంప్రదాయ దుస్తువులతో హిజాబ్ సరిగ్గా ధరించలేదనే చిన్న కారణంతో ఆ దేశ 'మొరాలిటీ పోలీస్' విభాగం కస్టడీలోకి తీసుకొన్న పిదప మూడు రోజులు కోమాలోకి వెళ్లి చివరకు 16 సెప్టెంబర్‌న ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచింది. ఇబ్రహీమ్ రైసీ అధ్యక్షుడిగా నడుస్తున్న ఇరాన్ ప్రభుత్వం గత 15ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన మొరాలిటీ పోలీస్ (గష్ట్ -ఈ- ఆశబ్) విభాగంలోని మహిళా పోలీసులు మహానగరాల్లో గస్తీ తిరుగుతూ సంప్రదాయ ఛాందస వస్త్రాధారణ, హిజాబ్ నియమాలను మహిళలు కఠినంగా పాటించేలా విధులను నిర్వహిస్తున్నారు. నగరాల్లో హిజాబ్‌ను పాటించని మహిళలకు అవగాహన కల్పించడం, హద్దుమీర వద్దంటూ హెచ్చరికలు చేయడం, దుస్తువులు వేసుకునే పద్ధతులను వివరించడం జరుగుతోంది. మహసా అమిని అనే యువతి హిజాబ్‌ను సరిగ్గా ధరించలేదని, టైట్ దుస్తువులు ధరించిందన్న ఆరోపణలతో మొరాలిటీ పోలీసులు అరెస్టు చేయడం, కస్టడీలో మూడు రోజులు ఉన్న తరువాత గుండె పోటుతో మరణించడం జరిగిందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ విషయాన్ని నమ్మని ఇరాన్ ప్రజలు, ముఖ్యంగా మహిళలు హిజాబ్ వ్యతిరేక ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ తీవ్రతరం చేశారు. ఈ ఉద్యమానికి ప్రపంచ దేశాల పౌరులు, మహిళలు తమ సంఘీభావాన్ని తెలపడం ఉప్పెనలా మొదలైంది. మహసా అమిని మరణంతో మొదలైన హిజాబ్ వ్యతిరేక మహిళా ఉద్య మాలు వీధుల్లో చెలరేగడం, ఇరాన్ పోలీసులు అమానవీయంగా అణచివేయడం, అరెస్టులు చేయడం, జైలులో వేయడం జరుగు తోంది. మహసా అమిని మరణానికి వ్యతిరేకంగా ఇటీవల టెహ్రాన్ నగర వీధుల్లో హిజాబ్ వ్యతిరేక గళాలను వినిపిస్తూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేయడం చూశాం. 1979 తరువాత ఇలాంటి భారీ ఉద్యమం జరగడం ఇదే మొదటిసారి అని తెలుస్తు న్నది. ఈ మహిళా ఉద్యమంలో మహిళలు హిజాబ్ మాస్కులను కాల్చడం, బోడిగుండు చేసుకోవడం, పొట్టి దుస్తువులు (బికినీ) ధరించడం జరిగింది. ఖురాన్ బోధనల ప్రకారం పబ్లిక్ ప్లేసుల్లో మహిళలు వదులు దుస్తువులను, కాళ్లు, చేతులు, కప్పేలా ధరించడం, హిజాబ్ విధిగా వినియోగించడం నేటి ఛాందసవాద ఇబ్రహీమ్ రైసీ ప్రభుత్వం కఠిన నిబంధనల అమలుకు మోరల్ పోలీసు



విభాగాన్ని ఏర్పాటు చేసి కట్టడి చేస్తూ వస్తున్నది. మహసా అమిని ప్రాంతమైన కుర్దిస్థాన్‌లో హిజాబ్ వ్యతిరేక ఉద్యమాలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. ఇరాన్‌లోని 46 ప్రధాన పట్టణాల్లో మహిళా ఆందోళనలు, హింసాత్మక ఘటనలు, పోలీసులు, సైన్యం కాల్పులతో అణచివేయడం ఏకకాలంలో జరుగుతోంది. 'నా దేహం నా ఇష్టం' మహిళా స్వేచ్ఛ, మహిళలు -జీవితం- స్వేచ్ఛ, నిరంకుశ పాలకులు మరణించాలి' అంటూ నియంత ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు కలిగిన ప్లెకార్డులు ధరించి మహిళా లోకం చూపిస్తున్న తెగువ, ధైర్యం ఉద్యమాలకు ఊపిరిపోస్తున్నాయి. ఇరానీ ఫుట్‌బాల్ క్రీడాకారుడు అలీ కరామీ, ప్రముఖ నటులు పాంటీ బెహరామ్, మాజీ ఇరానీ అధ్యక్షుడు మహమ్మద్ కటామీ, నోయిడా మహిళలు (బోడిగుండు చేసుకొని), బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా, బరాక్ ఒబామా దంపతులు లాంటి పలువురు ప్రముఖులు ఈ ఉద్యమానికి గళాలు కలపడంతో వీధులు నినాదాలతో మార్మోగుతున్నాయి. ఇరానియన్ నటి ఇల్నాజ్ నరోజీ మహిళా ఉద్యమానికి సంఘీ భావంగా హిజాబ్‌ను తొలగించుకోవడంతోపాటు బికినీ ధరించి తన వ్యతిరేకతను వ్యక్తం చేయడం చర్చనీయాంశం అయింది. గత కొన్ని రోజులుగా వందకుపైగా పోలీసులు, పౌరులు ఈ ఉద్యమంలో చనిపోవడం, ప్రభుత్వ కార్యాలయాలు అగ్గిపాలవడం జరిగింది. హిజాబ్ వ్యతిరేక ఉద్యమానికి వ్యతిరేకంగా ప్రభుత్వ సౌజన్యంతో హిజాబ్‌ను సమర్థిస్తూ కూడా ప్రదర్శనలు జరుగు తున్నాయి. ఇరాన్ నగరాల్లో నిర్వహించిన సర్వేలో 72 శాతం మహిళలు హిజాబ్‌ను వ్యతిరేకించడం, 15శాతం మాత్రమే సమర్థించడం గమనించారు. కరుడుగట్టిన సంప్రదాయ ఛాందస వాది ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీమ్ రైసీ వ్యక్తిగతంగా హిజాబ్, మహిళా దుస్తుల నియమాల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్న విషయం మనకు విదితమే. ప్రపంచవ్యాప్తంగా పలువురు హిజాబ్ సంప్రదాయాన్ని వ్యతిరేకిస్తూ తలనీలాలు ఇవ్వడం, నియమాలకు విరుద్ధంగా డ్రస్సులు ధరించడం కొనసాగుతోంది. సంప్రదాయాలు సౌలభ్యం కోసమని, దుస్తువులు ఆరోగ్య పరిరక్షణకని, మతబోధనలు పౌరుల సుఖమయ జీవనానికని, మతగ్రంథాలు జీవన మార్గాలను చూపడానికని మానవాళి నమ్మాలి. మతం ముసుగులో ఛాందస భావాలకు చరమగీతం పాడాలని, మారుతున్న కాలంతోపాటు మానవ జీవనశైలిలో మార్పులను అంగీకరించాలని తెలుసుకుందాం. డిజిటల్ యుగంలో వేషధారణ వ్యక్తిగతమని, అసభ్యతకు తావులేని దుస్తువులు ధరించడం మహిళల హక్కు అని నమ్ముదాం. ఇరాన్‌లో మహిళలకు సమాన హక్కులు లేవనే విషయం నేటి ప్రపంచ సమాజానికి నమ్మశక్యంగా లేదు. లింగ వివక్ష లేని మానవ సమాజం నిర్మితం కావాలని, పురుషులకు సమానంగా స్త్రీలకు కూడా మానవ హక్కులు కల్పించబడాలని కోరుకుందాం. మహిళాలోకాన్ని మర్యాదగా చూసుకుందాం. ●



## జీవీఎంసీ కమిషనర్ రాజాబాబును కలిసిన కె కె రాజు



అల్లిపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబును విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజ కవర్గంలో గల పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా నియోజకవర్గంలో గల కొండవాలు ప్రాంతాల్లో గెడ్డలు, రిటైనింగ్ వాల్స్ ఆధునీకరణ, నియోజకవర్గం కొత్తగా సేంక్షన్ అయిన ఇండోర్ స్టేడియంకు స్థలం సేకరణ తదితర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీస ుకోవాలని అలాగే జీవీఎంసీ కాంట్రాక్టర్స్ సంబందించిన పెండిం గ్‌లో ఉన్న బిల్లులను చెల్లింపులు జరపాలని కె కె రాజు కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వీరారెడ్డి, కన్వీనర్ గొంప చంద్రమౌళి, వీరభద్రరావు, సత్యనారాయణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### దొండవాక ఉప్పుటేరు ఒడ్డున

## చేపలు మృతి

- ఆందోళన చెందిన మత్స్యకారులు
- విచారణ చేపట్టాలంటూ మత్స్యకారులు డిమాండ్
- ఉప్పుటేరును సందర్శించిన అధికారులు



నక్కపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త



మండలంలోని పెదతీనార్ల శివారు దొండవాక ఉప్పుటేరు ఒడ్డుకు చనిపోయిన చేపలు కొట్టుకురావడంతో మత్స్యకారులు ఆందోళనకు గురయ్యారు. మంగళవారం ఉప్పు టేరులో చేపలు చనిపోయిన విషయాన్ని తెలుసుకున్నే మత్స్యకారులు ఒడ్డుకుచేరు కొని, హెటిరో వ్యర్థ జలాల వల్ల చేపలు చనిపోయా యంటూ, దీనివల్ల మత్స్యకా రులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేయాలని, హెటిరో కంపెనీపై చర్య తీసుకోవాలని, మత్స్యకా రులకు నష్టపరిహారం ఇవ్వాల ని, ఉప్పుటేరులో టన్ను వరకు చేపలు చనిపోయాయని ఆరోపిస్తూ, ఆందోళనకు దిగారు. ఉప్పుటేరులో చేపలు చనిపోయిన విషయం తెలుసుకున్న జేఏసీ నాయకులు కంబాల అమ్మోరయ్య, బోడపాటి శివదత్తు, ఎం.అప్పలరాజు, వాసుపల్లి నూకరాజు, మోసా అప్పలరాజు, పిక్కి కామేశ్వరరావు, పిక్కి సత్తయ్య, పిక్కి గంగరాజు, గోసల స్వామి, పిక్కి స్వామి, పిక్కి కోదండరావు, నూకరాజు, కొవిరి వెంకటేష్, మైలపల్లి గిరీష్, పిక్కి లోకనాథం, వాసుపల్లి శివ, సిరిపల్లి అప్పలరాజు, చింతకాయల శ్రీనులు చేరుకొని మిగతా7లో

## ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఎ.మల్లికార్జున



విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

రానున్న మూడు వారాల్లో ఓటరు నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరంలో ఆరు జిల్లాల శాసనసభ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారులు, సహాయ ఓటరు నమోదు అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు జిల్లాల్లో ఇఆర్‌ఓ, ఎఈఆర్‌ఓలుగా నియమితులైన అధికారులు పట్ట భద్రుల శాసనమండలి ఓటరు నమోదులో ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటరు నమోదుకు నవంబర్ ఏడవ తేదీ గడువు నేపథ్యంలో ఓటరు నమోదుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి రెండు రోజులకు ఒకసారి పత్రికా ప్రకటనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. శ్రీకాకుళం, పలాస, టెక్కలి, బొబ్బిలి, చీపురుపల్లి, విజయనగరం, పాలకొండ, పార్వతీపురం, నర్సీపట్నం డివిజన్లలో ఓటరు నమోదు పెంచేందుకు ఇంకా కృషిచేయాలని కోరారు. ఈ జిల్లాల్లో పట్టభద్రుల ఉద్యోగుల వివరాలు సంబంధిత అధికారులు ధృవీకరించిన వారి వివరాలు నమోదుకు ఎఈఆర్‌ఓలు చర్యలు తీసుకోవాలన్నారు. పీజీ కళాశాలల ప్రిన్సిపాల్స్‌ను, యూనివర్సిటీల్లో అర్హత కలిగిన పట్టభద్రుల వివరాలు సంబంధిత అధికారులు ధృవీకరించిన పిదప నమోదు చేయాలని కోరారు. ప్రయివేటు ఆర్గనైజేషన్స్, కంపెనీల్లో పనిచేస్తున్న వారి వివరాలను సేకరించి నమోదుకు కృషిచేయాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలకు ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు సమావేశాలు నిర్వహించాలన్నారు. శ్రీకాకుళం-విజయనగరం- విశాఖపట్నం పట్టభద్రుల శాసనమండలి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ఆరు జిల్లాల్లో పట్టభద్రుల ఓటరు నమోదు సంఖ్య గణనీయంగా పెంచాలన్నారు. ఈఆర్‌ఓ, ఎఈఆర్‌ఓలుగా నియమితులైన అధికారులతో గ్రూపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించడం జరుగుతుందన్నారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, శ్రీకాకుళం, మన్యం జిల్లాల డిఆర్‌ఓలు, ఆర్డీఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## పోలీసుల వైఫల్యం...!

- భద్రతా ఏర్పాట్లలో ఖాకీలు ఫెయిలంటూ విమర్శలు -

నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై సీపీ సీరియస్..?

కంచరపాలెం, ఎయిర్పోర్ట్ సిఐలపై బదిలీ వేటు..!



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రాజకీయ రణరంగంలో విశాఖ పోలీసులు అపఖ్యాతిని మూటకట్టుకొన్నారు..! ముందస్తు భద్రతా ఏర్పాట్లలో విఫలమయ్యారనే విమర్శలను తమ ఖాతాలో వేసుకొన్నారు. నిఘా వ్యవస్థ అప్రమత్తంగా వ్యవహరించకపోవడంతో ఎయిర్పోర్ట్ ఘటనకు ప్రధాన కారణంగా విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో విశాఖ నగర పోలీస్ కమిషనర్ మంగళవారం నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారులను తన కార్యాలయానికి రప్పించి సీరియస్ అయినట్టు తెలిసింది. అంతేకాకుండా నిఘా వ్యవస్థకు సంభందించిన అధికారులకు కూడా అక్షింతలు వేసినట్టు తెలుస్తోంది. ముందస్తుగా భద్రత ఏర్పాట్ల లోపాలపై చర్చించి పునరావృతం కాకుండా చూసుకోవాలని సీపీ హెచ్చరించినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఉన్నటుండి కంచరపాలెం, ఎయిర్పోర్ట్ సిఐలను రేంజ్ విఆర్‌కు సరెండర్ చేస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో బందోబస్తు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహించిన పోలీస్ అధికారులపై సీపీ బదిలీ వేటు వేశారని అంచనా వేయవచ్చు. **సీఐల బదిలీ...** విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు సీఐలను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కంచరపాలెం సీఐ పివిఎస్ ఎన్.కృష్ణారావు, ఎయిర్పోర్ట్ సీఐ సిహెచ్. ఉమాకాంత్‌లను రేంజ్ విఆర్‌కు సరెండర్ చేశారు. సీసీఆర్బీలో ఉన్న ఈ నరసింహారావును ఎయిర్పోర్ట్ లా అండ్ ఆర్డర్‌కు అటాచ్మెంట్ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న బి రమణమూర్తిని ద్వారకా క్రైమ్ సబ్ డివిజన్‌కు అటాచ్ చేశారు. హార్బర్ సబ్ డివిజన్ క్రైమ్స్‌లో ఉన్న ఎమ్.అవతారంకు సీపీ ఆర్బా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**భద్రతా ఏర్పాట్లలో ఖాకీలు ఫెయిలంటూ విమర్శలు....**

విశాఖ గర్జన కార్యక్రమం అనంతరం విశాఖ ఎయిర్ మిగతా 7లో

### 'మహా' నగరంలో

## విజృంభిస్తున్న మలేరియా, డెంగ్యూ!

- అధికమవుతున్న కేసులు- ఇప్పటికే 500కు పైగా నమోదు - వ్యాధిగ్రస్తులతో కిక్కిరిస్తున్న ప్రయివేటు, ప్రభుత్వాస్పత్రులు

(ప్రభాతవార్త-విశాఖపట్నం)



మలేరియా, డెంగ్యూ వ్యాధులు 'మహా' విశాఖను కుదిపేస్తోంది. ఈ వ్యాధులు ప్రజలకు నిద్రపట్టకుండా చేసేస్తు న్నాయి. ప్రతి ప్రాంతంలోనూ.. దోమల విజృంభన మరింత అధికమైనట్టు తెలుస్తోంది. 'దోమలు' అధికార యంత్రాంగానికి సవాల్ విసిరితు న్నట్టు కనిపిస్తోంది. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధిని పడిన వ్యాధిగ్రస్తులు రోజు రోజుకు పెరిగిపోతున్నారు. ఉత్తరాంధ్రకు పెద్దదిక్కుగా వున్న కింగ్‌జార్జి ఆస్పత్రి(కెజిహెచ్)తో పాటు పిహెచ్‌సి కేంద్రాలు, ప్రయివేటు ఆస్పత్రులు ఈ రోగులతో కిక్కిరిసిపోతున్నాయి. గత పది రోజులు గా కెజిహెచ్‌లో మలేరియా, డెంగ్యూ కేసులు అత్యధికంగా నమోదవుతున్నట్టు తెలుస్తోంది. ఈ కేసులు నమోదు తీరును పరిశీలిస్తే.. నగరంలో డెంజర్ బెల్స్ మ్రోగుతున్నట్టు అవగతమవుతోంది. కేసులు నమోదు తీరును చూస్తే...'మహా' విశాఖ నగరం... ఏజెన్సీ ప్రాంతాన్ని తలపిస్తోంది. గతంలో ఎప్పుడు లేని విధంగా.. అత్యధికంగా కేసులు నమోదవు తున్నాయి. నగరంలోనే 500 పైగా నమోదు కాగా... ఇక జిల్లా వ్యాప్తంగా అయితే... అధికారికంగా గుర్తించినవి కేసులు 900 పైగా వున్నట్టు చెబుతున్నారు. ఆ సంఖ్య అనధికారికంగా మూడున్నర వేలకు పైగానే వున్నట్టు వైద్యాధికారులు అంచనా వేస్తునా న్నరు. నగరంలో మృత్యువాత పడుతున్న వారి సంఖ్య కూడా అధికంగానే వుంటున్నట్టు తెలుస్తోంది. వ్యాధి రాకుండా.. నియంత్రంచడంలో వైద్య ఆరోగ్యశాఖ విఫలమైనట్టు తెలుస్తోంది. నియంత్రణ చర్యలు తూతూ మంత్రంగానే జరుగుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తు న్నాయి. కేసులు మరింత పెరగడానికి కారణం.. ఇటీవల కురిసిన వర్షాలేనని చెబుతున్నారు.

### వర్షాలతో మరింత అధికం

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో డెంగ్యూ మరింత పెరిగే అవకాశమున్నట్టు వైద్యులు వివరిస్తున్నారు. ఇప్పటికే 'మహా' నగరంలో డెంగ్యూ, మలేరియాలు విజృంభిస్తుంటే..రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశమున్నట్టు వైద్యాధికారులు అంచనా వేస్తున్నారు. పరిసరాలు పరిశుభ్రతగా వుంచుకోవడంతో పాటు నీటిని నిల్వ వుండకుండా చూస్తే.. కొంతమేర డెంగ్యూని నియంత్రించవచ్చునని చెబుతున్నారు. మహా విశాఖలోని కొన్ని వార్డుల్లో మాత్రం డెంగ్యూకు సంబంధించిన కేసులు అధికంగా నమోదవుతున్నట్టు వివరిస్తున్నారు. కాగా.. డెంగ్యూ, మలేరియా వ్యాధుల నియంత్రణకు సరైనా ప్రచారం కల్పించడం లేదనే వాదన కూడా బలంగా వినిపిస్తోంది. ఏజెన్సీతో పాటు మైదాన ప్రాంతాల్లో కూడా ఈ వ్యాధి విజృంభిస్తోంది. ఈ విజృంభనకు కారణం అవగాహనలోపమేనన్న వాదన వినిపిస్తోంది. నగరంలోనూ అదే పరిస్థితి కనిపిస్తోంది. అయితే... ముందస్తుగానే 300 పైగా అదనపు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నా... డెంగ్యూ వ్యాధి మాత్రం చుక్కలు చూపిస్తోంది. ప్రజారోగ్య సిబ్బందికి వణికి పుట్టిస్తున్నట్టు తెలుస్తోంది.



## ఆరోగ్యకరమైన దీపావళి జరుపుకొండి

### జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు

విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

వాయు, శబ్ద కాలుష్యంలేని దీపావళి జరుపుకోవాలని జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం(ఎన్ క్యాప్)లో భాగంగా మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నగర ప్రజలు ఆరోగ్యకరమైన, వాయు, శబ్ద కాలుష్యం లేని దీపావళి జరుపుకోవాలని సూచించారు. దీపావళి అంటే చీకటిని పారదోలు దామని, అంతేకాని హానికరమైన క్రాకర్లను కాల్చవద్దని సూచించారు. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు గత రెండు సంవత్సరాలుగా నగరంలో కాలుష్య నివారణకు కృషిచేస్తున్నారని, దీపావళి పండుగను తెలుగువారు ఎంతో పవిత్రంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, హానికరమైన టపాసులు, క్రాకర్లు కాల్చడంతో ఆస్తమా, గుండె సంబంధిత వ్యాధులు సంభవించే అవకాశముందన్నారు. ఎన్జీఓ సంస్థలు, ఆర్‌డబ్ల్యూఎస్ సంఘాలు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జీవీఎంసీ సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్ల ద్వారా నగర ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రీజనల్ ఆఫీసర్ రామచంద్రమూర్తి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ప్రజల్లో పొల్యూషన్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో ప్రజల్లో కొంతవరకు మార్పు వచ్చిందని, అదే విధంగా జీవీఎంసీ సహకారంతో తాము కూడా ప్రజలకు అవగాహన కల్పించి నగరంలో కాలుష్యం తగ్గించేందుకు కృషిచేస్తామన్నారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ రామకృష్ణ, అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మ, అమృత్ జేడీ విజయభారతి, సిఎంహెచ్ శాస్త్రి, ఎస్ఈ గోవిందరావు, ఈఈ వెంకటేశ్వర్లు, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీఓ రత్నం, ఎస్ఆర్‌యు- జీవీఎంసీ ప్రోగ్రామ్ డైరెక్టర్ ఎన్ శ్రీనివాస్ రాజమణి, ఎన్జీఓ సంస్థలు, యుఎన్‌డిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## భారీ వాహనాల రాకపోకల్లో స్వల్ప మార్పు

### ఉదయం 7.30 నుంచి 9 వరకూ సాయంత్రం 5 నుంచి 7 వరకూ నిషేధం

### పోర్టు, గంగవరం పోర్టు, ఆర్‌టిఓ అధికారులతో సీపీ సమావేశం

విశాఖ క్రైం -ప్రభాతవార్త

విశాఖ నగరంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడానికి నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ గత నెల 22వ తేదీ నుంచి నిర్ణీత సమయాలలో భారీ వాహనాలు నగరంలోకి రాకుండా ప్రత్యామ్నాయ మార్గాలలో దారి మళ్లించే ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు నగరంలోని భారీ వాహనాలతో రవాణాలపై ఆధారపడి వ్యాపారాలు చేసే వివిధ సంస్థలు సమస్యలు ఎదుర్కొంటున్నాయి. మంగళవారం నగర పోలీస్ సమావేశ మందిరంలో పోర్టు, గంగవరం పోర్టు ఆర్‌టిఓ అధికారులతో సీపీ శ్రీకాంత్ నిర్వహించిన సమావేశంలో వారి సమస్యలను వివరించారు. దీంతో భారీ వాహనాల రాకపోకలపై నిర్ణీత సమయాలలో ప్రయోగాత్మకంగా స్వల్ప మార్పులను చేశారు. ఉదయం 7.30గం.ల నుంచి 9 వరకూ సాయంత్రం 5 గం.ల వరకూ భారీ వాహనాలు రాకపోకలు నిషేధించారు. అలాగే విశాఖ నగరంలో రోడ్డు ప్రమాదాలను, ట్రాఫిక్‌ను పూర్తిగా నియంత్రిస్తూ నగరాభివృద్ధికి తోడ్పాటు అయ్యే విధంగా సీపీ శ్రీకాంత్ చర్యలను ప్రతిపాదించారు. ఈ సమావేశంలో క్రైం డీసీపీ జి.నాగన్న, క్రైమ్స్ అండ్ ఇన్‌చార్జి ట్రాఫిక్ ఏడిసిపి డి.గంగాధర్, ట్రాఫిక్ ఏసిపి శరత్ కుమార్, ఏపీ ఛాంబర్స్ వైస్ ప్రెసిడెంట్ సుధీర్, ములగాడ, వివిధ షిప్పింగ్, ఏపిఐఐసి ఐఏఎల్‌ఏ అధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారంపై అలుపెరగని పోరాటయోధుడు...

## నిత్యం జనంతో మమేకమవుతున్న 'తిప్పల'

- ఉదయం రెండు గంటలకు పైగా సీఎంఓ కార్యాలయంలో... సాయంత్రం 'గడప గడపకూ' కార్యక్రమంతో జనం చెంతకు- ఎమ్మెల్యే నాగిరెడ్డికి బ్రహ్మారథం పట్టిన ప్రజలు



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

సమస్యల పరిష్కారంపై అలుపెరగని పోరాటయోధుడాయన. నిత్యం జనంతో మమేకమవుతూ... వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకుసాగుతున్నారు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి. గాజువాకలో వున్న భూ సమస్యతో పాటు వివిధ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కారించాలంటూ మంగళవారం ఉదయం విజయవాడలోని ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ)లో అధికారులతో చర్యలు జరిపిన తిప్పల నాగిరెడ్డి.. మధ్యాహ్నం గాజువాకకు చేరుకొని 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో జనంతో మమేకమయ్యారు. వివిధ సమస్యల పరిష్కారానికి సీఎంఓ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి స్పష్టత తీసుకున్నట్టు తెలుస్తోంది. సాయంత్రం సుమారు నాలుగు గంటలకు పైగా జరిగిన గడప గడపకూ కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా మిగతా7లో



## విశాఖలో ప్రేమికుల ఆత్మహత్య

- మృతులిద్దరూ సిక్కోలు వాసులు - కారణాలపై దర్యాప్తు చేస్తున్న టూటౌన్ పోలీసులు

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)





విశాఖ నగరంలో సిక్కోలుకు చెందిన ప్రేమికులు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ సంఘటన టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే. శ్రీకాకుళం జిల్లా లావేరుకు చెందిన దామోదర్(19) ఆముదాలవలసకు చెందిన సంతోషికుమారి(17) ఒకే రజక సామాజిక వర్గానికి చెందినవారు. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం టూటౌన్ పీఎస్ పరిధి, గొల్లలపాలెం, రామాలయం సమీపంలో అయాన్ గ్రాండ్ హోటల్‌లో బసకు దిగారు. ఇదిలా ఉండగా ప్రేమికులు బంధువులు మంగళవారం మధ్యాహ్నం అయాన్ గ్రాండ్ హోటల్‌కు వచ్చారు. దామోదర్, సంతోషి ఉండగా ప్రేమికులు బంధువులు మంగళవారం మధ్యాహ్నం అయాన్ గ్రాండ్ హోటల్‌కు వచ్చారు. దామోదర్, సంతోషి కుమారిల ఫోటోలు చూపించి వీళ్లు ఇక్కడ బసకి దిగారా..! అంటూ హోటల్ సిబ్బందిని ప్రశ్నించారు. దిగారని రూమ్ నెంబర్ 302లో ఉన్నారని హోటల్ సిబ్బంది చెప్పారు. దీంతో రూమ్ వద్దకు వెళ్లి తలుపులు తెరవమని పిలిచారు. ఎంతకీ తలుపులు తియ్యకపోవడంతో అనుమానం వచ్చి హోటల్ సిబ్బంది సహకారంతో తలుపులు తెరవగా బాత్రూమ్ కిటికీకి ప్రేమికులిద్దరు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్నట్లు గుర్తించారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. చంపింఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. టూటౌన్ ఇన్‌చార్జి సీఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో ఎస్ఐలు చంద్రశేఖర్, విజయకుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతురాలు సంతోషి కుమారి మెడలో పసుపుతాడు ఉంది. దీని ప్రకారంవారి ప్రేమను పెద్దలు అంగీకరించకపోవడంతో పారిపోయి విశాఖ వచ్చి ఇద్దరు పెళ్లి చేసుకున్న తర్వాత ఆత్మహత్యకు పాల్పడినట్టు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కారణాలపై స్పష్టత రావాల్సి ఉంది.

# ఒత్తిళ్ళకులోనై మృతి చెందిన సచివాలయ ఉద్యోగి

## ఉద్యోగికి మద్దతుగా పేట సచివాలయ సిబ్బంది -కొవ్వొత్తులతో ర్యాలీ, సంతాపం

పాయకరావుపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త



ఉన్నతాధికారుల ఒత్తిళ్ళకు లోనై తూగో జిల్లా రంగంపేట మండలం దొంతమూరు గ్రామ సచివాలయంలో హార్టికల్చర్ సహాయకులుగా పనిచేస్తున్న సుభాష్‌చంద్రవర్మ ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. మృతిచెందిన సచివాలయ ఉద్యోగికి మద్దతుగా పాయకరావుపేట మండలంలో సచివాలయ సిబ్బంది స్థానిక పంచాయితీ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఉద్యోగి మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి పాయకరావుపేట పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఉద్యోగి ఆత్మహత్యకు కారణమైన ఉన్నతిధికారిపై కఠినచర్యలు తీసుకోవాలని గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులపై ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న మృతిని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అధికారులు కిందస్థాయి ఉద్యోగులపై ఒత్తిడి తగ్గించి మరో ఉద్యోగికి ఇలాంటి దుస్థితి బారిన పడకుండా చూడాలని సచివాలయ ఉద్యోగులు డిమాండ్ చేశారు.

# డ్రైవర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి

పాడేరు, అక్టోబర్ 18,ప్రభాతవార్త



పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాజీ కారు డ్రైవర్ సరమండ నాగేంద్ర బాబు (పండు) రోడ్డు ప్రమాదంలో ఇటీవల దుర్మరణం చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మంగళ వారం మృతుడు పండు డ్రైవర్ కుటుంబానికి వెళ్లి వెళ్లి పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కుటుంబాన్ని ఓదార్చుతూ కన్నీరు పెట్టుకున్నారు. కుటుంబానికి ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని గిడ్డి ఈశ్వరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఉద్యోగులను, గ్రాడ్యుయేటర్లను ఓటర్లుగా నమోదు చేయించండి

## ఆదివాసీ హక్కులు, చట్టాలు పరిరక్షించే వారికే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు -అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి పిలుపు

పాడేరు, అక్టోబర్ 18,ప్రభాతవార్త



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా బాధ్యులు, అన్ని మండలాల అధ్యక్ష,కార్యదర్శులు బాధ్యత తీసుకుని వెంటనే మీమీ మండలాల్లో గ్రాడ్యుయేట్ ఉద్యోగులు, గ్రాడ్యుయేట్‌లను ఓటర్లుగా నమోదు చేయించాలని అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక విలేకరులతో ముఖి శేషాద్రి మాట్లాడుతూ ప్రతీ గ్రాడ్యుయేట్ ఫారం-18లో తమ ఆధార్ కార్డు, డిగ్రీపాస్ సర్టిఫికేట్, ఓటరు కార్డులను అటెస్టెడ్ చేయించి తమ ఫోటో అతికించి సంతకంతో నమోదు చేయించుకోవాలన్నారు. గ్రాడ్యుయేట్ ఉద్యోగులకు, గ్రాడ్యుయేటర్లను జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి కోరారు. వెంటనే ప్రతీ మండల అధ్యక్ష,కార్యదర్శులు మీ మీ మండలంలోని గ్రాడ్యుయేటర్లను ఓటర్లుగా నమోదు చేయించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఆదివాసీల సమస్యలపై మద్దతుగా నిలిచి వాటి పరిరక్షణకు కోసం కృషి చేసే అభ్యర్థికే ఓటు వేసి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలిపించాలని జిల్లా అధ్యక్షులు శేషాద్రి పిలుపు నిచ్చారు.ఆదివాసపీ పక్షాన నిలబడని వారిని ఎట్టిపరిస్థితుల్లో మద్దతు ఇవ్వరాదని శేషాద్రి స్పష్టం చేశారు.

# నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

పాడేరు, అక్టోబర్ 18,ప్రభాతవార్త



నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌ను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మంగళవారం పరామర్శించారు. నర్సీపట్నంలోని బొడ్డుపల్లిలో తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే గణేష్‌ను పరామర్శించి యోగ క్షేమాలను భాగ్యలక్ష్మి అడిగితెలుసుకున్నారు. మూడు రాజధానులకు మద్దతుగా ఎమ్మెల్యే గణేష్ బైక్ ర్యాలీ చేస్తుండగా ప్రమాదానికి గురై కాలుకు గాయం తగిలింది. ఇటీవలే ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయి నివాసానికి రావడంతో నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్‌ను పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పరామర్శించారు. ఈ సందర్భంగా విశాఖ గర్జన తదితర రాజకీయ అంశాలపై వీరు కొంత సేపు చర్చించుకున్నారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వెంట కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్, కొయ్యూరు వైసిపి మండల పార్టీ అధ్యక్షులు జల్లిబాబు, గాడి సత్తిబాబు, గాడి నాగమణి, శేఖర్,కొమ్ముక సుధాకర్, సూరిబాబు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకార సొసైటీ ఎన్నికలకు టిడిపి సమాయత్తం

గొలుగొండ అక్టోబర్ 18, ప్రభాతవార్త



మత్స్యకార సొసైటీ ఎన్నికల్లో పోటీచేసేందుకు మండల టిడిపి పార్టీ సమాయత్తం అవుతుంది. మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పల నాయుడు ఆధ్వర్యంలో మఖ్య నాయకులు ఆయా గ్రామాల మత్స్యకారులతో మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. ఇప్పటికే పోటీపై ఉత్సాహం కలిగించటంతో వైసిపిలో రెండు వర్గాలు 50-50 పద్దతిలో అభ్యర్థి ఎంపిక ఇప్పటికే ఖరారు కావడంతో.. టిడిపి ఇప్పటివరకు పోటీపై ఎటువంటి సంకేతాలు ఇవ్వకుండా నేడు పార్టీ అనుకూల వ్యక్తులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల అభివృద్ధికి చేసింది ఏమీలేక పోవడంతో టిడిపి హయాంలో అభివృద్ధి పై పాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి అర్హులైన ప్రతి మత్స్యకారుడికి అర్థిక పురోగతికి సహకారం అందించారని అన్నారు. గత మూడు సంవత్సరాల్లో తాండవ జలాశయంలో ఒక్క చేపపిల్లలను వేయకపోగా మత్స్యకారుల ఉపాధి కోల్పోయిందన్నారు. ఎన్నికల సమయం సమీపించడంతో మత్స్యకారులపై ఏక్కడలేని ప్రేమా వలకబోస్తు సొసైటీని దక్కించుకోవాలని చూస్తున్నారు. అలాంటి వ్యక్తుల మాటలకు నమ్మకుండా గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రతి మత్స్యకారులు దృష్టిలో ఉంచుకొని టిడిపి గెలుపుకు కృషిచేయాలని అన్నారు. నర్సీపట్నం మత్స్యకారుల సొసైటీపై స్థానికులకే పదవులు దక్కితే సొసైటీ సభ్యుల అభివృద్ధికి సహకారం అందించేందుకు వీలు ఉంటుందన్నారు. జలాశయంలో చేపలు వేటసాగించే మత్స్యకారుడు ఆలోచన చేయాలని ఈ సందర్భంగా అన్నారు. మత్స్యకార సొసైటీ సభ్యులు కలిసి గ్రామ పంచాయతీల నాయకులు, కార్యకర్తలు పార్టీ గెలుపుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంకు అన్ని గ్రామాల మత్స్యకారులు, సీనియర్ నాయకులు బిలిశెట్టి సాంబమూర్తి, చోద్యం సర్పంచ్ అపురెడ్డి సోమాలక్ష్మి,గోర్లె సత్యనారాయణ,జోగంపేట మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి, లగుడు రాముర్తినాయుడు,గెద్దం నానాజీ, మఖ్యనాయకులు, మాజీ అధ్యక్షుడు పోలనాటి శ్రీను,లాలం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే రాజు జన్మదిన వేడుకలు

చోడవరం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



చోడవరం మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం చోడవరం శివాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి ఊరేగింపుగా చోడవరం పార్టీ కార్యాలయానికి భారీగా పార్టీ కార్యకర్తలు భుజస్కందాలపై తీసుకువచ్చారు. మంగళవాయిద్యాలతో భారీగా మంది గుండు సామాగ్రి కాల్చారు. నంతరం 54సంవత్సరాలు పూర్తి చేసుకుని 55వ సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా నాడు యూత్ ఏర్పాటు చేసిన 55 కేజీల కేకును మాజీ ఎమ్మెల్యే రాజు కార్యకర్తల మధ్య హర్షధ్వనాల మధ్య కేక్‌కట్ చేశారు, నాలుగు మండలాల నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. అలాగే మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, మాజీ ఎమ్మెల్యే బుద్ద నాగజగదీశ్వరరావు, అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామునాయుడు, పైలా ప్రసాదరావు లు రాజును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ మంచి గుణగణాలు గల వ్యక్తి రాజు అని అన్నారు. ఇలాంటి వ్యక్తిని మనందరం ఆశీర్వదించి 2024లో జరగబోయే ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యకర్తలంతా ధైర్యంగా ముందుకు పోవాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నా పుట్టిన రోజుకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి కార్యకర్తకు అండగా నిలబడి నా ఊపిరి పోయేంతవరకు తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ కార్యకర్తల శ్రేయస్సు నా ధ్యేయమని తెలియజేశారు. వచ్చిన వారు అందరికి మధ్యాహ్న భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. సుమారు 8వేల మంది హాజరై రాజుకు శుభాకాంక్షలు తెలిపి విందు చేశారు. కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు 119పంచాయతీ కార్యకర్తలు, ఆత్మీయులు యువకులు పాల్గొన్నారు.

# ప్రతిపేదవాడికీ లబ్ధిచేకూర్చడమే సిఎం జగన్ ఏకైకలక్ష్యం

## రెండోరోజు 'గడప గడప'లో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు, అక్టోబర్18, ప్రభాతవార్త



అర్హులైన ప్రతీపేదవాడికీ ప్రభుత్వంద్వారా లబ్ధిచేకూర్చడమే సిఎం జగన్ ఏకైకలక్ష్యమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఉద్ఘాటించారు. మండలంలోని డౌనూరు సచివాలయం పరిధిలోని మూల పేటపంచాయితీలోని మూలపేట, బొంకులపాలెం, మర్రిపాలెం గ్రామాల్లో నిర్వహించిన 'గడప గడపకూ మనప్రభుత్వం' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆమె సుమారు250 గడపల వద్దకెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడికక్కడే కొన్నిసమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే, కొన్నిసమస్యలను సంభంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్టు తెలిపారు. అలాగే ప్రభుత్వం మూడేళ్లలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమపథకాలగూర్చి ప్రజలకు వివరించారు. ప్రభుత్వం వివిధ సంక్షేమపథకాల రూపంలో అందిస్తున్న సాయంతో లబ్ధిదారులంతా తమకు నచ్చినరీతిలో స్వయంఉపాధి కల్పించుకుంటు న్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయలేనన్ని సంక్షేమపథకాలను ప్రస్తుత సిఎంజగన్ నేతృత్వంలోని వైసిపిప్రభుత్వం అందిస్తుందని, దీనిని ప్రజలంతా గుర్తెరగాలన్నారు. కాగా ప్రజలనుండి వచ్చిన వినతులను ఆమె స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపిపిబడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్ఎంపిపి అప్పన వెంకటరమణ, బిసిడైరెక్టర్ గాడినాగమణి,స్థానిక సర్పంచ్ రావులవెంకటలక్ష్మి, డౌనూరుసర్పంచ్ పొట్టికభవాని, ఎంపిటిసి బిడిజనఅప్పారావు, వైసిపిసీనియర్‌నేతలు గాడిసత్యనారాయణ, కొప్పురాజులమ్మ, లాలంశేఖర్, పొట్టికపోతురాజు, చిట్టింపాడుసర్పంచ్ నూకాలమ్మ, సురేష్‌పట్నాయక్, తిరుపతిరావు, సూరిబాబు, రమణ మూర్తి, కొమ్ముకునానాజి, సుధాకర్, గాడికొండలరావు, సతీష్ తదితరులు ఎమ్మెల్యే వెంట పాల్గొన్నారు.

# అవ్వా.. బాగున్నావా

## వృద్ధులకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పలకరింపులు

కొయ్యూరు, అక్టోబర్18, ప్రభాతవార్త



అవ్వా..బాగున్నావా? ప్రభుత్వపథకాలు అందుతున్నాయా? బాగున్నాయా? అంటూ పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి వృద్ధులను ప్రత్యేకంగా అప్యాయంగా పలకరించడం కనిపించింది. మండలంలోని డౌనూరుసచివాలయం పరిధిలోని మూలపేటపంచాయితీలోని రామాపురం, కొండసంత, బొంకులపాలెం, మూలపేట, మర్రిపాలెం గ్రామాల్లో రెండురోజులు నిర్వహించిన 'గడపగడపకూ మనప్రభుత్వం' కార్యక్రమంలో ఈ సన్నివేశాలు చోటుచేసుకున్నాయి. ఒకవైపు ప్రజలనుండి వచ్చిన వినతులను పరిశీలిస్తూనే, సమస్యలను వింటూనే మరోవైపు వృద్ధులను ఆమె ప్రత్యేకంగా అప్యాయతగా పలకరించినతీరు చూపరులను ఆకట్టుకుంది. అంతేగాక కొంతమంది వృద్ధులచెంతకు ఎమ్మెల్యే వెళ్లిమరీ, భుజం తట్టి ఆప్యాయతను, ప్రేమను కనబర్చే సీన్‌లు కనువిందుచేసాయి. కాగా ఎమ్మెల్యేవెంట ఈ కార్యక్రమాల్లో ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్ఎంపిపి అప్పవెంకటరమణ, మండలపార్టీఅధ్యక్షులు జల్లిబాబు, సీనియర్‌నేతలు గాడిసత్యనారాయణ, గాడినాగమణి, కొప్పురాజులమ్మ, పొట్టికపోతురాజు, సురేష్ పట్నాయక్, లాలంశేఖర్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా మొత్తం రాష్ట్రానిది కాదుసుమీ

## బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ అర్జున్‌రెడ్డి

కొయ్యూరు, అక్టోబర్18, ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం ఇస్తున్నట్టు గొప్పగా చెప్పుకుంటున్న రైతుభరోసాసొమ్ము మొత్తం రాష్ట్రానిదికాదని, ఇందులో పిఎంకిసాన్ పథకంద్వారా కేంద్రప్రభుత్వం అందిస్తున్న నిధులున్నాయని బిజెపి సోషల్‌మీడియా కన్వీనర్ అర్జున్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులకు పంపించిన ఒక ప్రకటనలో ఇలా తెలిపారు. కేంద్రప్ర భుత్వం అమలుచేస్తున్న పిఎంకిసాన్ పథకాన్ని తమ రైతుభరోసాపథకం చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని చూస్తుంటే జాలివేస్తోందన్నారు. రాష్ట్రప్రభుత్వం రూ.7500లు ఇస్తే, కేంద్రప్రభుత్వం రూ.6000 లు ఇస్తుందని, కానీ రాష్ట్రప్రభుత వ్ం మాత్రం మొత్తం రూ.13000లు తామే రైతులకు ఇస్తున్నట్టు వక్రీకరిస్తు న్నారన్నారు. సొంతపేపర్‌కు యాడ్‌లు రూపంలో సొమ్ముఇస్తూ, సిఎంజగన్ ప్రజాధనాన్ని వృధాచేస్తున్నారని దుయ్యబట్టారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పేరుకుమాత్రమేనని, వాటికి ఎటువంటి రాయితీలు వర్తించవని అన్నారు. ఇప్పటికైనా ప్రజలను తప్పుదోవపట్టించడం వైసిపిపెద్దలు మానుకోవాలని అర్జున్‌రెడ్డి హితవుపలికారు.

# రణజిల్లెడ గ్రామంలో హెచ్ఆర్ఏసిపి సరుకుల పంపిణీ

అరకులోయ, అక్టోబర్ 18, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీ పరిదిలోకి వచ్చే రణజిల్లెడ గ్రామంలో మంగళవారం మానవ హక్కుల నేరనిరోధక సంఘం రాష్ట్ర ఏజెన్సీ కమిటీ అధ్యక్షురాలు కె కృష్ణకుమారి నేతృత్వంలో ఆ సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షులు పి ధర్మ పేదలకు నిత్యావసర సరుకులు అందజేసారు. సేవా కార్యక్రమాల్లో బాగంగా మానవ హక్కుల నేర నిరోధక గిరిజన గ్రామాల్లో ఇప్పటికే అనేక మంచి కార్యక్రమాలు చేపట్టగా, దానిలో బాగంగానే రణజిల్లెడ గ్రామంలో పేదలకు సరుకులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో ఆనందాన్నిస్తుందన్నారు. భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ఏసిపి ప్రతినిధులు పి సింహాచలం, కె కమల తదితరులు పాల్గొన్నారు.

# 30న గిరి విద్యారంగ సమస్యలపై పాడేరులో రాష్ట్రస్థాయి సదస్సు

అరకులోయ, అక్టోబర 18, ప్రభాతవార్త



గిరిజన విద్యారంగ సమస్యలపై అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఈ నెల 30 వ తేదీన రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ నాయకులు వి మహేశ్వరావు, కె.రఘునాథ్ తెలిపారు. మంగళవారం అరకులోయ, డుంబ్రిగుడ, హుకుంపేట మండలాల్లోని పలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను సందర్శించి అక్కడి సమస్యలపై ఆరా తీసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై జీపు జాత నిర్వహిస్తూ, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుంటున్నట్లు తెలిపారు. వీటి సమస్యలు పరిష్కారం కోరుతూ ఈ నెల 30వ తేదీన అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో రాష్ట్ర స్థాయి సదస్సును కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేసారు. ఈ సదస్సుకు రాష్ట్ర గిరిజన మంత్రి హాజరవుతారని, జీపు జాతాను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎస్ రాంబాబు, ఎం బాబురావు, పి దేముడు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోవాలాలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

అరకులోయ, అక్టోబర్ 18, ప్రభాతవార్త



అరకులోయ పోలీసు స్టేషన్ వద్ద మంగళవారం స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జిడి బాబు ఆటో వాలాలకు ట్రాఫిక్ నిభందనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ జి డి బాబు మాట్లాడుతూ ఆటో సోదరులంతా ట్రాఫిక్ నిభందనలు, ఇతర నిభందనలు తప్పక పాటించాలని చెప్పారు. లైసెన్సులు లేకుండా తమ వాహనం నడపరాదని, యూనిఫామ్ లు వేసుకోవాలని, అక్రమ రవాణాకు పాల్పడకూడదన్నారు. అదే విదంగా ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయకు విచ్చేసే పర్యాటకుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. అనంతరం సుమారు 250 మంది ఆటో సోదరులతో కలిసి పోలీసులు చేతబడి, మూడనమ్మకాలపై అవగాహన ర్యాలిని నిర్వహించారు. అక్కడ నుండి మండలంలోని ప్రముఖ సందర్శిత ప్రాంతమైన రణజిల్లెడ గ్రామం కు చేరుకుని అక్కడ మూడనమ్మకాలపై గ్రామస్థులకు సిఐ జి డి బాబు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దారు వేణుగోపాలరావు, ఎంపిడిఓ వెంకటేష్ పాల్గొన్నారు.

# అరకులోయలో కొనసాగుతున్న విఓఏల నిరసన

అరకులోయ, అక్టోబర్ 18, ప్రభాతవార్త



సమస్యలు పరిష్కారం కోరుతూ అరకులోయలో నిరసన కార్య క్రమాలు చేపట్టిన విఓఏ లు మంగళవారం రెండవ రోజు కూడా తమ ఆందోళనను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎల్‌బి రాజ్‌కుమార్ మాట్లాడుతూ విఓఏ ల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, సంఘాల మెర్జ్, బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసారు. కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేసి విఓఏ లకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అలాగే సాంకేతిక కారణాలతో 2020 ఏ ప్రిల్ నుండి 1500 మంది బకాయి జీతాలు వెంటనే ఇవ్వాలని, పురుషులు తొలగింపు, గ్రేడింగ్ పేరుతో వేతనాల్లో కోత, వేదింపులు, తొలగింపులు ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# కుమడను వణికిస్తున్న పక్షవాతం వ్యాధి

## ఐదు సంవత్సరాల వ్యవధిలో 8 మంది మృత్యువాత -ప్రస్తుతం బాధపడుతున్న మంది గిరిజనులు -ఆందోళనలో కుమడ గ్రామ గిరిజనులు

ముంచంగిపుట్టు, అక్టోబర్ 18 ప్రభాతవార్త





మండలంలో గల కుమడ పంచాయతీ కేంద్రంలో పక్షవాతం వ్యాధి గ్రామ గిరిజనులను వణికిస్తుంది. గత ఐదు సంవత్సరాల కాలంలో 8 మంది గిరిజనులు పక్షవాతం బారిన పడి మృతి చెందారు. ప్రస్తుతం 9 మంది పక్షవాతం వ్యాధి బారిన పడి మంచానికి పరిమితం అయ్యారు. ఒకరూ ఇద్దరూ పక్షవాతం బారిన పడుతున్నారు. అంటే పర్వాలేదు. కానీ అధికశాతం మంది మృతి చెందడం, మంచం పడుతుండడం పట్ల ఆందోళన చెందాల్సి వస్తుందని కుమాడ గ్రామ గిరిజనులు అంటున్నారు. ప్రస్తుతం గ్రామంలో చింతడి కాంతమ్మ (52) అనే మహిళ గత ఐదు సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతుంది. మర్రి దుర్గా (23) తొమ్మిది సంవత్సరాలుగా ఇంచంగి అప్పలమ్మ (62) ఐదు సంవత్సరాలుగా నిక్కుల చిన్నయ్య (65) ఏడాదిగా మఠం శకుంతల (57) మూడు సంవత్సరాలుగా మఠం కృష్ణమ్మ (45) రెండు సంవత్సరాలుగా నెల రోజులుగా చెట్టి రామంజులు (55) పక్షవాతంతో బాధపడుతున్నారు. కుమాడ గ్రామాన్ని ఆనుకుని ఉన్న శిరంగంపుట్టు గ్రామంలో శిరంగం సరసమ్మ (60) మూడు సంవత్సరాలుగా బోనంగిపుట్టు గ్రామంలో ముక్కిదేవన్న (70) మూడు సంవత్సరాలుగా పక్షవాతం వ్యాధితో మంచం పట్టారు. కుటుంబ సభ్యులు వైద్యాధికారులు, వైద్య సిబ్బంది అందిస్తున్న మందులు వాడుతున్న వారి పరిస్థితుల్లో మార్పు లేదు. ప్రతీ నెల 104 వాహనం ద్వారా వచ్చి వ్యాధిగ్రస్తుల బీపీ షుగరు, ప్రస్తుతం వారి పరిస్థితి పరిశీలిస్తూ మందులను అందిస్తున్నారు.

### పక్షవాతంలో 8 మంది మృత్యువాత

కుమడ గ్రామంలో మఠం జానకమ్మ (55) 2020 సం.లో పక్షవాతం బారిన పడిన మూడు రోజులకే మృతి చెందగా మఠం చెల్లమ్మ (70) కిముడు సత్యావతమ్మ (45), కొండా కొండలరావు (60)లు మృతి చెంది ఐదు సంవత్సరాలకు పైగా అవుతుందని మఠం సన్యాసి పడాల్ (60) పక్షవాతం బారిన పడి ఈ ఏడాది ఆగస్టులో మృతిచెందారు. కుమడ పక్క గ్రామమైన మూలపుట్టులో నిక్కుల సత్యం (45) నిక్కుల దమయంతి (70), వనసల్ పుట్టులో నిక్కుల కృష్ణారావు (50)లు గత ఏడాది పక్షవాతంతో కన్నుమూశారు. వరుసగా పక్షవాతం వ్యాధికి గ్రామస్తులు గురవుతుండడం పట్ల కుమాడ గ్రామ గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. స్థానిక రూఢకోట వైద్య సిబ్బంది 104 వైద్యుల వచ్చి వైద్య సేవలు అందిస్తున్నారని కానీ గ్రామంలో అధిక శాతం మంది పక్షవాతం బారిన ఎందుకు పడుతున్నారో తెలియని పరిస్థితి నెలకొందని, వైద్య శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టిసారించి పక్షవాతం వ్యాధి బారిన పడకుండా చర్యల తీసుకోవాలని, ప్రస్తుత వ్యాధి గ్రస్తులకు కొంచెం ఖరీదైన మందులు అందించాలని కుమడ గ్రామ గిరిజనులు కోరుతున్నారు. దీనిపై స్థానిక రూడకోట వైద్యాధికారి అశోక్ సాగర్ దృష్టికి తీసుకువెళ్లగా కుమడ గ్రామంలో పక్షవాతం వ్యాధితో బాధపడుతున్న బాధితులకుఎప్పటికప్పుడు వైద్యం అందిస్తు మందులు ఇసున్నామని, అలాగే తగు సూచనలు సలహాలు ఇచ్చి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

# ఏపీడబ్ల్యుఎస్ఇఎ మండల శాఖ అధ్యక్షులుగా కండోల

నక్కపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త





ఏపీ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా సోమవారం జరిగింది. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కాకర్ల వెంకటరామిరెడ్డి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి బత్తుల అంకమ్మ, రాష్ట్ర అధ్యక్షులు భీమిరెడ్డి అంజన్ రెడ్డిల ఆదేశాల మేరకు సమావేశమై నక్కపల్లి మండల నూతన కమిటీని ఎన్నిక చేశారు. మండల శాఖ అధ్యక్షులుగా చినతీనార్లకు చెందిన కంబాల రాజు, ప్రధాన కార్యదర్శిగా కె.శేఖర్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నూతన కమిటీని ప్రకటించారు. వర్కింగ్ అధ్యక్షులుగా ఎ.మోహన్‌కుమార్, ఉపాధ్యక్షులుగా జె.అమ్మన్న, జి.వెంకటేష్, సహాయ కార్యదర్శులుగా డి.అనిల్, ఎండి దేవి, అందవరపు పద్మ, దవరసింగి వెంకటేశ్వరరావు, మహిళా కార్యదర్శిగా జె.సునీత, కోశాధికారిగా సిహెచ్ కొండలరావులు ఎన్నికయ్యారు. వీరితోపాటు అదనపు కోశాధికారులుగా డి.బండియ్య, బి.సుజనికుమార్, వి.పైడిరాజు, కమిటీసభ్యులుగా జి.సాయికుమార్, పి.వెంకటేష్, జి.బి.ఎస్.కృష్ణమోహన్, కె.సురేంద్ర, వి.రామసంతోష్, ఆర్.యోగేంద్ర, ఆర్జీల శివాజీ, కె.రమణమ్మలను ప్రకటించారు. ఈ మేరకుఅధ్యక్షులు కంబాల రాజు మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థను పటిష్ఠ పరుస్తూ ప్రజలకు సేవలందించే విధంగా పనిచేయాలని, సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేద్దామన్నారు. అనంతరం ఎండివో దెందుకూరి సీతారామరాజును కలిసి వారి కమిటీ వివరాలను తెలియజేశారు. ఎన్నికైన కంబాల రాజు, శేఖర్‌లను అభినందించారు.

# ఏయూతో పతంజలి యోగా కేంద్రం ఎంఓయూ

## ఆరు నెలల యోగా కోర్సుల నిర్వహణ

ఏయూ, అక్టోబర్ 18, ప్రభాతవార్త



ఆంధ్రవిశ్వవిద్యాలయంతో పతంజలి యోగా కేంద్రం అవగాహన ఒప్పందం చేసుకుంది ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్ పతంజలి యోగా కేంద్రం సంచాలకులు వేదభాస్కరం సంతకాలు చేశారు. అవగాహన ఒప్పందంలో భాగంగా ఏయూ పర్యవేక్షణలో పతంజలి యోగా కేంద్రం ఆరునెలలు కాలవ్యవధి కలిగిన డిప్లమో ఇన్ యోగా కోర్సుకు అందిస్తుంది. ఒక్కో బ్యాచ్‌లో 80మందికి ప్రవేశం కల్పిస్తారు. విశాఖ ప్రజలకు యోగాను మరింత చేరువ చేసే దిశగా ఈ అవగాహన ఒప్పందం నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పతంజలి యోగా కేంద్రం ఉపాధ్యక్షులు ఎన్ ఎస్ ఎస్ రాజు అధ్యక్షులు ఎస్ విజయ్‌కుమార్, కార్యదర్శి వీరభద్రరావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అధికార దుర్వినియోగంకి పాల్పడుతుంది

## టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాసర్ల ప్రసాద్ ఆరోపణ

అల్లిపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



వైసీపీ అధికార దుర్వినియోగం కి పాల్పడుతుంది అని విశాఖపట్నం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాసర్ల ప్రసాద్ ఆరోపించారు. మంగళవారం జిల్లా పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో పాసర్ల ప్రసాద్ అధ్యక్షతన జిల్లా పార్లమెంట్ తెలుగుదేశం ఉపాధ్యక్షులతో సమావేశం జరిగింది ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో లేని విధంగా ఉద్యమాలు టీడీపీ చేస్తోందని అన్నారరు. ఎటువంటి ఆరాచకాలు పాలపడకపోయినా జనసేన నాయకుల్ని అరెస్టు చేయడం ఖండిస్తున్నామని అన్నారు. ప్రజా గర్జన పేరుతో అరెస్టులతో అధికార దుర్వినియోగం చేసి ఈ రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రసాద్ ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు చూసి సిగ్గుపడాల్సి వస్తుందన్నారు. జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గాదు చిన్నకుమారిని గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాని చెప్పారు అన్ని 98డివిజన్ లకు మరియు మండలాలకు పర్యవేక్ష కులుగా పార్లమెంట్ కమిటీ నాయకులను నియమించారు. ఉపాధ్యక్షులు పైల ముత్యాల నాయుడు, ఐదు జిల్లాల మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్నరెడ్డి, వి చంద్రశేఖర్, విల్లూరి చక్రవర్తి, మల్ల అప్పారావు, అవగడ్డ అప్పలనాయుడు, పీవీ రమణ, బోయి వెంకటరమణ, అబ్దుల్ గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

# టపాసులు అమ్మకాలకు అనుమతులు తప్పని సరి

గొలుగొండ అక్టోబర్ 18, ప్రభాతవార్త



దీపావళికి టపాసులు అమ్మకాలు సాగించేందుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవానలి కృష్ణాదేవిపేట ఎస్ఐ సూర్యనారాయణ అన్నారు. గ్రామాల్లో ధీపావళికి టపాసులు(భానాసంచాన) అమ్మకాలు ముదస్తు అనుమతులు పోందాలన్నారు. ఈనెల 24వతేదీన జరిగే ధీపావళి పండగతో టపాసులు అనుమతులు పోందిన వారు మాత్రమే అమ్మకాలు చేయాలని అనుమతులు లేకుండా అమ్మకాలు సాగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్టపరమైన అదేశాలను ఉల్లంగిస్తే కేసులు తప్పవని వ్యాపారులకు,ప్రవేటు వ్యక్తులు విషయం గమనించాలని అన్నారు.

# మండలంలో ఉరుములతో కూడిన భారీ వర్షం

గొలుగొండ అక్టోబర్ 18, ప్రభాతవార్త

మండలంలో మంగళవారం మధ్యాహ్నం నుండి రాత్రి వరకు ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. తీవ్రగాలితో ప్రారంభమైన వర్షంకు భీకశబ్ధాలతో ఉరుములు తోడవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురాయ్యారు. రెండు రోజులుగా విరామం ఇచ్చిన వర్షం విధిగా మంగళవారం మధ్యాహ్నం ప్రారంభమైయి రాత్రి వరకు కోనసాగింది. వీచిన గాలులకు ముందస్తు వరిపంటలకు నష్టం వాటెల్లే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వరిపై తెగుళ్ళు దాడి అదికమయ్యింది. తెగుళ్ళ నివారణకు సస్యరక్షణ మందులు పిచికారిలో నిమజ్ఞం అయి ఉన్న రైతులు ఇలా అకాల వర్షాలు వచ్చినప్పుడు తీవ్రష్టం ఏర్పడుతుందని రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే అంతంత మాత్రంగా ఉన్న పంటలు తీవ్రమైన వర్షాభావంతో దెబ్బతినే ప్రమాదం ఉందని పొట్టదశంలో ఉన్న పంటలను రక్షించుకోనుందకు రైతులు సాయశక్తులా కృషిచేస్తున్నారు. మెరక పంట రైతులు మరింత నష్టాలను చవిచూసే అవకాశం లెకపోలేదు.

## ప్రజాసమస్యల పరిష్కారంలో పోలీసులతో పాటు పాత్రికేయుల పాత్ర

### సిఐలు అప్పలరాజు, తేజో వెంకటకుమార్



**నక్కపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

ప్రజాసమస్యల పరిష్కారంలో పోలీసులు విలేఖరులు అవినాభావ సంభందం తో ఉండాలని పాయకరావుపేట సిఐ పాలిని అప్పలరాజు తెలియచేసారు. మంగళవారం సాయంత్రం నక్కపల్లి సుబ్బిరామిరెడ్డి కళ్యాణమండపంవద్ద అనకాపల్లి జిల్లా పాయకరావుపేట ప్రెస్‌క్లబ్ ఏపీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్, ప్రింట్‌మీడియా స్టిక్కర్ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పాయకరావుపేట పోలీస్ సర్కిల్ ఇన్సుఫెక్టర్ పాలిని అప్పలరాజు ఎస్‌హెచ్‌ఓ ఎస్ఇబి ఎన్‌ఫోర్సుమెంటు సిఐ తేజోవెంకటకుమార్ ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. సిఐ పాలిని అప్పలరాజు మాట్లాడుతూ పోలీసులు విలేఖరులు సమాజానికి రెండుకళ్ళుగా చెప్పారు. వీరువురూ కలసి పనిచేసినప్పుడే ప్రజలకు పూర్తిగా న్యాయం జరుగుతుందన్నారు. విలేఖరులు సమాజానికి ఉపయోగపడే వార్తలు వ్రాస్థారని అలాగే మేము కూడా సమాజానికి మంచిజరిగేవిధంగా విదులు నిర్వహిస్థామన్నారు. ఎన్‌ఫోర్సుమెంటు సిఐ తేజోవెంకటకుమార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో విలేఖరుల పాత్ర ఎంతో కీలకంగా చెప్పారు. విలేఖరులు తాము సక్రమంగా పనిచేయడంతో ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. పోలీసులు విలేఖరులు ఈఇద్దరిలో ఎవరు తప్పుచేసినా ఆనష్టం ప్రజలమీద ఉంటుందని చెప్పారు. విలేఖరులు అంతా సఖ్యతగా ఉండాలన్నారు. పోలీసుల్లో కూడా ఏతప్పు దొర్లినా ఆనింద తమతోపాటుగా పైఅధికారుల మీద పడే అవకాశం ఉందన్నారు. అనంతరం ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిదులు ఆధ్వర్యంలో సిఐలు అప్పలరాజు. తేజోవెంకటకుమార్ చేతులమీదుగా స్టిక్కర్ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం పాయకరావుపేట సిఐ పాలిని అప్పలరాజు, ఎస్‌హెచ్‌ఓ ఎస్ఇబి ఎన్‌ఫోర్సుమెంటు సిఐ తేజోవెంకటకుమార్ వీరిద్దరికీ శాలువాలతో సత్కారం కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఆచంటరామకృష్ణ, గౌరవఅధ్యక్షులు సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి దాసరిశ్రీనివాసకుమార్, ఎలక్ట్రానిక్‌మీడియాఅధ్యక్షులు కుందూరురాణా, గౌరవఅధ్యక్షులు వెలగాలోవరాజు, జిల్లామాజీఎక్రిడేషన్ కమిటీసభ్యులు కోరాడచంద్రరావు, ముద్దారాజు, నీలిసత్యనారాయణ, వెంకటరమణ, మాజీనేషనల్ కౌన్సిల్ సభ్యులు గెద్దాడవెంకటదుర్గాప్రసాద్, పేట ఎస్ఐజోగారావు, ఎస్‌హెచ్‌ఓ ఎస్ఇబి ఎస్ఐ ఎంరామేశ్వరరావు, కానిస్టేబుల్ రవికుమార్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం అవకతవకలపై విచారణ



**పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

ఉపాధిహామీపథకం పనుల విషయంలో విఆర్‌పి అవకతవకలకు పాల్పడుతున్నాడంటూ మాజీసర్పంచ్ వైకాపా నాయకులు దేవవరపువెంకటేశ్వరరావు జిల్లాకలెక్టర్‌కు ఇచ్చిన పిర్యాదుమేరకు మంగళవారం ఉపాధిహామీ పథకం అడిషినల్ పిడి ఎంరోజారాణి, ఏపీడి బిశ్రీనివాస్‌కుమార్ పంచాయితీకార్యాలయంలో విచారణ చేపట్టారు. పిర్యాదుదారుల నుంచి అలాగే విఆర్‌పి నుంచి ఇందుకు సంభందించిన వివరాలను వేర్వేరుగా సేకరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గోసలకృష్ణ, డిఅప్పలరాజు, ఎవెంకటేశ్వరరావు, డిశ్రీనివాసరావు, కెరామకృష్ణ, జిశ్రీనివాసరావు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీలో చేరడానికి 30న ఆఖరి తేదీ

**పాడేరు,అక్టోబర్ 18,ప్రభాతవార్త**

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బిఆర్‌అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ అభ్యాసకుల సహాయ కేంద్రం-128,(బిఎ,బికాం,బిఎస్సీ) కోర్సులలో చేరడానికి ఈనెల 30వ తేదీలోగా వరకూ గడువు ఉందని కో ఆర్డినేటర్ ఎ.మురళీధర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆయా కోర్సులలో చేరడానికి విద్యార్హతలు,ఫీజు తదితర వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు వెల్లడించారు. ఇంటర్‌మీడియెట్,నేషనల్ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఇంటర్ పూర్తి చేసిన వారు, పాలిటెక్నిక్, ఐటిఐ కోర్సులలో 2022 వరకూ పాసైన విద్యార్థులు నేరుగా డిగ్రీ కోర్సులలో అడ్మిషన్లు పొందవచ్చని ఆయన తెలిపారు.తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలో చదవ వచ్చని కో ఆర్డినేటర్ ఎ.మురళీధర్‌రావు స్పష్టం చేసారు.అలాగే ద్వితీయ,తృతీయ సంవత్సరం విద్యార్థులు కోర్సు ఫీజుట్యూషన్ ఫీజు కూడా ఈనెల 30వ తేదీలోగా చెల్లించుకోవచ్చని ఆన తెలిపారు.అభ్యాసకులు సహాయ కేంద్రం 9490458695 తదితర సెల్ నంబర్లు సంప్రదించాలని కో ఆర్డినేటర్ మురళీధర్‌రావు అన్నారు.

## సమస్యలుంటే చెప్పండి... పరిష్కరించడమే లక్ష్యం

### వేంపాడులో గడప గడపకు ఎమ్మెల్యే బాబూరావు





**నక్కపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

సమస్యలుంటే చెప్పండి ఆ సమస్యలను సకాలంలో పరిషరించడమే లక్ష్యంగా పనిచేస్తానని అందుకోసమే మీ దగ్గరకు వచ్చానంటూ పాయకరావుపేట శాసనసభ్యులు గొల్లబాబూరావు గడప గడప కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేంపాడు-వేంపాడు కొత్తూరు గ్రామాల్లో మూడవరోజు పర్యటించారు. చాకలి, యాతపేటల్లో మురుగునీరు పోవడానికి కాల్వలు లేక నానా అవస్థలు పడుతున్నామని, వీధుల్లో రహదారులు లేవని, ఇండ్ల స్థలాలు, ఇల్లు మంజూరు కాలేదని, పింఛన్లు రావడం లేదని ఆయన దృష్టి పలువురు మహిళలు తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలు చెప్పడం కాదు ఆ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు కృషి చేయాలని మీకు సహాయం చేసేందుకు వచ్చానని చెప్పగా సంతృప్తి చెందారు. వీరి సమస్యలు పూర్తిస్థాయిలో తెలుసుకుని తన దృష్టికి తీసుకువచ్చానని కార్యదర్శి ఎం.శ్రీనుకు ఆదేశించారు. ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి అందించిన పథకాలు అందాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రజల పక్షాన వెళ్లమని చెప్పారని, మీకు సేవచేయడమే నా భాగ్యమన్నారు. వేంపాడు కొత్తూరులో ఎలిమెంటరీ స్కూల్ సక్రమంగా రాలేదని ఇబ్బందులు పడుతున్నామని దాని వలన ఇల్లు కట్టుకోలేక పోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే బాబూరావు తహశీల్దార్‌తో మాట్లాడారు. ఈ గడప గడప కార్యక్రమంలో ఇవో ఆర్డీ వెకట నారాయణ, ఎఒ కృష్ణ, ఆర్అ ప్రసాద్, ఎపిఎమ్ ఈశ్వరరావు వెలుగు కో ఆర్డినేటర్ సత్యనారాయణ, సర్పంచ్ ఏడిద నూకరత్నం, వైకాపా నాయకులు సురేష్‌రాజు, ఏడిద సూర్యనారాయణ, సీనియర్ నాయకులు అయినంపూడి పేర్రాజు (బాబు), పాము నాగేశ్వరరావు, ఎం.శ్రీను, మత్తు గుర్రమ్మ, (ఎతిమాని) మండల నాయకులు లోడగల చంద్రరావు, శీరం నర్సింహమూర్తి, గొర్ల బాబూ రావు, డిఎల్ పురం సర్పంచ్ కిల్లాడ కృష్ణ, సూరకాసుల గోవిందు, కురందాసు నానాజీ, ఎంపీటీసీ బచ్చలరాజు, పంపనబోయిన శ్రీను (మిలట్రీ)లతో పాటు పలువురు సచివాలయ వాలంటీర్లు రెవెన్యూకార్యదర్శి రమేష్ ఉన్నారు.

## పశువులను తరలిస్తున్న లారీ పట్టివేత

### గోశాలకు తరలింపు - వాహనం సీజ్



**నక్కపల్లి,అక్టోబర్18,ప్రభాతవార్త**

అక్రమంగా ఆవులు, గేదెలను తరలిస్తున్న కంటైనర్‌ను నక్కపల్లి పోలీసులు సీజ్ చేశారు. ఆ కంటైనర్ డ్రైవర్, క్లీనర్లపై కేసునమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. వేంపాడుచెందిన ఎస్. సుధా అనే వ్యక్తి పాకవద్ద నుంచి 57 గేదెలను, ఆవులను కంటైనర్‌లో లోడ్‌చేశారు. ఈ లోడ్ వేంపాడు జంక్షన్ వద్ద విషయం తెలుసుకున్న పోలీసులు అడిషనల్ ఎస్.ఐ సత్యనారాయణ వాహనాన్ని తనిఖీచేసి పరిశీలించగా, ఆ కంటైనర్‌లో గేదెలు, ఆవులు ఉన్నట్లు గుర్తించి, విచారణ చేశారు. చింతలూరిపేట సంతకు తరలిస్తున్నట్టు మహారాష్ట్ర, హైదరాబాద్‌లకు చెందిన డ్రైవర్, క్లీనర్ చెప్పగా వాటికి సంబంధించిన రికార్డులను చూపించారు. ఆవులు, గేదెలు బందించి ఉంచడం పట్ల అందిన ఫిర్యాదు మేరకు వాటిని స్వాధీన పరచుకున్నారు. వాహనం సీజ్‌చేసి 57 ఆవులు, గేదెలను సబ్బవరం ప్రభుత్వ గోశాలకు తరలించినట్లు ఎస్.ఐ శిరీషా తెలిపారు.





వేంపాడులో జరిగిన గడప గడప కార్యక్రమంలో మహిళలు పలు సమస్యలు ఎమ్మెల్యే గొల్లబాబూరావు దృష్టికి తీసుకువచ్చిన దృశ్యం. సురేష్ రాజు, ఏడిద నూకరత్నంలు ఉన్న దృశ్యం (నక్కపల్లి-ప్రభాతవార్త)

## ప్లాస్టిక్ నిషేదంపై విస్తృత ప్రచారం



**నక్కపల్లి,అక్టోబర్18,ప్రభాతవార్త**

మండలంలోని ప్లాస్టిక్‌ని పూర్తిగా నిర్మూలించే విషయమై ప్రజల్లో అవగాహణ కల్పించేందుకు మండల స్థాయిలో ఉన్న ప్రతీ ఒక్క అధికారి, సిబ్బంది కృషి చేయాలని ఎండిఓ దెందుకూరి సీతారామరాజు కోరారు. ఎండిఓ కార్యాలయం లో మంగళవారం పంచాయితీ కార్యదర్శులు, విఆర్వోలు, సిబ్బందితో సమావేశమాయ్యరు. ఈ సమావేశంలో తుఫాను విషయమై అప్రమత్తంగా ఉండాలని, ప్రతీ గ్రామంలో ప్రతీ ఒక్కరూ అందుబాటులో ఉండి ప్రణాళిక ప్రకారం నడవాలని సూచించారు. తహాశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రి, ఈఓపిఆర్ఆర్‌డి వెంకట నారాయణ, ఏపీఓ ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

## దేవవరంలో అగ్నిప్రమాదం - రెండు పూరిళ్లు దగ్ధం



**నక్కపల్లి,అక్టోబర్18,ప్రభాతవార్త**

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల మండలంలోని దేవవరం గ్రామంలో రెండు ఇళ్లు అగ్నిప్రమాదానికి దగ్ధమ య్యాయి. డబ్బా కృష్ణ, దము ్మ సత్తిబాబులు ఇంటిలో హటాత్తుగా మంటలు రేగడం వల్లపూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు 2లక్షల ఆస్తినష్టం సంభవించింది. విఆర్వో తహశీల్దార్‌కు జరిగిన నష్టాన్ని తెలియజేశారు. సర్పంచ్ గొర్ల రాఘవకుమారి, గొర్ల నర్సింహమూర్తిలు పరామర్శించి ఆదుకుంటామని ధైర్యం చెప్పారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలి



**నక్కపల్లి,అక్టోబర్18,ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిపి ఏనుగుపల్లిరత్నం సచివాలయ సిబ్బందికి సూచించారు. మంగళవారం వేంపాడు సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉన్నా క్షమించేది లేదని హెచ్చరించారు. సచివాలయ పరిస్థితులను కార్యదర్శి ఎం.శ్రీను ఎంపిపికి వివరించారు. ఆమెతో పాటు రా ష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైకాపా మండల అధ్యక్షులు పొడగట్ల పాపారావు, పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, ఎంపిటిసిలు గంటా తిరుపతిరావు, కొల్నాటి బుజ్జి, సర్పంచ్ సాదిరెడ్డిశ్రీను, భార్గవ్‌లు ఉన్నారు.

## చేనేత కార్మికులకు అండగా ఉంటా





**నక్కపల్లి,అక్టోబర్18,ప్రభాతవార్త**

చేనేత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటానని శాసన సభ్యులు గొల్లబాబూరావు అన్నారు. గడపగడప కార్యక్రమంలో భాగంగా మండలంలోని నెల్లిపూడి గ్రామంలో మంగళవారం పర్యటించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఆయనకు సర్పంచ్ కె.సురేష్‌రాజు, ఎంపిటిసి తంగెళ్ళకృష్ణ, వైకాపా నాయకులు కురందాసు నానాజీ, సూరకాసుల గోవిందులతో పాటు పలువురు చేనేత కార్మికులు స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అనేది అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలు వారి దృష్టికి తీసుకువచ్చారు. హౌసింగ్ అదికారుల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పద్దతి మార్చుకోకపోతే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చేనేత కార్మికులు ఎమ్మెల్యే గొల్లబాబూరావును ఘనంగా సత్కరించారు. ఈ గడపగడపకు కార్యక్రమంలో మాజీ ఎంపిపి బొల్లం బాబ్జీ, లొడగల చంద్రరారావు, శీరం నర్సింహమూర్తి, బచ్చలరాజు, గొర్లబాబూరావు, పల్ల చిన్నబ్బాయి, అయినంపూడి సురేష్‌రాజు, పేర్రాజు బాబు, పంపనబోయిన శ్రీను(మిలట్రీ) ఉన్నారు.

## వినతపత్రం అందజేసిన మత్స్యకార నాయకులు



**నక్కపల్లి,అక్టోబర్18,ప్రభాతవార్త**

మండలంలోని పెదతీనార్ల శివారు దొండవాక ఉప్పుటేరు వద్ద మృతు ్యవాత పడిన చేపలు విషయమై బాధ్యులైన వారిపై చర్యలను తీసుకోవాలని కోరుతూ, జాతీయ మత్స్యకార సంఘం అధ్యక్షులు మోసా అప్పలరాజు, జిల్లా అధ్యక్షులు కొవిరి వెంకటేష్, నియోజకవర్గ నాయకులు పిక్కి కోదండరావు, శివాజీ, అప్పలరాజు, గంగరాజులు జే.డి లక్ష్మణరావు, ఆర్.ఐ, ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.

## పరవాడ పెద్ద చెరువులో చేపలు మృతి

### - ఫార్మా కాలుష్యమే కారణమంటున్న రైతులు

### - కాలుష్య నియంత్రణా మండలి అధికారుల తీరుపై నిరసన



**పరవాడ, అక్టోబర్18, ప్రభాతవార్త**

సాగునీటి చెరువులో ఫార్మా వ్యర్థాలు కలిశాయి. నీటి కాలుష్యం, వాయు కాలుష్యం అయ్యాయి వీటిపై చర్యలు తీసుకోండి అంటు రైతుల ఆందోళనలు కాలుష్య నియంత్రణా మండలి అధికారులకు వినిపించలేదు. కనిపించలేదు. దీంతో రైతులు గత కొన్ని రోజులుగా ఆందోళనలు చేస్తున్న కాలుష్య నియంత్రణా మండలి అధికారుల ఉధాశీనత చెరవులో రైతులు పెంచుకుంటున్న చేపలు మృత్యువాత పడి నీటిపై తేలడంతో అధికారులు కధిలారు. మృతి చెందిన చేపలు మృతికి గల కారణాలుకోసం పరీక్షలు చేస్తాం. బాధ్యులపై చర్యలు చేపడుతామని ప్రకటనలు జారీ. ఇది పరవాడ మండలంలో ఫార్మాసిటి ప్రభావ గ్రామాల్లో పరిస్థితి. మంగళవారం స్థానిక పెద్ద చెరువులో రైతులు పెంచుకుంటున్న చేపలు మృత్యువాత పడి నీటిపై తేలడంతో రైతులు అందోళన వ్యక్తం చేశారు. తాము కష్టపడి చేపలు పెంచుకోవడం అవి పెద్దవి అవుతున్న సమయంలో ఫార్మా వ్యర్ధ జలాలు చెరువు నీటిలో కలవడం కారణంగా మృత్యువాత పడుతున్నాయని రైతులు అందోళన చెందుతున్నారు. చేపల మృతికి కారణమైన ఫార్మా యాజమాన్యాలుపై చర్యలు చేపట్టాలని రైతులు ఆందోళన చేశారు. ఫార్మా పరిశ్రమల యాజమాన్యాలు మాత్రం తమ పరిశ్రమల నుంచి ఎక్కడ ఫార్మా వ్యర్థాలు విడుదల కావని వాటిని శుద్ధి చేయడానికి ఫార్మా డవలపర్ రాంకీకి అందిస్తామని అంటున్నారు. చెరువులో ఫార్మా కాలుష్య జలాలు కలిసిపోయిన ఘనటపై తమకు సంభందం లేదని కొందరు ఫార్మా పరిశ్రమల యాజమాన్యాలు అంటున్నాయి. గత రెండు సంవత్సరాల క్రితం ఇలాగే ఫార్మా వ్యర్థాలు చెరువులో కలవడంతో చేపలు మృత్యువాత పడితే అప్పట్లో ఫార్మా పరిశ్రమ యాజమాన్యాలు ముందుకు వచ్చి తప్పు జరిగిందని ఇలాంటి తప్పు మరోమారు జరగదని అంటు రైతులకు నచ్చజెప్పారు. అయినప్పటికిని మరళ మరోసారి ఫార్మా వ్యర్థాలు చెరువులో కలవడంపై రైతులు ఉద్యమానికి సిద్ధం అవుతు న్యాయపోరాటంకు కూడా సిద్దపడుతున్నారు. చెరువులో చేపలు మృత్యువాత పడిన విషయంపై పరిశీలనకు స్థానిక తహశీల్దార్, కాలుష్య నియంత్రణామండలి అధికారులు, పంచాయితీ అధికారులు వచ్చి అక్కడ మృత్యువాత పడి నీటిపై తేలుతున్న చేపలను పరిశీలించారు. తరుచు ఫార్మా వ్యర్థాలు చెరువులో కలవడంతో నీటి కాలుష్యం ఏర్పడి భూ గర్బ జలాలు కలుషితమయ్యే అవకాసం ఉందని పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు అందోళన వ్యక్తం చేశారు. చెరువులో ఫార్మా వ్యర్థాలు కలవడానికి భాద్యులైన వారికి కాలుష్య నియంత్రణా మండలి అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని కోరుతున్నానని అన్నారు. మరోవైపు చెరువుల్లో ఫార్మా వ్యర్థాలు కలుస్తున్నాయని వీటిపై బహిరంగంగా ఆధారాలు చూపిస్తామని అంటు సిఐటియు నాయకులు గణిశెట్టి సత్యనారాయణ గత కొంతకాలంగా ఆందోళన చేస్తు ఉన్న కాలుష్య నియంత్రణా మండలి అధికారులు కాని, ఫ్యాక్టరీస్ డిపార్టుమెంటు అధికారులు కాని పట్టించుకోకపోవడంతోనే పరిస్థితి ఇంత వరకు వచ్చిందని అంటున్నారు. పరిశ్రమల కారణంగా ఉద్యోగ, ఉపాది మాట ఎలా ఉన్నా ఫార్మా కాలుష్యంతో మాత్రం ఇప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం విష రశాయన వాసనలుతో ఈ ప్రాంతంలో నివసించే వారు ఇబ్బ ందులు పడుతునే ఉన్నారు. వీటికి తోడు చెరువుల్లో ఫార్మా వ్యర్ధ జలాల కారణంగా భూగర్బ జలాలు కూడా కలుషితమయ్యే అవకాసం ఉందని వీటిని అరికట్టాలని పలువురు సంబందిత అధికారులను కోరుతున్నారు.



ఎఐసిసి అధ్యక్ష ఎన్నికల్లో ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శైలజానాథ్ ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజకవర్గం నుంచి గేటు వాక్కు కాంగ్రెస్ నాయకులు భూర్తి ఏసు ఉపయోగించుకున్నారు. సోమవారం కర్నూల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓటు వేశానని ఏసు తెలిపారు. చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్ష ఎన్నికల్లో ఓటు వేసే భాగ్యం కలగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. (ప్రభాతవార్త నక్కపల్లి)

## దొండవాక ఉప్పుటేరు ఒడ్డున చేపలు మృతి



5వపేజీ తరువాయి

విచారం వ్యక్తం చేశారు. పోల్యూషన్ కంట్రోల్‌బోర్డు అధికారి సుదర్శన రావు, జే.డి. లక్ష్మణరావులకు సమాచారం అందజేశారు. హుటాహుటిన దొండవాక ఉప్పుటేరు వద్దకు చేరుకొని పూర్తిస్థాయిలో పరిశీలించారు. ఉప్పుటేరులో ఉన్న నీరు, చనిపోయిన చేపలను ల్యాబ్‌కు తీసుకువెళ్లి పరీక్షలు నిర్వహిస్తామని ఈ.ఈ చెప్పారు. సంతృప్తి చెందని మత్స్యకారులు ఇలా మాటలు చెప్పి తప్పించుకుంటున్నారు తప్ప, న్యాయం జరగడం లేదని, ఈ.ఈని అడ్డుకున్నారు. పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసి జేఏసి నాయకులు వినతిపత్రం అందజేశారు. ల్యాబ్ నుండి వచ్చిన నివేదిక ప్రకారం యాజమాన్యం తప్పయితే చర్యలు ఉంటాయని తెలిపారు. వీటితో పాటు సి.ఐ నారాయణరావు, ఎస్.ఐ శిరీషాలు ఉన్నారు.

**మేము తప్పుచేయలేదు - యాజమాన్యం :**

హెటిరో పరిశ్రమ వ్యర్థ జలాలను శుద్ధిచేసి సముద్రంలోకి విడిచిపెట్టడమే తప్ప, ఉప్పుటేరులోకి గాని, బయటకు గాని విడిచిపెట్టే పరిస్థితి లేదని, మా వల్ల జరిగిన తప్పిదం కాదని హెటిరిలో జిఎంలు కుల్లయ్యరెడ్డి, సుబ్బారెడ్డిలు స్థానిక విలేకరులకు మంగళవారం తెలిపారు. మత్స్యసంపదను కాపాడటమే తప్ప పాడుచేసే ఆలోచన మాకు లేదని, కంపెనీపై లేనిపోని ఆరోపణలు చేయడం మంచిది కాదని, ఇవన్ని పటిష్టమైన పద్ధతు ప్రకారమే నడుస్తుందని తెలిపారు. ఉప్పుటేరులోకి వ్యర్థ జలాలను విడిచిపెట్టడానికి అవకాశం లేదని చెప్పారు.

## పోలీసుల వైఫల్యం...!

5వపేజీ తరువాయి

పోర్టుకు వెళుతున్న మంత్రుల వాహనాలపై జనసేన కార్యకర్తలు దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే.. ఆ తర్వాత ఆ ఘటనపై జనసేన నాయకులు, కార్యకర్తలను బాధ్యులను చేస్తూ పోలీసులు 70 మందిపై కేసులు నమోదు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరపరచగా వారిలో 9 మందిని రిమాండ్‌కు తరలించగా మిగిలిన 61 మందికి బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత జనసేన అధినేత పవన్ బస చేసిన నోవాటెల్ హోటల్ పోలీసులు దిగ్భందం చేసి పవన్‌ను హోటల్‌కే పరిమితం చేయడంతో పాటుగా నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ పరిస్థితుల నేపథ్యంలో విశాఖ రణ రంగంగా మారింది. దీంతో పొలిటికల్ డ్రామా హీటెక్కింది.. విశాఖలో ఏం జరుగుతుందోనన్న టెన్షన్ వాతావరణం.. పోలీసులు తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. మంత్రులు ఎయిర్‌పోర్టుకు చేరుకొనే లోపే పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలకడానికి జనసేన కార్యకర్తలు భారీగా చేరుకొన్నారని, వారిని నియంత్రించడానికి తగినంత పోలీస్ బందోబస్తు ఎక్కడని ప్రశ్నలు వినిపించాయి. ఆ సమయంలోలేని పోలీస్ బంద్‌బస్తు పవన్‌ను అడ్డుకోవడానికి నోవాటెల్ హోటల్ దగ్గర ఎందుకుని జనసేన నాయకులూ, కార్యకర్తల నుంచి విమర్శించారు. విశాఖ గర్జనకు భారీఎత్తున పోలీస్ భద్రతను పెట్టిన ఉన్నతాధికారులు పవన్ కళ్యాణ్ వస్తున్నప్పుడు ఎయిర్‌పోర్టులో ఎందుకని బందోబస్తు కేటాయించలేదని విమర్శించారు. అన్నింటికన్నా వందలాది జనసేన కార్యకర్తల మధ్యలో మంత్రులు, వైసీపీ నాయకులను ఏవిధంగా పంపిస్తారని ప్రజలు ముక్కున వేలేసుకొంటున్నారు. గత రెండు రోజులుగా విశాఖలో జరిగిన ఘటనలకు పోలీసుల వైఫల్యమే కారణమని విమర్శల నేపథ్యంలో విశాఖ పోలీసులు అపఖ్యాతిని మూటకట్టుకొన్నారని సంబంధిత శాఖలోనే చర్చించుకోవడం కొసమెరుపు.

### సమస్యల పరిష్కారంపై అలుపెరగని పోరాటయోధుడు...

## నిత్యం జనంతో మమేకమవుతున్న 'తిప్పల'

5వపేజీ తరువాయి

తిప్పల నాగిరెడ్డికి జనం బ్రహ్మరథం పట్టారు. గడప గడపకూ వెళ్తూ.. జగనన్న అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ.... సంక్షేమ కార్యక్రమాలతో ఎవరెవరు ఎంతెంత లబ్దిపొందారనేది కరపత్రాలు ద్వారా ఆయా ప్రజలకు వివరించారు. పేరు పేరునా పలకరిస్తూ.. జనం సమస్యల పరిష్కారానికి నేనున్నానంటూ అభయమిచ్చిన తిప్పల నాగిరెడ్డికి స్థానికులు పూలమాలలు వేస్తూ.. హారతిలతో నిరాజనం పలికారు. ఆయన ఏ గడపకు వెళ్లినా.. సరే ప్రజలు బ్రహ్మరథం పలకడం కనిపించింది. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు నినాదాలతో గడప గడపకూ కార్యక్రమాన్ని హోరెత్తించారు.

## పైనాపిల్ కాలనీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



**ఆరిలోవ, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

జీవీయంసీ 13వ వార్డు పరిధిలోగల పైనాపిల్‌కాలనీలో మంగళవారం వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారితో పాటు విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. అనంతరం పూజ కార్యక్రమాలతో సుమారు 56 లక్షల వ్యయంతో రోడ్లు, కాలువలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. విశాఖ నగరం పరిపాలన రాజదానిగా ఉంటే ఉత్తరాంధ్ర ఎంతో అభివృద్ధి చెందుతుందని నమ్మి జగనన్న విశాఖను పరిపాలన రాజధానిగా చేయాలని దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. కార్పొరేటర్ సునీత విన్నపం మేరకు ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు వార్డులో చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జీవీయంసీ ఎఈ అప్పాజీ, వర్క్ ఇన్స్‌స్పెటర్ ప్రసాద్, వైకాపా నాయకులు బి.వెంకటరెడ్డి, బేతా దుర్గారావు, పాత్రంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 39వ వార్డు 'ప్రజాదర్బార్'లో ఫిర్యాదుల తాకిడి



**విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలోని 39వ వార్డు, లక్ష్మీటాకీస్ జంక్షన్‌లో మంగళవారం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ నిర్వహించిన 'ప్రజా దర్బార్'లో పెద్ద ఎత్తున ఫిర్యాదులొచ్చాయి. ఇళ్ళు స్థలాల పట్టాలిచ్చినప్పటికీ కొన్ని కారణాలతో స్థల పట్టాలు రాని వారికి రెండో దఫాలో వాటిని మంజూరు చేయించాలంటూ ఎమ్మెల్యే వాసుపల్లి దృష్టికి తీసుకొనివచ్చారు. పెన్షన్లు, ఆస్థి పన్ను మార్పుల కోసం పలువురు వినతిపత్రాలను అందించారు. శ్రీస్వామి వివేకానంద ఆశ్రయంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధు మహిళకు ప్రమాదం కారణంగా కాలుకు శస్త్ర చికిత్స చేయాల్సివుంది. ఆ మహిళకు ఆరోగ్యశ్రీ కార్డు లేకపోవడంతో.. ఈ విషయాన్ని ఎమ్మెల్యే వాసుపల్లి దృష్టికి తీసుకొనిరావడంతో.. తక్షణం స్పందించిన ఎమ్మెల్యే వాసుపల్లి ఆ వృద్ధ మహిళకు తానున్నానంటూ భరోసా కల్పిస్తూ.. ఆరోగ్యశ్రీ కార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఛైర్మన్, 39వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కొల్లి సింహాచలం, 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, సౌత్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ముజీబ్‌ఖాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు తిత్తి కృష్ణ, మైలపిల్లి ఆదినారాయణ, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు కుదిరిన ఎన్‌జేసిఎస్ బోనస్ ఒప్పందం

**గాజువాక, అక్టోబర్18, ప్రభాతవార్త**

గత రెండు నెలలుగా యాజమాన్యానికి, యూనియన్లుకి మధ్య సాగుతున్న దసరా బోనస్ ఎట్టకేలకు మంగళవారం ఒప్పందం కుదరడం జరిగిందని స్టీల్ ఇంటక్ అధ్యక్షులు నీరుకొండరామచంద్రరావు తెలిపారు. జాతీయ ఇంటక్ అధ్యక్షులు జి.సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన యూనియన్లు డిమాండు మేరకు 40500రుపాయలు బోనస్‌గా ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించడం జరిగింది. తక్షణమే 31వేలు రుపాయలు కార్మికులకు ఇవ్వడానికి మిగిలిన 9500రుపాయలు ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 2023లోపు ఇవ్వడానికి యాజమాన్యం, యూనియన్ల మధ్య ఒప్పందం కుదరడం జరిగిందని ఉక్కు కార్మికులకు మెరుగైన బోనస్ సాధించడంలో కీలక పాత్ర పోషించిన సంజీవరెడ్డికి విశాఖ ఉక్కు కర్మాగారం కార్మికుల తరుపున ధన్యవాదాలు తెలిపారు.

## చంద్రబాబు నాయుడును కలిసిన రతన్‌కాంత్



**గాజువాక, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని విశాఖ పార్లమెంటరీ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ఎస్.రతన్‌కాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. విశాఖలో విద్యార్థి సమస్యలపై ఆరా తీసి తెలుసుకోవడం జరిగింది. అలాగే వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న గాడు చిన్నికుమారిని తెలిపించాలని ఆదేశించారని అలాగే విద్యార్థులు సమస్యలు పై పోరాడుతున్న తీరు బాగుందని అభివర్ధించారని అలాగే నిత్యం సమస్యలపై పోరాడాలని ఆదేశించినట్లు రతన్‌కాంత్ తెలిపారు.

జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను మర్యాదపూర్వకంగా విశాఖలో కలిసిన రాష్ట్ర పార్టీ కార్యదర్శి బోడపాటి శివదత్తు (పాయకరావుపేట) ఉన్న దృశ్యం (పాయకరావుపేట- ప్రభాతవార్త)



## జర్నలిస్టుపై హత్యాయత్నం



**గాజువాక, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

గాజువాకలో జర్నలిస్టుపై మంగళవారం జరిగిన హత్యాయత్నం ఘటన స్థానికంగా సంచలనం రేపింది. వివరాల్లోకి వెళ్తే పాత్రికేయుడు పరశురాం అనే వ్యక్తిపై రేషన్ మాఫియా లీడర్‌గా వ్యవహరిస్తున్న కృష్ణ అతని అనుచరులు హత్యాయత్నం చేశారు. కృష్ణ తన స్నేహితుల ద్వారా మాట్లాడుకుందాం అంటూ పరుశురాంను గాజువాకలోని ఓ హోటల్‌కు రప్పించి అతన్ని అంతమొందించేందుకు స్కెచ్ వేశారు. ఒక్కసారిగా హోటల్ రూంలో తులుపులు మూసివేసి మూకుమ్మడిగా దాడికి పాల్పడటంతో పరశురాంకు తీవ్రగాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావం అయి సృహ కోల్పోవడంతో హోటల్ సిబ్బంది ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్చారు. ఘటనపై సమాచారం అందుకున్న గాజువాక సీఐ భాస్కర్ ఆదేశాల మేరకు ఎస్సై రవి వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

## జీవో నెంబర్ 3 రిజర్వేషన్ సాధనకు యువత పోరాడాలి

పాడేరు, అక్టోబర్17,(ప్రభాతవార్త



జీవో నెంబర్ 3 రిజర్వేషన్ సాధనకు యువత పోరాడాలని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స పిలుపు నిచ్చారు. పాడేరు పి.ఎం.ఆర్.సిలో గిరిజన యువతతో గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పి.అప్పలనర్స మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియాలో స్థానిక గిరిజనులకు 100 శాతం ఉద్యోగ నియామక పదోన్నతుల జీవో నెంబర్ 3ను సుప్రీంకోర్టు రద్దు చేసినప్పటికి, గిరిజనుల పోరాటానికి తల ఒగ్గిన ప్రభుత్వం టి.ఏ.సిలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడానికి రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయకుండా, మరో పక్క జీవో నెంబర్ 3 రిజర్వేషన్ స్ఫూర్తికి విరుద్ధంగా గిరిజనేతరులకు ఉపాధ్యాయ ప్రమోషన్స్ ఇవ్వడానికి ఆదేశాలు జారీ చేయడం అన్యాయం అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునర్ పరిశీలించాలని కోరుతూ జీఓ నెంబర్ 3 సాధన కమిటీ తరుపున గిరిజన సంఘం తో పాటు ఏజెన్సీ ప్రాంతాల్లో నుండి 2, తెలంగాణ ప్రాంతం నుండి 14 మంది గిరిజనులు, సంఘాలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దాఖలు చేసిన రివ్యూ పిటిషన్ను విచారణకు స్వీకరించి సుప్రీంకోర్టు ఒకసారి విచారణ కూడా నిర్వహించిందని, ప్రస్తుతం పెండింగ్లో ఉందని రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో గిరిజనేతర ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడానికి జగన్ సర్కార్ పూనుకోవడం గిరిజనులకు ద్రోహం చేయడమే అన్నారు. సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసి మరోసారి చొరవకిందనేరుగా గిరిజనులకు సంక్రమించిన 100% రిజర్వేషన్ హక్కులను రాష్ట్ర ప్రభుత్వం హరిస్తూ ఆదేశాలు జారీ చేయడం తమ ద్వంద వైఖరి గిరిజనుల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. గిరిజన ఎమ్మెల్యేలు జాతికి దోహదం చేసే 100% ఉద్యోగ రిజర్వేషన్ సాధనకు పోరాటంలో చేయాలని కోరారు. ఇప్పటికే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పోస్టులన్నీ వివిధ శాఖల్లో గిరిజన నేతలతో భర్తీ చేస్తున్న కనీసం గిరిజన ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని గిరిజన హక్కులు రక్షణకు దోహదం చేయని పదవులు తమకు ఎందుకని యువత ప్రశ్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.సుందర్రావు, జిల్లా ఉపాధ్యక్షులు కె.నరసయ్య, ఆదివాసీ మాతృ భాష విద్య వాలంటరీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.క్రిష్ణ, జిల్లా కార్యదర్శి సర్పు నాయుడు, అధ్యక్షురాలు పి.కుమారి, రాష్ట్ర నాయ కులు చిట్టిబాబు, సతీష్, గణేశ్, చిన్ని, సరస్వతి, నగేష్, పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన

పాడేరు, అక్టోబర్17, (ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ వన్, యూనిట్ 2 ఆధ్వర్యంలో ఆరోసీస ఈ నాలుగవ క్వార్టర్లో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.వనుమువట్టి అబ్బాయి సూచనల మేరకు సోమవారం పాడేరు మండలంలోని గ్రామాల్లో లోచిలుపట్టు చుండ్రు పుట్టు వికకం నగర్ అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పౌష్టికమైన ఆహారాన్ని ఏ రకంగా తీసుకోవాలో వాలంటీర్లు అవగాహన కల్పించారు. అలాగే పిల్లలకు బజానిక్ శుభ్రత పరిశుభ్రత తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. అలాగే చత్తల గ్రామలలో రుణ యాప్ బాల్య వివాహాలు మత్తు పానీయాలపై అవగాహన సీఎస్ఎస్ వ్యాధులపై అవగాహనా ఆన్లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ సి.రమేష్ జి గౌరీశంకర్రావు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన పలువురు వైసిపి పార్టీ నాయకులు

పాడేరు, అక్టోబర్17, (ప్రభాతవార్త



అరకు నియోజకవర్గం డుంబ్రిగూడ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ లైగండ, గుంటసిమ, అరమ, కురిడి, కొర్రాయి పంచాయితీల నుండి వైఎస్సార్ సీపీ పార్టీ మాజీ సర్పంచ్ కంటా దేవదాసు, వార్డు మెంబర్లు కిల్లో నర్సారావు, బురిడి చైతన్, శెట్టి మూర్తి, స్వామి, కార్యకర్తలతో సహా సుమారు 30 మందికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పాలనా చరమ గీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని ప్రజలు ప్రభుత్వ పాలనపై తొందరలోనే బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఎక్కడ చూసినా అభివృద్ధి లేదని ఇక్కడ చూసినా అరచకపాలన సాగిస్తున్నారని పంచాయితీ ఖాతాలో నిధులు రాజ్యాంగానికి విరుద్ధంగా పంచాయితీ నిధులు దారి మళ్ళించారని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కోశాధికారి వంతాల నాగేశ్వరరావు, అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కమిడి సుబ్బారావు, అరకు పార్లమెంట్ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి మండ్యగురు స్వామి, స్థానిక ఎంపిటిసి మండ్యగురు గీత, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,మాజీ ఎంపిపి కొర్ర దన్నేరావు, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ కమిడి భాస్కరరావు, కంద్రుమ్ మాజీ సర్పంచ్ కొర్ర ఆనందరావు, తుటంగి మాజీ సర్పంచ్ సుబ్బారావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు గోల్లోరి ప్రసాద్, మండల ఎస్టీ సెల్ సభ్యులు కొర్ర నాగరాజు, మండల టిఎన్ఎస్ఎఫ్ నాయకులు దేవరాజు, వార్డు మెంబర్లు ఎస్ పొడ్లం, అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి ఎల్.బి కళావతి, కె.నీరజ, మండల టీడీపీ సీనియర్ నాయకులు అగతంబిడి త్రినాథరావు, కొర్ర నర్సు, వంతాల దొంబుదొర, అర్జున్, కుమార్, రాజు, భగత్ సింగ్, నాగేశ్వరరావు, రామమూర్తి, కమలాకర్, గోల్లోరి రమేష్, చిన్న అప్పన్న, చైతోరాం, బాబూరావు, శంకరరావు, రామచంద్ర, జగనాధ్, జానకి, పాండు సుందరరావు, మూర్తి, కిల్లో నన్నరావు, సితన్న, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 516వ జాతీయ రహదారి బాధితులతో అధికారుల గ్రామ సభ

గూడెంకొత్తవీధి అక్టోబర్ 18 ప్రభాతవార్త



ల్లగూడెంకొత్తవీధి మండలంలో పెదవలస పంచాయితీ పరిధి గ్రామాలైన రంపులు, చాపరాతి పాలెం గ్రామా ప్రజల భూములు రోడ్డు విస్తరణలో భాగంగా ఇరువైపులు భూములు కోల్పోతున్న రైతులతో అధికారులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ రహదారుల అధికారులు చిరంజీవి గ్రామస్తులతో మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా జాతీయ రహదారి నిర్మాణానికి సుమారు 20 మీటర్లు వెడల్పు చేయాలని చెప్పారు. గతంలో రహదారి శాఖ అధికారులు రోడ్డు మూడు మీటర్లు వెడల్పు ఉండేదని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి ఉద్దేశ్యంలో భాగముగా అభివృద్ధి చెందుతున్న రవాణా అవసరాలకు అనుగుణంగా ప్రస్తుతం చేపడుతున్న జాతీయ రహదారిని మరింత అభివృద్ధితో అందించాలనే ఉద్దేశంతో రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ ప్రాంతంలో కొయ్యూరు నుండి పాడేరు వరకు చదునైన రెండు లైనలు, 14 మీటర్ల వెడల్పుతో మన రహదారి 516వ అభివృద్ధి చేయదలిచామని అన్నారు. దీనికి ప్రజలందరూ సహకరించి ప్రాంతం అభివృద్ధికి సహకరించాలని కోరారు. జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయి నష్టం జరుగుతున్నటు వంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మైనార్టీ వర్గాల అందరికి నష్టం పరిహారం ప్రభుత్వం తరపున అందజేయడం జరుగుతుందని భరోసాను ఇచ్చారు. పెదవలస సర్పంచ్ పాంగి కృష్ణ రావు మాట్లాడుతూ రంపులు, చాపరతి పాలెం, ఈ గ్రామంలో రోడ్డు ఇరువైపులు భూములు, ఇండ్లు, షాపులు, కాపీ మొక్కలు రైతులు కొల్పోతున్నామన్నారు. తాత ముత్తాతల నుండి ఈ వ్యవసాయాన్ని నమ్ముకొని సాగుబడి చేస్తున్నామన్నారు. ఘాట్ రోడ్డు లో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాభూమి కలిగిన, అలాగే ఆర్ అండ్ బి రోడ్డులో పండ్లు మొక్కలు చెట్లు రైతులుకు నేసనల్ హైవే రోడ్డు అధికారులు ఆదుకోవాలన్నారు. రోడ్డువిస్తరణ భాగంలో ఇరువైపులు భూములు, ఇండ్లు, షాపులు, పండ్లు మొక్కలు, కాఫీ మొక్కలకు ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో భవాని, సర్పంచ్ కృష్ణరావు, వీఆర్ఏ శంకరరావు, గిరిబాబు, రామాంజునేయాలు, శ్రీనివాస్, రాజేష్ ఇంజనీరింగ్, పి. ప్రసాద గ్రామస్తులు పాల్గొన్నారు.

## చటవ గుమ్మభైరవిని దర్శించుకున్న దారెల సర్పంచ్

ముంచంగిపుట్టు, అక్టోబర్ 18 ప్రభాతవార్త



ఒరిస్సా రాష్ట్రం కోరాపుట్ జిల్లా చటావ గుమ్మభైరవిని ముంచంగి పుట్టు మండలం దారెల పంచాయితీ సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ఒరిస్సా రాష్ట్రంలో సుభిక్షమైన పాలన జరుగుతుందని ఒరిస్సా రాష్ట్రంలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తున్నరని అదే తరహాలో పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పెద్దలకు, ముఖ్యమంత్రికి ఆ విధంగా జ్ఞానం సంబోధించి ఆంధ్ర రాష్ట్రంలో కూడా ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగస్తులకు పర్మినెంట్ చేయాలని గుమ్మభైరవిని దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనంద్, చవిటియ గోపాలం, గోపాల్, మురళి, భాస్కరరావు, బద్రి, సతీష్, పుండరి, దేవేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు సరఫరాను పునరుద్ధరించండి...

జి.మాడుగుల, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండలం గడుతూరు పంచాయితీ శివారు వసమామిడి, సీతబంధ, నెయ్యలబంధ, నీటమామీడి, జోడు మామిడి బోండుమామిడి గ్రామాల్లో 1000 మంది జనాభా ఆదివాసి కొందుతెగకు చెందిన గిరిజనులు ఫారెస్ట్ ఏరియాలో జీవనం సాగిస్తున్నారు. గ్రామానికి గత 2నెల నుండి కరెంటు సరఫరా లేకపోవడంతో రాత్రి వేళలో చిన్నపిల్లలు, పెద్దలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుమంటూ బిక్కుమంటూ బతుకుతున్నారని గతంలో కరెంట్ లేని సమయంలో జీసీసీ నుండి కిరోసిన్ సరఫరా చేసేవారు. నేడు రద్దు చేయడంతో పొయ్య వెలుగులో భోజనాలు చేస్తున్నామని సరఫరా మాత్రం చింతపల్లి మండలం తాజంగి నుండి గ్రామాలకు కరెంటు సరఫరా వస్తుందని నివాసాలు మాత్రం జి.మాడుగుల మండలం గడుతూరు పంచాయితీలో ఉందని విద్యుత్ అధికారులకు ఫోన్ చేయగా కరెంటు సరఫరా చింతపల్లి మండలం వస్తుంది కాబట్టి మాకు సంబంధం లేదని చెబుతున్నారని చింతపల్లి మండల విద్యుత్ అధికారులు ఫోన్ చేయగా జి.మాడుగుల మండలం మండలం విద్యుత్ అధికారులు మీ పరిష్కారం చేయాలని చెప్పడంతో కాలయాపన చేస్తూ రెండు నెలలు చీకట్లోనే మగ్గుతున్నామని ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే విద్యుత్తు సరఫరా చేయవలసిందిగా కోరుతున్నామని కొర్ర ప్రసాద్ తెలిపారు.

## పాఠశాల భవనం ఎక్కడ?

### పిల్లల శ్రమదానంతో పూరి గుడిసెలో చదువులు.. చేతులెత్తేసిన అధికారులు

గూడెంకొత్తవీధి అక్టోబర్ 18 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండల పంచాయితీ పరిధిలో అతి మారుమూల గ్రామం. ఒకప్పటి మావోయిస్ట్ ప్రాబల్య ప్రాంతాల కంచుకోటగా పేరుగాంచిన పెద్ద అగ్రహారం గ్రామంలో సుమారు 30 మంది బడి ఈడు పిల్లల అరణ్య రోధన. 75 ఏళ్ల స్వాతంత్ర భారతదేశంలో కనీసం పాఠశాల భవనం కూడా నోచుకోని పరిస్థితి అక్కడిది. ఎన్నో మార్లు ఎందరో అధికారులను కలిసి విన్నవించుకుంటే ప్రస్తుత అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ కనికరించి ఆ గ్రామంలో ఉన్నటువంటి పసిపిల్లల చదువులను దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయుడ్ని నియమించడం జరిగింది. కానీ ఆశ్చర్యం ఏమిటంటే ఆ గ్రామంలో కనీస పాఠశాల భవనం కూడా లేకపోవడం పిల్లల శ్రమదానంతో పూరి గుడిసె కన్నా అధ్వానమైన పరిస్థితితో టార్పిన్లు ఏర్పాటు చేసుకొని అందులో విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాల భవనం కొరకు సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ ఉన్నతాధికారుల నుండి ఎటువంటి పాఠశాల భవనం మంజూరు దాఖలాలు కనిపించలేదు. చదువుకొని ఉన్నత చదువులు అభ్యాసించి గిరిజన ప్రాంతాలలో సేవ చేయాలన్న వారి మనోవేదనను ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యంతో తుంగలో తొక్కినట్టు వ్యవహరిస్తున్నారు. బుడిబుడి అడుగులతో చిట్టి చేతులతో రాతలు రాయాల్సిన వయసులో మన్ను మూసి బడి తయారు చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. దాతలు ఎవరైనా సహకరించి పాఠశాల భావన నిర్మాణానికి సహాయం చేయాలని అర్థిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల భవనాన్ని మంజూరు చేసి మాకు భవిష్యత్తును ప్రసాదించాలని చిన్నారులు కోరుతున్నారు. తాత్కాలిక పాఠశాల భవన నిర్మాణానికి గ్రామస్తులు ఎంతగానో సహకరిస్తున్నారు. పిల్లల భవిష్యత్తును ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

### రోడ్డు కాస్త వరదతో నిండిన వేళ

## జీకే వీధిలో భారీ వర్షం అతలకుతలమైన రహదారులు

గూడెంకొత్తవీధి అక్టోబర్ 18 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో వాతావరణ మార్పులతో తుఫాన్ ప్రభావంతో గూడెంకొత్తవీధి మండలంలో సుమారు రెండు గంటల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు రోడ్లన్నీ చాలా దిగ్భంధంలో చిక్కుకొని కొండల నుంచి రాళ్ల రప్పలతో భారీ వరద వచ్చి మట్టితో రాళ్లతో చిత్రంగా మారాయి. తారు రోడ్లు సైతం మట్టి రోడ్డుని తలపిస్తున్నాయి. ఎక్కువగా వర్షాలు పడటంతో జనాలు బిక్కుబిక్కుమంటూ వాతావరణ పరిస్థితుల్లో మార్పులు రావాలని కోరుతున్నారు.

## విఓఏల కాలపరిమితి రద్దు చేయాలి

ముంచంగిపుట్టు, అక్టోబర్ 18 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం వెలుగు ఆఫీస్ నందు విఓఏలు రెండు రోజుకు చేరుకున్న నిరసనలకు సిఐటియు మద్దతు తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి పి భీమరాజు మాట్లాడుతూ వివోఏలకు ఉపాధి నష్టం కలిగించే విధంగా ప్రభుత్వం తీసుకువచ్చిన సర్క్యులర్ రద్దు చేయాలని మూడు సంవత్సరాల సర్వీసు దాటిన విఓఏల స్థానంలో కొత్త విఓఏ నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విరమించాలని అన్నారు, గ్రామ సంఘం తీర్మానం లేకుండా కొత్త వివోఏలను నియమించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఇరవై ఏళ్లుగా పనిచేస్తున్న విఓఏ వారి కుటుంబాలను వీధుల పాలు చేసే సర్క్యులర్ వెంటనే రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. లక్షలాది మంది మహిళన్ని కూడగట్టి చైతన్యపరిచి పొదుపు సంఘం ఏర్పాటు చేసి నిర్వహణ బాధ్యత నిరంతరం శ్రమిస్తూ చేస్తున్నా విఓఏలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఓఏ కార్యదర్శి జ్యోతి అధ్యక్షులు రాజారావు, రామలక్ష్మి సావిత్రి జగన్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పసువైద్య శిబిరంలో ఎద్దుకంటికి శస్త్ర చికిత్స

మాడుగుల అక్టోబర్ 18 ప్రభాతవార్త



మండలంలోని, వారాడ గ్రామంలో, ఎదకురాని పశువులకు ప్రత్యేక వైద్య శిబిరం కె.లకోటపాడు, పసుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ జి.బైరాగి ఆధ్వర్యంలో డాక్టర్ ఎరు నాయుడు మంగళవారం ఉదయం నిర్వహించారు. దేవరపల్లి మండలం తెనుగు పూడి గ్రామానికి చెందిన ఒక రైతు ఎద్దు కంటిలో కణితి రావడం వల్ల ఆ ఎద్దుకి చస్త్ర చికిత్స చేసి చాకచక్యంగా తొలగించారు. అక్కడ ఉన్న పాడి రైతులుఆనందం వ్యక్తపరి చారు. అనంతరం 60 పాడి పశువులకు, గర్భకోస పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందు లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సౌజన్య వెంకట్రావు, పాల సంఘం అధ్యక్షులు పశుసంవర్ధక సహాయకులు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూదంద భూములు కోసమే విశాఖ రాజధాని : మాజీ ఎమ్మెల్సీ నాగ జగదీష్

చోడవరం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



విశాఖలో అధికార పార్టీ నాయకులు నడిపిన భూదందా భూములను కాపాడుకోవడానికే విశాఖపట్నంను పరిపాలన రాజధానిగా ప్రకటించారని మాజీ ఎమ్మెల్సీ బుద్ధా నాగ జగదీష్ మండిపడ్డారు. మంగళవారం చోడవరం మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న ఆయన అనంతరం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు నుంచే విశాఖను పరిపాలన రాజధాని చేయాలని ఉద్దేశంతోటే జగన్ రెడ్డి విజయసాయిరెడ్డి ఉత్తరాంధ్ర మంత్రులు ధర్మాను ప్రసాదరావు బొత్స సత్యనారాయణ గుడివాడ అమర్నాథ్ స్పీకర్ తమ్మినేని సీతారాం వేలాది ఎకరాల భూమిని కబ్జా చేశారని వేల ఎకరాల భూములు కొనుగోలు చేశారని ఇన్సైడ్ ట్రేడింగ్కి పాల్పడ్డారని వాటిని రాజధాని పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవాలనే ఆలోచనతో మూడుముక్కలాట ఆడుతూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. వికేంద్రీకరణ పేరిట జగన్మోహన్ రెడ్డి ఇప్పటివరకు ఇప్పటివరకు చేసింది ఉంటే రాష్ట్రాన్ని 26 జిల్లాలుగా మార్చి వాటికి పేర్లు నామకరణ చేసింది తప్పా ఏ జిల్లాకి ప్రత్యేక నిధులు గాని అభివృద్ధి గాని నోచుకోలేదన్నారు. వైసిపి ప్రభుత్వంవైసీపీ సర్పంచులు రోడ్డున పడే పరిస్థితితీసుకొచ్చిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని వికేంద్రీకరణ పేరుతో పంచాయితీలకు ఇవ్వవలసిన 8600 కోట్లు వారి ఖాతాలకు జమ చేయకుండా జగన్ రెడ్డి ఖాతాలో జమ చేసుకొని పంచాయితీలు నిర్వీర్యం చేశారని నాగ జగదీష్ మండిపడ్డారు. చోడవరం నియోజవర్గ ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు, గోకివాడ కోటేశ్వరరావు బుచ్చయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు, రాజాన కొండయ్య నాయుడు రావికతం మండల పార్టీ అధ్యక్షుడు, డొంకిన అప్పలనాయుడు షుగర్ ఫ్యాక్టరీ డైరెక్టర్, వియ్యపు అప్పారావు మాజీ జిల్లా పరిషత్ డైరెక్టర్, సిదిరెడ్డి శ్రీరామ్ మూర్తి తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు పాల్గొన్నారు.

## మాడుగుల పాల కేంద్రంలో పశు విజ్ఞాన బడి

మాడుగుల అక్టోబర్ 18 ప్రభాతవార్త



మాడుగుల పాల కేంద్రంలో మంగళవారం పశు విజ్ఞాన బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. మాడుగుల ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు కే చిట్టినాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పశువులలో లంపీ స్కిన్ వ్యాధి లక్షణాలు, ఎదకు రాని పశువులకు తీసుకోవ లసిన జాగ్రత్తలు, సంపూర్ణ మిశ్రమ దాణా (60%) సబ్సిడీపై, 75% సబ్సి డీపై పశుగ్రాస విత్తనాలు లభ్యత గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల కేంద్రం అధ్యక్షుడు సూరిబాబు, కార్యదర్శి జోగి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మరిడిమాంబ అమ్మవారి మహోత్సవాలు

భీమునిపట్నం,అక్టోబర్ 18 ప్రభాతవార్త

భీమిలి నాగవంశీయుల కులదైవం శ్రీ మరిడిమాంబ పండుగ సోమవారం, మంగళవారం ఆలయ ధర్మకర్త, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గాడు అప్పల నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పండుగను పురస్కరించుకుని సోమవారం ఉదయం మహిళలు కాళ్ళవీధి, గాడువీధి, కాలేజ్, తదితర వీధుల నుంచి శ్రీ నీలమ్మ అమ్మవారికి కలశాలతో ఊరేగింపుగా పసుపు, కుంకుమలను తీసుకుని వెళ్లి సమర్పించారు. అదేవిధంగా సోమవారం సాయంత్రం తొలేళ్ల మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ తోలేళ్ళ ఉత్సవం కార్యక్రమంలో పులివేషాలు, సాముగరిడీ, నెమలి డాన్సులు, కోబ్రా డాన్సులు తదితర వేషాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అమ్మవారిని భీమిలి నియోజకవర్గ వైకాపా ఇన్ఛార్జి ముత్తెంశెట్టి మహేష్, టీడీపీ భీమిలి నియోజకవర్గ ఇన్ఛార్జి కోరాడ రాజబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటానూకరాజు దర్శించుకున్నారు. భీమునిపట్నంలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని వేషాలను ఆకర్షించారు. మంగళవారం అనుపు ఉత్సవంతో కార్యక్రమం పూర్తవుతుందని చెప్పారు. ఉత్సవ కమిటీ సభ్యులు, నాగవంశ కుల పెద్దలు కంటుభుక్త ముత్యాలరావు, చిలకా రమణ, గాడు పైడిరాజు, కాళ్ళ శ్రీనివాసరావు, లచ్చుబుగత కనకేశ్వరరావు,లచ్చుబుగత గణపతి, మద్దిల పైడినాయుడు, కనకల సింహాద్రి, మొకర రాంబాబు, కాళ్ళ సన్నీ, సంకురుభుక్త సూరిబాబు, కనకల వెంకటరావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరిగాయి. పెద్దలు కనకల అప్పలనాయుడు, గాడు సన్యాసి నాయుడు, గాడు ఆనంద్, లచ్చుబుగత మురళి, కనకల సన్నిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబివిని సందర్శించిన జర్మనీ బృందం

భీమునిపట్నం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



భీమిలి కస్తుర్బా గాంధీ బాలికల పాఠశాలను నీతి ఆయోగ్ ప్రోగ్రాం లో భాగంగా సోమవారం జర్మనీ ప్రతినిధుల బృందం సందర్శించారు. ప్రిన్సిపాల్ గంగా కుమారి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇండియన్ అంబాసిడర్ టు జర్మనీ పి.హరీష్, ఇండియన్ అంబాసిడర్ టు నార్వే బి.బాల భాస్కర్ ప్రతి నిధుల బృందం జిల్లా విద్యాశాఖాధి కారిని చంద్రకళ, అడిషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, మండల విద్యా శాఖాదికారిని బాలమణి, భీమిలి ప్రభుత్వ డైట్ ప్రిన్సిపాల్ జి.జి.ఎస్. నాగేశ్వరరావుతో కలసి భీమిలి కేజీబివి పాఠశాలను సందర్శించారనీ చెప్పారు. విద్యార్థుల నైపుణ్యాన్ని, పాఠశాల ప్రాంగాణాన్ని, వంటగది, స్టోర్ రూమ్, లైబ్రరీ, లేబరేటరీ, టైమ్ స్టాల్స్, మిర్రర్, ఈ-ప్లస్ క్లబ్ను పరిశీలించి, విద్యార్థులను అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు రావడంతో సంతృప్తి వ్యక్తం చేశారనీ అన్నారు. బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బందితో పలు విషయాలపై మాట్లాడారని, ఇటీవల రాష్ట్ర స్థాయిలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను జర్మనీ బృందం అభినందించినట్లు చెప్పారు. అనంతరం భీమిలి మండలంలోని ఎంపిపి ఎస్కె దిబ్బడి పాలెం పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థులందరినీ చదివించి వారితో లెక్కలు చేయించి సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న జగనన్న విద్యా కానుక ద్వారా వచ్చే పుస్తకాలు తెలుగు, ఇంగ్లీషులో ఉండడం, విద్యార్థులు చదివిన విధానం చూసి చాలా సంతోషం చెందారు. గతం కంటే ఇప్పుడు పాఠశాల అభివృద్ధి చెందడంపై సంతృప్తి చెందారు.

## ఎయిర్ పోర్టును సందర్శించిన సీపీ శ్రీకాంత్

### -ట్రాఫిక్, భద్రత, ఫ్రీ లెఫ్ట్లపై సూచనలు

(విశాఖక్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ విమానాశ్రయాన్ని నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ మంగళవారం సందర్శించారు. ముందుగా ట్రాఫిక్ను పరిశీలించి ఫ్రీ లెఫ్ట్ పై సూచనలు జారీ చేశారు. ఎయిర్ పోర్టు ప్రాంగణంలో భద్రత, బారికేడ్ల ఏర్పాట్లపై ఎయిర్పోర్ట్, సిఐఎస్ఎఫ్ అధికారులతో చర్చించి సూచనలు అందించారు.

## ఫేక్ ఇన్స్టాగ్రామ్ అకౌంట్ ద్వారా మహిళకు వేధింపులు

### -సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు.. నిందితుడు అరెస్ట్

(విశాఖక్రైమ్ - ప్రభాతవార్త)

ఫేక్ ఇంస్టాగ్రామ్ అకౌంట్ ద్వారా ఓ మహిళను వేధించిన నిందితుడ్ని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల సమాచారం మేరకు మహారాణిపేటకి చెందిన ఓ వివాహిత (22) ఇంస్టాగ్రామ్ అకౌంట్కు ఈ ఏడాది మే 2న ఆమె గురించి అసభ్యకరమైన బూతులతో కూడా సందేశాలు వచ్చాయి. అలాగే ఆమె భర్తకు కూడా ఆమెకు పంపిన మెసేజెస్ పంపారు. దీంతో భార్యాభర్తల మధ్య గొడవలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఆమెకు విడాకులు ఇస్తానని భర్త చెప్పడంతో బాధిత మహిళ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. రంగంలోకి దిగిన సైబర్ క్రైమ్ పోలీసులు సాంకేతికతను వినియోగించి ఇన్స్టాగ్రామ్ లో అసభ్యకరమైన మెసేజెస్ లు పెట్టిన నిందితుడు కొండం అఖిల్ ని అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించారు.

## మాతృ మరణాల సమీక్ష

పీఎం పాలెం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



డా.ఎ.మల్లికార్జున, జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన కలెక్టర్ సమావేశ మందిరంలో మాతృ మరణాల సమీక్ష జరి గింది. ఈ సమీక్షలో గత నాలుగు నెలలలో జరిగిన 13 మాతృ మర ణాలపై జిల్లా కలెక్టర్ వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఏ.ఎన్.ఎం చర్చించి, గర్భిణీ స్త్రీగా నమోదు అయినప్పటి నుండి ప్రసవించే వరకు, ప్రసవానంతర సేవలు సక్రమంగా సేవలు అందేలా చూడాలని, ఒక్క కింగ్ జార్జ్ ఆసుపత్రిలోనే 12 మరణాలు, ప్రైవేటు ఆసుపత్రిలో 1 మాతృ మర ణం సంభవించడం 2 జుత్తాక్రణం అని కలెక్టర్ వారు తెలియచేసారు. ఇకముందు ఇటువంటి మరణాలు సంభవించకూడదని దానికి సంబంధించి గైనకాలజిస్ట్ల ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులకు, స్టాఫ్ నర్స్లకు, ఏ.ఎన్.ఎం లకు ప్రతీ ఆరు నెలలకు స్కిల్ డెవలప్మెంట్ మీద శిక్షణ ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె.విజయలక్ష్మి వారికి ఆదేశించారు. కింగ్ జార్జ్ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డా.విద్యారమ, గవర్నమెంట్ విక్టోరియా ఆసుపత్రి గైనకాలజిస్ట్ డా.ఉషాప్రసాద్ ఆల్ట్రాసౌండ్ స్కానింగ్ మెషిన్ 20 ఎకో తో కలిపి మరియు టెక్నీషియన్ అవసరమని కోరగా జిల్లా కలెక్టర్ వారు ఆమోదం తెలియచేశారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె.విజయలక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ కర్త డా.రమేష్ కిషోర్, డా.పూర్వేంద్ర, డి.టి.సి.ఒ, డా.ఎన్.రమారెడ్డి, డి.పి.ఎం.ఒ-ఎన్.హెచ్.ఎం, బి.నాగేశ్వర రావు, డెమో, డా.బి.ఉమావతి, విమెన్ హెల్త్ ఆఫీసర్, బి.జ్యోతి, డి.పి.హెచ్.ఎన్.ఒ, గైనకాలజిస్ట్స్, డా.వై.ఎల్.ఎన్.రావు, డా.విద్యారమ, గైనకాలజిస్ట్ డా.ఉషాప్రసాద్, అనస్తిటిస్ట్ డా.శ్రీనివాస్, జనరల్ ఫిజిషియన్ డా.కళ్యాణి, బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ 1003 సిబ్బంది, వైద్యులు, పాల్గొన్నారు.

## లబ్ధిదారులను నిత్యం కలవండి... చైతన్య పరచండి : ఎండివో

నక్కపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గృహనిర్మాణాలను పూర్తి చేయాలనే ఆలోచనలో ఉందని, ఆ పిలుపునందుకుని ప్రతి ఒక్కరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లబ్ధిదారులను నిత్యం కలుస్తూ వారిని ప్రోత్సహించేటట్లు పనిచేయాలని ఎండివో దెందుకూరి సీతారామరాజు సూచించారు. సోమవారం ఎండివో కార్యాలయంలో హౌసింగ్ డిఇ శ్రీనివాసరావు, ఎఇ రామకృష్ణలతో కలిసి ఇంజనీరింగ్ సిబ్బందితో సమీక్షించారు. త్వరితగతంగా అనుకున్న లక్ష్యాలను పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వద్దని సూచించారు. ఇప్పటికే జిల్లా అధికారులకు, కలెక్టర్కు నక్కపల్లి మండలం పైన ఒక మంచి అభిప్రాయం ఉందని, దానికి కారణం అందరం కలిసి కట్టుగా టీమ్ వర్క్ చేయబట్టేనని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ జిల్లా కలెక్టర్ సూచనలను దృష్టిలో ఉంచుకుని గృహనిర్మాణాలతో పాటు చెత్త సంపద కేంద్రాలు, అంగన్వాడీ, సచివాలయాలను పూర్తి చేసేటట్టు కృషి చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. మహిళా పోలీసులకు అభినందనలు మండలంలోని వివిధ సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా పోలీసులను ఎండివో దెందుకూరి సీతారామరాజు అభినందించారు. గ్రామాలకు సకాలంలో వెళ్లడం విషయంతో పాటు ఏ సమస్య పట్లయినా సకాలంలో స్పందిస్తూ సమాచారం అందజేస్తున్నారని ఎండివో తెలిపారు. ఈ విధంగా పనిచేయడం వల్ల మంచి సేవలు ప్రజలకు అందించిన వాళ్లమవుతామన్నారు.

# అకస్మాత్తుగా మంటలు చెలరేగి స్కూటీ భస్మం



పాలకొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త

పాలకొండ మండలం వెలగవాడ గ్రామ సమీపంలో ఓ స్కూటీలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో పూర్తి కాలి బూడిదయైంది. ఈ ప్రమాదంలో ప్రాణహాని కలగకపోవడంతో ఒక్కసారిగా ఊపిరిపీల్చుకున్నారు. ప్రమాద సంఘటనకు సంబంధించిన వివరిలావున్నాయి. మండలంలోని పెదకోటిపల్లి గ్రామానికి చెందిన మజ్జివాసు అతని భార్య పుణ్యవతితో కలిసి సీతంపేట వైపు స్కూటీతో ప్రయాణిస్తున్నారు. మార్గమధ్యలో బంధువులు తారస పడేసరిగా వారితో మాటేదేందుకు స్కూటీను పక్కనపెట్టి ఇంజనను ఆన్‌లో వుంచి వెళ్లారు. దీంతో స్కూటీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పెట్రోల్ లీక్ కారణంగా స్కూటీ ఇంజన్‌వేడితో మంటలు రేగినట్టు తెలియవచ్చింది. ఎవరికీ ప్రాణహాని కలగకపోవడంతో ఒక్కసారిగా పెనుప్రమాదం నుండి తప్పించుకుని ఊపిరిపీల్చుకున్నారు. సంఘటన స్థలానికి స్థానికులు పరుగున వచ్చి మంటలార్పేందుకు ప్రయత్నించినా అప్పటికే స్కూటీ పూర్తిగా దగ్ధమైంది. దీంతో చేసేదేమీ లేక భార్యాభర్తలు లబోదిబోమంటూ నిట్టూర్చడం కనిపించింది.

# నవగాం సచివాలయాన్ని సందర్శించిన ఎంపిడిఓ

పాలకొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త



పాలకొండ మండలం నవగాం గ్రామ సచివాలయాన్ని పాలకొండ మండల అభివృద్ధి అధికారి దొంక త్రినాధులు మంగళవారం సందర్శించారు. సచివాలయ సిబ్బంది హాజరు, ఇటీవల ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాల నిర్వహణపై రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బందితో సమావేశమై పలు సూచనలు సలహాలు అందించారు. ఈశ్రమ రిజిస్ట్రేషన్లు, ఓటిఎస్, ఇకెవైసి, ఇతర ప్రభుత్వ పథకాలు ఏవిధంగా చేస్తున్నదీ పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఓటిఎస్‌లు పూర్తి చేయాలని, అలాగే వ్యవసాయశాఖ ద్వారా రైతులకు నిర్వహిస్తున్న ఇకెవైసి కార్యక్రమంపై ఆరా తీశారు. అర్హులైన ప్రతి ఒక్క లబ్దిదారునికి సంక్షేమ పథకాలు అందజేసేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో నవగాం సచివాలయ అడ్మిన్‌సెక్రటరీలతో పాటు పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దీక్షకు సంఘీభావం



ఇచ్ఛాపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్చడాన్ని నిరసిస్తూ సోంపేట గాంధీ మండపం వద్ద రెండురోజులుగా రిలే నిరాహారదీక్ష చేస్తున్న ఎమ్మెల్యే బెందాళం అశోక్ దీక్షకు పలువురు నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్ యాదవ్, 11వ వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి, బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సాలిన ఢిల్లీ, తదితరులు సంఘీభావం తెలిపారు. టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ సభ్యులు ఎమ్మెల్యేకు సంఘీభావం తెలిపారు.

# పట్టభద్రుల ఓటర్ల నమోదు పెద్దఎత్తున చేపట్టండి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా ఓటర్ల నమోదు పెద్దఎత్తున చేపట్టాలని నియోజకవర్గ పరిశీలకులు పివిఎన్.మాధవ్, అధికారులు చెప్పారు. స్థానిక పట్టణ నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో సమావేశమయ్యారు. ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పైడి వేణుగోపాలం, భిర్లంగి ఉమామహేశ్వరరావు, ఉలాసి ఎర్రయ్యరెడ్డి, బల్లెడ కృష్ణారావు, విశ్వనాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్ ప్రచారంతో క్రోమా

సరుబుజ్జిలి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

ఎక్కువమంది అభిమానించే వేడుక చేసే పండుగ దీపావళి కోసం ఇండియా సిద్ధమవుతున్న వేళ, భారతదేశపు మొట్టమొదటి అత్యంత నమ్మకమైన ఓమ్నీ ఛానెల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్ బ్రాండ్, టాటా గ్రూప్‌కు చెందిన క్రోమా దీపావళి ఆఫర్లను ప్రకటించింది. ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్ ప్రచారం తీసుకువచ్చింది. వినియోగదారులు తమ అభిమాన ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై 2022 అక్టోబర్ 30 వరకు అత్యుత్తమ డీల్స్, రాయితీలను అందుకోవచ్చు. క్రోమాలో అతి తక్కువ ధరలు, విస్తృతశ్రేణి ఎంపికలతో కూడిన ఎలక్ట్రానిక్స్ అందుబాటులో ఉండే క్రోమా, అత్యుత్తమ దీపావళి బహుమతులను కొనుగోలు చేసేందుకు సరైన కేంద్రంగా నిలుస్తుందని, పలు బ్యాంక్ కార్డులపై 10 శాతం వరకూ రాయితీని సైతం వినియోగదారులు పొందవచ్చని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

# టయోటా కాలుష్య రహిత వాహనాలు ప్రాజెక్టు ప్రారంభం

ఎల్.ఎన్.పేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త

టయోటాలో భూగ్రహాన్ని గౌరవించడం అనే సూత్రానికి అనుగుణంగా సుస్థిరత, పర్యావరణాన్ని పరిరక్షించడానికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ఫ్లెక్సీ ఫ్యూయల్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ విభాగంలో భారతదేశంలో టయోటా వారి మొట్టమొదటి ఫైలట్ ప్రాజెక్ట్ ఆవిష్కరణ చేశామన్నారు. ఈ దిశగా 2015లో టయోటా తన ప్రపంచ పర్యావరణ సవాలు 2050ని ప్రకటించిందని, ఇది ప్రకృతితో సామరస్యంగా, భవిష్యత్‌కు అనుగుణంగా ఉండే సుస్థిర సమాజాన్ని స్థాపించడానికి దోహదపడుతుందన్నారు. ఈ ఆశయం కింద టయోటా తనకు తానుగా ఆరు సవాళ్లను ఏర్పరుచుకుందని, వీటిలో మొదటి మూడు ఉత్పత్తుల మొత్తం జీవితచక్రం అంతటా 2050 నాటికి కార్బన్ తటస్థతను సాధించే దిశగా లక్ష్యాలను కలిగి ఉంటాయన్నారు. తద్వారా మేము విక్రయించే వాహనాల వల్ల కలిగే ప్రభావాన్ని తగ్గించడం మాత్రమే కాక, తయారీ కార్యకలాపాలతో సహా మా మొత్తం వాల్యూచైన్ మొత్తాన్ని కవర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

# బహిరంగ చర్చకు సిద్ధమా?

## -మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణను సవాల్ విసిరిన వైసీపీ నాయకులు



పాతపట్నం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

ఎన్నికల భయంతో ఎప్పటికప్పుడు తప్పుడు కూతలు కూస్తూ వైసిపి పార్టీ పైన, వైసిపి నాయకుల పైన లేనిపోని అబండాలు వేస్తున్న మీరు బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. ఆదివారం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ వైసిపి నాయకులుపై చేసిన తప్పుడు వ్యాఖ్యలపై స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం పిఎసిఎస్ అధ్యక్షులు మిరియబెల్లి శ్యామసుందరరావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైసిపి నాయకులు మాట్లాడుతూ పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతిని విమర్శించే హక్కు మీకు లేదని మీ నాన్న మీరు 30 సంవత్సరాల్లో ఈ నియోజకవర్గంలో చేయలేని అభివృద్ధి మూడు సంవత్సరాల్లో మేము చేశామనే సంగతి ప్రజలకు తెలుసునని అన్నారు. పాతపట్నం నడిబొడ్డున ఆక్రమణలు విషయంపై మీ దగ్గర ఆధారాలు ఉంటే ప్రజల వద్దకు రావల్సింది పోయి తప్పుడు వ్యాఖ్యలు చేసి పార్టీపైన నాయకులుపైన అనవసర బురద జల్లడం విజ్ఞత కాదని హితవు పలికారు. నిత్యం ప్రజల వద్దకు వెళ్లి ప్రజలతో ఉంటున్న మా ఎమ్మెల్యేకి విమర్శించిన మీరు నైతిక విలువ కోల్పోయారని అన్నారు మీ గూర్చి, మీ రాజకీయాలు గూర్చి ప్రజలకు తెలుసునని బురద జల్లుతూ పబ్బ గడిపే రాజకీయాలు మాని నీతివంతమైన రాజకీయాలు చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమం ఎఎంసి ఛైర్మన్ కొండల అర్జునరావు, మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఉపాధ్యక్షుడు ఏనుగుతల సూర్యం, ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, కోదురు సర్పంచ్ పనుకు మోహనరావుతో పాటు టి.సుధాకర్, బచ్చల సుధీర్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు వేలంపాట

జలుమూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

ఎక్సైజ్ కేసుల్లో సీజ్ చేయబడిన రెండు ద్విచక్ర వాహనాలను ఈ నెల 22వ తేదీన వేలం వేస్తున్నట్లు ఎస్సై పారినాయుడు తెలిపారు. బజాజ్ ఎక్స్‌సీడీ, హోండా యాక్టీవ ఈ రెండింటిని జలుమూరు పోలీస్‌స్టేషన్ ఆవరణలో వేలం వేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ వేలంపాటలో ఎవరైనా పాల్గొని ఆయా మొత్తంను చెల్లించి వాహనాలను పొందవచ్చును.

# ఘనంగా కన్యాపాసుపత మహారుద్రాభిషేకం

రేగిడి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



దక్షిణాది పవిత్ర పుణ్యక్షేత్రం అరసవిల్లి శ్రీసూర్యనారాయణ స్వామి దేవస్థానం సమీపంలో గల వారాద జంక్షన్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఎదురుగా గల నాగవల్లి ఫంక్షన్ హాలులో శ్రీవిద్యోపాసకులు మురపాక శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో అరసవిల్లి గ్రామ పురోహితులు భాస్కరభట్ల చంద్రశేఖర్‌శర్మ పర్య వేక్షణలో 16 మంది రుత్విక్కులతో కలిసి కన్యా పాశుపత సహిత మహారుద్రాభిషేకం, శ్రీసుబ్రహ్మణ్య సహిత రుద్ర హోమం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస శర్మ, చంద్రశేఖర్ శర్మలు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ విఘ్నేశ్వరపూజ, పుణ్యాహావచనం, పరిషత్తు, మండప పూజలు, వేద స్వస్తి పలు పూజలతో ప్రారంభించి లోక కళ్యాణార్ధం నమక చమక పారాయణ, కన్య పావుపత సహిత మహారుద్రాభిషేకం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం శ్రీసుబ్రహ్మణ్య సహిత రుద్ర హోమం, సకల దేవత హోమం కార్యక్రమం నిర్వహించారు. కన్యాపాశుపత మహారుద్రాభిషేక తదితర కార్యక్రమ తీర్ధప్రసాదాలు భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# డిఆర్‌ఎం దృష్టికి డీజీపురం రైల్వేస్టేషన్ సమస్యలు

సంతబొమ్మాళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



దండుగోపాలపురం రైల్వేస్టేషన్ సమస్యలను విశాఖ డివిజనల్ రైల్వే మేనేజర్ దృష్టికి ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు మంగళవారం తీసుకు వెళ్లారు. ఇటీవల దండుగోపాలపురం రైల్వేస్టేషన్ పేరుకుపోయిన సమస్యలు పలు పాసింజర్లు తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సంతబొమ్మాళి మండలంకు కొంత మంది యువకులు ఎంపికి కోరిన మేరకు ఆయన డిఆర్‌ఎం దృష్టిలో పెట్టి చర్చించారు. దీనిపై డిఆర్‌ఎం సానుకూలంగా స్పందించి త్వరలోనే దండుగోపాలపురం స్టేషన్ మరమ్మతులు చేపడతామని ఎంపికి హామీ ఇచ్చారన్నారు. అలాగే గత కరోనా కాలంలో ఆగిపోయిన పలాస విశాఖపట్నం పాసింజర్లును తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం గ్రామానికి చెందిన బెండి అరుణ్‌కుమార్ ఈ స్టేషన్ దుస్థితికి సంబంధించిన చిత్రాలను ఎంపీ ఆధ్వర్యంలో డిఆర్‌ఎంకి చూపించి వివరించారు.

# పక్కదారి పడుతున్న పేదల బియ్యం

కోటబొమ్మాళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు పంపిణీ చేస్తున్న బియ్యం పక్కదారి పడుతున్నాయి. మండలంలో అక్రమ రేషన్ దందా పెద్ద ఎత్తున కొనసాగుతుంది. మండలానికి చెందిన కొందరు వ్యాపారులు రేషన్ అక్రమ వ్యాపారం చేస్తూ లక్షలాది రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నారు. ఈ అక్రమ కొనుగోలు రాత్రి వేళలో నిర్వహిస్తూ గుట్టుచప్పుడు లేకుండా కొనుగోలు చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. గ్రామాల్లో కిలో బియ్యం 12 రూపాయల నుంచి 14 రూపాయల వరకు కొనుగోలు చేసి సేకరించిన బియ్యం టన్నుల కొద్ది మండల కేంద్రంలోని ధాన్యపు మిల్లులకు తరలించి 18 రూపాయల నుంచి 20 రూపాయల వరకు వారికి విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యం పంపిణీ చేస్తుంటే వాటిని వినియోగించకుండా అక్రమ వ్యాపారులకు విక్రయాలు చేస్తున్నారు. సారవకోట మండలంలోని పలు గ్రామాల నుంచి అక్రమ వ్యాపారులు బియ్యం కొనుగోలు చేసి కోటబొమ్మాళి ధాన్యపు మిల్లుల యజమానులకు విక్రయిస్తున్నారు. ఈ బియ్యాన్ని రైస్ మిల్లర్లు ఫాలిష్ చేసి సన్నబియ్యంగా తయారు చేసి ఆకర్షణీయమైన సంచుల్లో నింపి మార్కెట్‌లో ఇష్టమొచ్చిన ధరకు అమ్మకాలు చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కోటబొమ్మాళి గ్రామానికి చెందిన బట్టల వ్యాపారి కొంత మంది పనివారిని పెట్టుకుని గ్రామాల్లోకి పంపించి పేదల వద్ద నుంచి కొనుగోలు చేయించి వారి ద్వారా సేకరించిన టన్నుల కొద్ది బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు, దేశాలకు సైతం అక్రమ సరఫరా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా గుట్టుచప్పుడుకాకుండా తరలిపోతున్న బియ్యం అక్రమ రవాణా సంబంధిత అధికారులు దృష్టిపెట్టి కఠిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు పాలిన ధనం ఎంపిక



సంతబొమ్మాళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం గొదలాంలోని శ్రీవీరాంజనేయ వ్యాయామ మండలిలో శిక్షణ పొందుతున్న గ్రామానికి చెందిన పాలిన ధనం జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైంది. ప్రతిష్టాత్మక జూనియర్ జాతీయ ఖేలో ఇండియా రేటింగ్ వెయిట్ లిఫ్టింగ్ టోర్నమెంట్‌కి ఎంపికైందని శిక్షకుడు, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పిలక ధనుంజయకుమార్ తెలిపారు. రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రటరీ బడేటి వెంకటరామయ్య నుంచి ఉత్తర్వులు అందాయని అన్నారు. ఈనెల 26 నుంచి ఏడు రోజుల పాటు ఉత్తరప్రదేశ్‌లోని మోడీనగర్‌లో జాతీయ ఖేలో ఇండియా రేటింగ్ పోటీలు జరుగుతాయని అన్నారు. జూన్‌లో అస్సాం రాష్ట్రం గౌహతిలో జరిగే సబ్ జూనియర్ ఖేలో ఇండియా పోటీలకు కూడా ధనం ఎంపికైందని అన్నారు. ఈ పోటీలు జరుగుతాయని అన్నారు. గొదలాం గ్రామానికి చెందిన ధనం ప్రస్తుతం టెక్కలిలోని బిఎస్ అండ్‌జెఆర్ కళాశాలలో సెకండ్ ఇయర్ బిఎ చదువుతుంది. ఈమె ఎంపిక పట్ల జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రటరీ కె.శ్రీనివాసరావు, సీనియర్ వెయిట్ లిఫ్టర్స్ పిలక రమేష్‌బాబు, అడ్డ వాసునాయుడు, తల్లిదండ్రులు సిమ్మమ్మ, దండాసి, గ్రామపెద్దలు, క్రీడాకారులు అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి

ఆమదాలవలస, అక్టోబర్ 18 ప్రభాతవార్త





రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో హోంగార్డు మృతి చెందారు. మంగళవారం శ్రీకాకుళం జిల్లా ఆదివారంపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్‌పై నుంచి ఆర్టీసీ బస్సు వెళ్లిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ప్రమాదంలో సనపల రామారావు అనే హోంగార్డు అక్కడికక్కడే మృతి చెందారు. సనపల రామారావు ఆమదాలవలస పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఆమదాలవలస నుంచి విధులు నిర్వహిస్తూ వెళ్లిన సమయంలో ప్రమాదం చోటు చేసుకుంది. మృతుడు లక్ష్మీనర్సుపేట మండలానికి చెందిన చింతల బడవంజ గ్రామానికి చెందిన వ్యక్తి. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ సంఘటనపై భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ప్రమాదంలో హోంగార్డు మృతి చెందడంతో అటు పోలీసులు, ఇటు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# గొట్టిపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు



కొత్తూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

కొత్తూరు మండలం హిరమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గొట్టిపల్లి జిటిడబ్ల్యుఎ హెచ్‌ఎస్‌పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రముఖ ఆప్తాలమిక్ వైద్యాధికారి ఇప్పిలి జానకిరామయ్య ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కంటి పరీక్షల్లో 113 మందికి తనిఖీలు చేయగా ఒక విద్యార్థికి మాత్రమే దృష్టి లోపం ఉన్నట్లు తేలింది. ఆ విద్యార్థికి జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా ఉచితంగా కళ్లాద్దాలు పంపిణీ చేస్తామని జానకిరామయ్య అన్నారు. విటమిన్ ఎ లోపం ఉన్నట్లు ఆరుగురు విద్యార్థులను గుర్తించినట్లు మరో పది మందికి సాధారణ కంటి జబ్బులు ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిటిడబ్ల్యుఎహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు పి.చంద్రకుమార్, పీఈటీ జి.వెంకటరావు, ఎఎన్‌ఎం నిర్మల, ఆశా కార్యకర్త పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# మున్నాళ్ల ముచ్చటగా అలికాం-బత్తిలి రోడ్డు

ఆమదాలవలస, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మండలంలో అలికాం-బత్తిలి రోడ్డు అధ్వాన్నంగా తయారైంది. ఏవి రహదారి మునగవలస జంక్షన్ వద్ద, దన్నపేట జంక్షన్ వద్ద, శ్రీహరిపురం జంక్షన్ వద్ద, జొన్నవలస జంక్షన్‌లో గోతలమయంగా మారడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏబి రోడ్డు రహదారి నిర్మాణ పనులు గడచిన ఆరు నెలల కాలంలోనే జరిగింది. రోడ్డు మొత్తం గోతలమయంగా మారడంతో ప్రయాణీకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అలికాం నుంచి సరుబుజ్జిలి జంక్షన్ వరకు 20కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ఈ రహదారి మున్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోయింది తప్ప ఎటువంటి ప్రయోజనం లేదని ప్రయాణీకులు వాపోతున్నారు. రోడ్డు నిర్మించిన తర్వాత ఎటువంటి గోతులు ఏర్పడినా కాల పరిమితి ముగిసే వరకుసంబంధిత కాంట్రాక్టర్ గోతులను పూడ్చి వేయాలి. పెద్దపెద్ద గోతులు ఏర్పడినా కాంట్రాక్టర్ ఈ గోతులకు మరమ్మతులు చేయకపోవడం వలన రాత్రి వేళల్లో వాహనదారులు పలు ప్రమాదాలకు గురవుతున్నారు. వీటిని పర్యవేక్షించాల్సిన ఆర్అండ్‌బి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఆర్అండ్‌బి అధికారులు స్పందించి ఎబి రహదారిపై గోతులకు తక్షణమే మరమ్మతులు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

జలుమూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మండలంలోని పాగోడు గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు నిర్వహించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి తారతమ్య బేధాలు లేకుండా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు వల్ల ఎంత మొత్తం లబ్ధి పొందారన్న వివరాలతో కూడిన కార్డులను ఇంటింటికి వెళ్లి అందజేశారు. రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనించాలంటే ప్రజలంతా సిఎం జగన్‌కు బాసటగా నిలవాలని ఆయన కోరారు. మూడేళ్ల పాలనలో జరిగిన లబ్ధిని వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని ఆయా శాఖాధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వాన గోపి, పోలాకి, జలుమూరు జెడ్పీటిసిలు ధర్మాన కృష్ణచైతన్య, మెండ విజయశాంతి, వైస్ ఎంపిపి తంగి మురళీకృష్ణ, ప్రత్యేక సలహాదారు పైడి విఠల్‌రావు, ఎంపిటిసి చందనబాబు, అల్లాడ, చల్లవానిపేట పిఎసిఎస్ అధ్యక్షులు ముసలినాయుడు, రాజప్పలనాయుడు, వైసిపి మండల కన్వీనర్ శ్యామలరావు, ఎంపిటిసి ప్రతినిధులు విజయభారతి, కృష్ణారావు, సర్పంచ్‌లు నేతాజీ, శిమ్మనాగేశ్వరరావు, బుద్దాల శ్రీనివాసరావు, బి.ప్రసాదరావు, సర్పంచ్ ప్రతినిధులు దుంగ ప్రసాదరావు, కనుసు సీతారాం, బలగ అర్జున్, భాను తిరుపతిరావు, ప్రముఖ న్యాయవాది, వైసిపి సీనియర్ నాయకులు తండ్యాల జగన్నాధం, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు దామ మన్మధరావు, ఎంపిడిఓ రవికుమార్, ఎఓ సురేష్, ఆర్‌డబ్ల్యు జెఇ చైతన్య, గృహనిర్మాణ జెఇ ప్రసాదరావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# హార్టీకల్చర్ అసిస్టెంట్ మృతికి కొత్తూరు సచివాలయ సిబ్బంది సంతాపం

కొత్తూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త



ఇటీవల దవళేశ్వరంలోని రంగంపేట మండలం దొంతుమూరులో హార్టీకల్చర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సుభాష్ చంద్రవర్మ పని ఒత్తిడి తట్టుకోలేక మృతి చెందిన ఘటన రాష్ట్రంలో సంచలనాలకు దారి తీసిన విషయం పాఠకులకు తెల్సిన విషయమే. ఈమేరకు శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలానికి చెందిన సచివాలయ సిబ్బంది సుభాష్ చంద్రవర్మ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మృతునికి సంతాపంగా మంగళవారం సాయంత్రం 5 గంటలకు మండల కేంద్రమైన కొత్తూరు నాలుగు రోడ్ల కూడలిలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఉద్యోగులంతా కలిసి మానవహారం చేపడుతూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సచివాలయ ఉద్యోగులు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. నినాదాలు చేసి సుభాష్ చంద్రవర్మ ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం నినాదాలు చేస్తూ సుభాష్ చంద్రవర్మ ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని కోరారు. కార్యక్రమంలో మండలంలోని సచివాలయ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతికి మహిళలు విశేష ఆదరణ

కొత్తూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. సోమవారం మండలానికి చెందిన రాయల పంచాయతీలో అలాగే పొన్నుటూరు పంచాయతీకి చెందిన కొత్త పొన్నుటూరు బంకిగూడ తదితర గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆమె విస్తృతంగా పర్యటించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ వాలంటీర్లతో కలిసి ఇంటింటా తిరుగుతూ గడచిన మూడున్నర సంవత్సరాల కాలంలో వైకాపా ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి లబ్ధిదారులకు వివరించడంతో పాటుగా వారిని అడిగి తెలుసుకున్నారు. అర్హులుగా ఉంటూ ఎవరికైనా పథకాలు అందకపోతే తక్షణమే గ్రామ సచివాలయాన్ని సంప్రదించాలని ఆమె సూచించారు. వీటితోపాటు ప్రభుత్వ పథకాల అమలు తీరు గురించి పలువురి అభిప్రాయాన్ని నేరుగా అడిగి తెలుసుకున్నారు.



# ముందుంది ముసళ్ల పండుగ

వీరఘట్టం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

జనవాణిని జరగకుండా విశాఖపట్నంలో పవన్ కళ్యాణ్‌ను అడ్డుకున్నామని సంబర పడిపోతున్న వైకాపా నాయకులు సంబరపడొద్దనీ, ముందుండి ముసళ్ల పండగ అని జనసేన నాయకులు మత్స పుండరీకం అన్నారు. మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో జనసేన పార్టీని అనచాలని జగన్ చూస్తున్నారని పవన్ కళ్యాణ్ పేరు వింటేనే జగన్ గుండెల్లో దడ పుడుతుందని అన్నారు. అరెస్టులతో రాష్ట్రంలో జనసేన పార్టీ బలాన్ని బలగాన్ని బలోపేతాన్ని ఆపలేరని అన్నారు. కొద్ది రోజుల్లో పవన్ కళ్యాణ్ ఉత్తరాంధ్రలో పర్యటన ఉంటుందని అన్నారు.

# ఎమ్మెల్యే కళావతి కుటుంబాన్ని పరామర్శించిన మామిడి శ్రీకాంత్

వీరఘట్టం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి తల్లి విశ్వాసరాయి శాంతకుమారి దొరమాసి ఇటీవల స్వర్గస్తులయ్యారన్న సమాచారాన్ని తెలుసుకుని మంగళవారం తూర్పు కాపు కార్పోరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ కళావతి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా శాంతకుమారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈయనతో పాటు సర్పంచ్ మిడవాన కళ్యాణి, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# పారిశుద్ధ్యం మెరుగుకు అధిక ప్రాధాన్యతనివ్వండి



వీరఘట్టం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు పడేందుకు అధిక ప్రాధాన్యతనిచ్చి చెత్త లేని గ్రామాలుగా తీర్చి దిద్దాలని జిల్లా పంచాయతీ అధికారి సత్యన్నారాయణ ఆదేశించారు. మంగళవారం మండలంలోని సంతనర్సిపురం, దశుమంతపురం గ్రామాల సచివాలయాలు చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాలను తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు. పల్లెలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే చెత్త లేని గ్రామాలుగా రూపు దిద్దుకోవాలని ఇందుకు చెత్త సంపద కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా ఎంత మేరకు ఎంత వరకు తయారు చేశారు. ఎంత విక్రయించారు, ఇంకెంత స్టాకు ఉందని ఆయన కార్యదర్శులను ప్రశ్నించారు. త్వరలో 15వ ఆర్థిక సంఘ నిధులు వస్తాయని, వాటిని గ్రీన్ అంబాసిడార్స్‌కు జీతాలు, విద్యుత్ బకాయిలు వాటిలో చెల్లించాలని అన్నారు. అనంతరం సచివాలయాల రికార్డులను, హాజరు పట్టీని పరిశీలించి సచివాలయ సిబ్బందికి పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈయనతో పాటు ఎంపిడిఓ ఎ.ప్రభాకరరావు పంచాయతీ కార్యదర్శులు రూపావతి, సునీల్‌కుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ

మందస, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మందస మండలం కుంటికోట గ్రామంలో వైఎస్సార్ గిరిజన మహిళా శిక్షణ కేంద్రంలో మహిళల కొరకు ఉచిత టైలరింగ్ శిక్షణలో చివరి రోజు మండల జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, ఎంపీపీ డొక్కర దానయ్య, కుంటికోట పంచాయతీ సర్పంచ్ మకరజోల పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. జెడ్పీటీసీ చంద్రమ్మ మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వం మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం ముందంజలో ఉందని అన్నారు. అదే విధంగా ఎంపీపీ డొక్కర దానయ్య మాట్లాడుతూ మహిళా ఉపాధి కొరకు ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని అన్నారు.

# నౌపడలో 400 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు



సంతబొమ్మాళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ అందత్వ దృష్టిలోపం నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు కంటి పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిహెచ్ కోదండరావు మాట్లాడుతూ విద్యార్థులంతా తప్పనిసరిగా కంటి పరీక్ష చేసుకోవాలని అన్నారు. కంటి పరీక్షలు చేయడం వలన కంటిలో లోపం ఉన్నట్లయితే ముందుగా గుర్తించడం వల్ల శాశ్వత అంధత్వానికి గురి కాకుండా ఉంటారని తెలిపారు. ఈ శిబిరంలో ఆప్తాల్మిక్ అధికారి ఎం.ఆర్.కె.దాస్ 400 విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం వున్న 48 మంది విద్యార్థులను గుర్తించి 43 మందికి ఉచిత కళ్లాద్దాలకు సిఫార్సు చేశారు. ఐదుగురు విద్యార్థులను ప్రత్యేక కంటి పరీక్షలకు జిల్లా ఆసుపత్రి టెక్కలికి రిఫర్ చేశారు. విద్యార్థులకు కంటి ఆరోగ్యం, సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.దాశరధి ఆరోగ్య విస్తరణాధికారి ఎం.వి.గోవిందరావు, ఎంపిహెచ్ఎస్ (యం) ఎస్ మోహనరావు, ఆరోగ్య కార్యకర్త ఎం.లక్ష్మికాంతం, ఆశా కార్యకర్తలు డి.ధనలక్ష్మి, జి.విజయలక్ష్మి, ఎన్.లక్ష్మిదేవి, పి.పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల వైద్యాధికారిగా నాగేంద్రప్రసాద్

సంతకవిటి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా నాగేంద్రప్రసాద్‌ను నియమించారు. గత ఆరు నెలలుగా ఇక్కడ వైద్యాధికారి లేరు. ఇక్కడ గతంలో వైద్యాధికారిగా పని చేసిన గట్టి భార్గవి డిప్యూటేషన్ రద్దు కావడంతో ఆమె రేగిడి మండలం బూరాడ పిహెచ్‌సి వెళ్లిపోయారు. అప్పటినుంచి ఇంత వరకు వైద్యాధికారిణి నియమించలేదు. ఎట్టకేలకు నాగేంద్రప్రసాద్‌ను వైద్య ఆరోగ్యశాఖ నియమించడంతో ఆయన మంగళవారం విధుల్లో చేరారు. డిడిఓగా గట్టి భార్గవి కొనసాగుతారని ఆ శాఖాధికారులు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



# నేడు మండల సర్వసభ్య సమావేశం

వంగర, అక్టోబర్ 18 ప్రభాతవార్త

ఈ నెల 19వ తేదీ ఉదయం 11 గంటలకు స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపిపి ఉత్తరవిల్లి సురేష్‌ముఖర్జీ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ బిహెచ్ శంకరరావు సోమవారం తెలిపారు. ఈ సాధారణ సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులంతా మండలానికి సంబంధించిన సమాచారంతో హాజరు కావాలని కోరారు. మండలంలోని మండల స్థాయి రాజకీయ నాయకులతో పాటు ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు హాజరవ్వాలని తెలిపారు.

## ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

శృంగవరపుకోట, అక్టోబర్ 18 ప్రభాతవార్త



ఫ్రెండ్స్ బాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులు ప్రకాశం జిల్లా ఒంగోలులో ఈ నెల 20వ తేదీన నుంచి 23వతేదీ వరకు జరగబోవు అండర్-11 సంవత్సరాలు రాష్ట్రస్థాయి బాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు మోపాడ జాన్సన్ పాలవలస రమ్య మొహమ్మద్ నిషాద్ పాతిమా వీరిని శాసనమండలి సభ్యులు, ఫ్రెండ్స్ బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుకూరి రఘురాజు అబినందిస్తూ రాష్ట్ర జాతీయ పోటీలలో విజయం సాదించి పతకాలతో జిల్లాకు రావాలని ఆకాంక్షించారు. వీరు విజయనగరం డిఎస్ఎ ఇండోర్‌స్టేడియంలో జిల్లా బాడ్మంటన్ అసోసియేషన్ వారు నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలలో సింగిల్స్, డబుల్స్‌లో ప్రధమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయిపోటీలకు ఎంపికయ్యారని కోచ్ శ్రీరాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు ఎం.డి. అస్లాం, కె.సురేష్, పి.గణేష్‌లు అబినందించారు.

## వైకాపా నేత తల్లి మృతికి ఎంపి, జడ్పీచైర్మన్ సంతాపం

గరివిడి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



స్థానిక వైకాపా నాయకుడు బొంపల్లి వెంకటరావు తల్లి మృతికి విజయనగరం ఎంపి బెల్లాన చంద్రశేఖర్ సంతాపం వ్యక్తం చేవారు. ఆమె కుటుంబానికి పరామర్శించిన తన ప్రగాడ సానుభూతిని తెలిపారు. అలాగే జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు ఇతర వైకాపా నాయకులు ఉపాధ్యాయులు, పురప్రముఖులు దేశం పార్టీయులు వెంకటరావుని పరామర్శించి, వెంకటరావు తల్లి పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించారు. కొండపాలెం-4 ప్రాదేశిక సభ్యురాలు బొంపల్లి పద్మావతి అత్త, వైకాపా నేత వెంకటరావు మాతృమూర్తి నూకమ్మ సోమవారం మృతి చెందారు. ఆమె అంత్యక్రియలు మంగళవారం జరిగాయి.

## డిమాండ్లు ప్రభుత్వం నెరవేర్చేవరకు నిరసన తెలుపుతాం

బొబ్బిలి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



ఏపి పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ ఆసోసియేషన్ ఆద్వర్యంలో బొబ్బిలి సబ్‌డివిన్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన సమయంలో నిరసన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ జనరల్ సెక్రటరీ సిహెచ్ అప్పారావు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులపై జరుగుతున్న విజిలెన్సె అధికారులు ధాడులు ఆపాలని అన్నారు. ఖాళీగా ఉన్న ఎఇ పోస్టులు భర్తీచేయాలని అన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లుకు జీతాలు సకాలంలో చెల్లించాలని కోరారు.పూర్తిచేసిన పనులకు బిల్లు సకాలంలో చెల్లించాలని అన్నారు. సిమెంటు సకాలంలో పంపిణీ చేయాలని అని డిమాండ్ చేసారు. ఆసోసియేషన్ మెంబర్ ఏ రాజశేఖర్ రుక్మాంగద నాయుడు, జయశ్రీ. శ్రీనివాసనాయుడు. పద్మావతి,సిబ్బంది పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రలో పాల్గొన్న ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి

కొత్తవలస, అక్టోబర్ 18 ప్రభాతవార్త



బారత్‌జోడోయాత్ర పేరుతో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు రాహుల్‌గాంధీ చేపట్టిన పాదయాత్ర కర్ణాటక నుంచి ఆంధ్ర ప్రదేశ్, కర్నూల్ జిల్లా ఆలూరుకు చేరుకుంది. ఈ సందర్బంగా భారత జాతీయ విద్యాసం ఘం ఆద్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర కార్యదర్శి కె.సన్యాసి పాత్రుడు ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన ఎన్.ఎస్.యు.ఐ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్బంగా పాత్రుడు మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 21 తేదీ వరకు జరిగే మహా పాదయాత్ర కొనసాగుతుందని కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సత్యవరపు యుగందర్, తరణ్, సుబ్బారావు, దిలీప్, మధు తదితరులు పాల్గొన్నారు.

## నూతన భవనాలు ప్రారంభం

రామభద్రపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠ శాల అదనపు భవన నిర్మా ణాన్ని మంగళవారం ఎమ్మె ల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పరిశీలిం చారు. అనంతరం శంబంగి ఉపాధ్యాయులతో మాట్లా దుతూ ఈ నెల 22న రాష్ట్రవిద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ చేతులు మీదుగా ప్రారంభిస్తారన్నారు.ప్రారంభో త్సవానికి అన్ని ఏర్పాట్లు సక్రమంగా జరిగేటట్లు చూడాలని స్థానికులకు తెలిపారు. ఉపాధ్యాయులను అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలాద్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు, వైఎస్సార్ పార్టీ మండల నాయకులు, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు వెంట ఉన్నారు.

## ఫిజియో థెరపీ శిబిరాన్ని పరిశీలించిన ఎంపిడిఒ

బాడంగి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల దివ్యాంగుల భవితలో ప్రతీ మంగళవారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరిపీ శిబిరం జరుగు తున్న విదానాన్ని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచ నలు చేశారు. బాడంగి మండ లంలో ఉన్న 18 ఏళ్ల వయ స్సులోపు గల దివ్యాంగులు, ఫిజియోథెరిపీ అవసరం గలవారు ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని ఫిజియోథెరిపిస్ట్ చేయించిన వ్యాయామాలు ఇంటి వద్ద కూడా క్రమం తప్పకుండా చేస్తే మంచి ఫలితాలు వస్తాయని ఎక్కువమంది క్యాంపునకు హాజరయ్యేలా అవగాహన కల్పించాలని నిర్వాహకులకు తెలిపారు. అనంతరం దివ్యాంగుల వనరుల కేంద్రానికి సరైన వసుతులు లేవని తెలుసుకుని ఎంపిడిఒ ఒక ఫ్యాన్, రెండు ట్యూబ్‌లైట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు, ఫిజియోతెరిపిస్ట్ డాక్టర్ యామిని, ఇఒపిఆర్డి ప్రసాద్ పాల్గొన్నారు.

## గుడివాడలో టిడిపి బాదుడే బాదుడు

గజపతినగరం, అక్టోబరు 18 ప్రభాతవార్త



నిత్యావసర వస్తువుల ధరల నియ ంత్రణలో వైసిపి ప్రభుత్వం విఫలమయిందని మాజీ ఎంఎల్ఎ డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు ఆరోపించారు. మండలంలోని గుడివాడ గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో మంగళ వారం బాదుడే – బాదుడు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా ప్రజలతో మాట్లాడి వారి కష్టాలను తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ పాలనలో లోపాలను వారికి వివరించారు. ఈసందర్భంగా డాక్టర్ అప్పలనాయుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పాట యిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటుతో వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పివివి గోపాలరాజు, పార్లమెంటు అధికార ప్రతినిధి బండారు బాలాజీ, మండల పార్టీ అధ్యక్షుడు అట్టాడ లక్ష్మునాయుడు,పెద్దింటి మోహన్, గుంట్రోతు గోవింద, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి డాకి నారాయణప్పుడు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ఎస్పీ సత్యనారాయణకు స్థానచలనం

### డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయమని ఆదేశాలు

విజయనగరం (ప్రభాతవార్త)

జిల్లా అదనపు ఎస్పీ పి.సత్యనారాయణను అమరావతిలోని డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలంటూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఆయనను సత్వరమే బాధ్యతల నుంచి రిలీవ్ చేయాలని ఆదేశాల్లో పేర్కొనడం విశేషం. ప్రస్తుతం పోలీసు వర్గాల్లో ఇదే విషయం చర్చనీయాంశంగా మారింది. సత్యనారాయణ పనితీరుపై ముందు నుంచి పలు విమర్శలు వస్తూ వచ్చాయి. అదనపు ఎస్పీగా పాలనాపరమైన బాధ్యతలను నిర్వహించే సత్యనారాయణ జిల్లా విభజన సమయంలో సరైన రీతిలో స్పందించలేదన్న విమర్శ ఉంది. కారణం ఏమైనప్పటికీ ఉన్నఫళంగా ఆయనను రిలీవ్ చేస్తూ, డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు వెలువడడం గమనార్హం. కాగా దిశ పోలీసు స్టేషన్‌కు సంబంధించి డిఎస్పీ టి.త్రినాధరావును కూడా విశాఖలోని డీఐజీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అయితే అధికారికంగా ఇంకా ఎలాంటి సమాచారం అందలేదు. ఇదిలా ఉండగా గతంలో జిల్లా పోలీసు శాఖలో ఉన్నతాధికారిగా పనిచేసిన ఒక అధికారి మళ్లీ జిల్లాకు వచ్చే ప్రక్రియలో భాగంగా ఈ తంతు జరుగుతోందన్న ప్రచారం పోలీసు వర్గాల్లో జోరుగా సాగుతోంది.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

కురుపాం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను వైఎస్సార్ ప్రభుత్వం అందిస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి అన్నారు. మంగళవారం కురుపాం మండల కిచ్చాడ గ్రామంలో గడపగడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేయడంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. పథకాలు అమలులో వైఎస్సార్ ప్రభుత్వానికే ఘనత దక్కిందన్నారు. అర్హతే ప్రామాణికంగా తీసుకుని ప్రతీ ఒక్కరికీ పథకాన్ని అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఉప అద్యక్షులు మరిచర్ల బాపూజీనాయుడు, రాష్ట్ర అయ్యారకల సంఘం డైరెక్టర్ విజయ్, గ్రామ సర్పంచ్ గవర లక్ష్మి, ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, మాజీ ఎంపిపి ఇందిరా కుమారి, ఉప సర్పంచ్ ఆదిల్, వైఎస్సార్ నాయకులు శెట్టి నాగేశ్వరరావు, ఎంపిటిసిలు స్వామి, బంగారునాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి వచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్

### జైలు నుంచి వచ్చిన నాయకుడు జగన్ : జనసేన నాయకులు ఆదాడ మోహనరావు

విజయనగరం (ప్రభాతవార్త)



జనవాణి కార్యక్రమం నిమిత్తం ఉత్తరాంధ్ర పర్యటనకు వచ్చిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికిన జననీరాజనం చూసి ఓర్వలేకే వైఎస్ఆర్‌సీపీ నాయకులు జనవాణి కార్యక్రమాన్ని అడ్డుకోవడం జరిగిందని జనసేన నాయకులు ఆదాడ మోహనరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ఆర్‌సీపీ నాయకులు పెట్టిన ఉత్తరాంధ్ర గర్జన విఫలమవడంతో జనసేనపైన, నాయకులపైన, జనసైనికులపైన బురదచల్లే ప్రయత్నాలు చేసి, అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. అధికర మదంతో ఐఎఎస్, ఐపిఎస్ అధికారులను పావుల్లా వాడుకొని అధికారాన్ని దుర్వినియోగపాటు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తాటాకు చప్పుళ్లకు జనసేన భయపడేది లేదని, అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మేమంతా యుద్ధానికి సిద్ధమని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ జగన్‌లా జైలు నుండి రాలేదని, ప్రజల నుండి బలమైన సిద్ధాంతాలతో వచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. అందుకే జనసేనలో ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ లేకపోయినా ప్రభుత్వాన్ని ముచ్చెమటలు పట్టిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు), పత్రి సాయికుమార్ పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ పైడితల్లి అమ్మవారి తెప్పోత్సవం

విజయనగరం (ప్రభాతవార్త)



ఉత్తరాంధ్ర ప్రజల కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి తెప్పోత్సవం మంగళవారం సాయంత్రం పెద్ద చెరువులో మంగళవాయిద్యాల నడుమ, సంప్రదాయబద్ధంగా, కన్నుల పండువగా జరిగింది. పైడిమాంబ తాను వెలసిన స్థలం పెద్ద చెరువులో హంస వాహనంలో ముమ్మారు విహరించారు. ఈ అపూర్వ దృశ్యాన్ని చూసి భక్తులు పులకించారు. నిర్ణీతముహూర్తంలో పైడితల్లి ఆలయం నుండి అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేక పల్లకిలో తిరువీధోత్సవం నిర్వహించి పెద చెరువు పడమటి భాగానికి చేర్చారు. రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన హంసవాహన పడవపై తెప్పోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, ఏపీ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, ఆర్‌డిఓ ఎం.వి.సూర్యకళ, జిల్లా మత్స్యశాఖాధికారి నిర్మలాకుమారి, దేవాదాయ శాఖ ఆర్‌జెసి ఎన్‌విఎస్‌ఎన్ మూర్తి, పైడితల్లి అమ్మవారి దేవస్థానం ఇఓ బి.హెచ్.వి.ఎస్.ఎన్.కిషోర్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, ఆలయ ప్రధాన పూజారి బంటుపల్లి వెంకటరావు, వేదపండితులు, పలువురు పాలకమండలి సభ్యులు, అధికారులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరంగా ఉత్సవాన్ని నిర్వహించారు.

## 17వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

### సంక్షేమ కార్యక్రమాలపై ఆరా తీసిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం (ప్రభాతవార్త)



నగరంలోని 17వ డివిజన్ ఆశపు వీధిలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొ న్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఇంటికి అందుతున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడడం వల్ల ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా ఉందన్నారు. సుపరిపాలన అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డికి మరోసారి అవకాశం ఇచ్చి ఆశీస్సులు అందించాలని ప్రజలను కోరారు. వైసీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఏ వీధికి వెళ్లినా, ఏ ఇంటికి వెళ్లినా ముఖ్యంగా మహిళల నుండి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. అన్ని వర్గాలకు సమ న్యాయం చేకూర్చే విధంగా పథకాలు పంపిణీ చేస్తూ వైసీపీ పార్టీ ప్రజలకు మరింత చేరువైందని అభి ప్రాయాన్ని వ్యకతం చేశారు. సహాయ కమిషనర్ ప్రసాదరావు, స్థానిక కార్పొరేటర్ ఆశపు సుజాత పాల్గొన్నారు.

## 6న ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక

గరివిడి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

ఆర్యవైశ్య వధూవుల పరిచయ వేదిక కార్యక్రమం నవంబర్ 6న విజయనగరంలో గల సుజాత కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నట్లు ఆర్యవైధ్య సంఘ జిల్లా ఉపాధ్యక్షులు వి.వి.ఎస్ఎస్.ఎన్.గుప్తా తెలిపారు. అక్టోబర్ 20వ తేదీన దరఖాస్తుల తుది గడువుని ఆయన చెప్పారు. మరిన్ని వివరాలకు 9247866246 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన కోరారు.

## 31లో ఎన్ఎస్‌పి పోర్టల్ నమోదు చేయాలి

పార్వతీపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు ఈ నెల 31తేదీ లోగా ఎస్ఎస్.పి. పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎస్.డి.వి.రమణ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్.ఎం.ఎస్.కు ఎంపికై ఇప్పటి వరకూ పోర్టల్‌లో నమోదు చేయని విద్యార్థులు 31వ తేదీలో నమోదు చేసేందుకు గడువు పెంచారని ఆయన పేర్కొన్నారు.



## మ్యాపింగ్ తప్పనిసరి

పార్వతీపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

సచివాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారీగా వైద్య సిబ్బంది మ్యాపింగ్ జరగాలని ప్యామిలీ పిజిషియన్ స్టేట్ నోడల్ ఆఫీసర్ పి.నాగేశ్వరరావు అన్నారు. ఈ నెల 21 నుంచి ప్యామిలీ పిజిషియన్ విదానం అమలులోకి రానున్న దృష్ట్యా మంగళవారం జిల్లాలో నాగేశ్వరరావు సందరి ్శంచారు. ఈ సందర్బంగా స్థానిక ఎన్జీఓ సమావేశ భవనంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బగాది జగన్నాథరావు అద్యక్షతన వైద్యాధికారులకు నిర వ్హించిన సమావేశంలో పాల్గొన్నారు. 21వతేదీ నుంచి ఫ్యామిలీ డాక్టర్ విదానం ప్రారంభమవుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో సచివాలయాల వారీగా ఎన్.ఎం.లు, సి.హెచ్.ఒలు మ్యాపింగ్‌పై సి.హెచ్.సి.ల వారీగా సమీక్షించారు. హెల్త్ వెల్నెస్ క్లినిక్‌లలో ఉండాల్సిన మందులు, పరీక్షల పరికరాలు సిద్దంగా ఉండాలని ఆదేశించారు. ఇందులో సి.హెచ్.వైద్యుడు, ఎం.ఎల్.హెచ్.పి సచివాలయ ఎ.ఎన్.ఎం ఒక బృందంగా ఉంటారని, 104 వెళ్ళే గ్రామంలో ఉదయం హెల్త్ క్లినిక్ నిర్వహించి ఒ.పి నిర్వహించి తరువాత కదలేని స్థితిలో ఉన్న రోగులను పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఎస్.కె.జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ దవళ బాస్కరరావు, జిల్లా ఇమ్యునైజేషన అదికారి టి.జగన్మోహనరావు, పార్వతీపురం, సీతంపేట, డిప్యుటీ డిఎంఅండ్‌హెచ్ఒలు దుర్గాభవాని, విజయ, పార్వతి, ఎపిడి మియాలజిస్టు అనిల్ పాల్గొన్నారు.

## వాయిదా మీరిన రుణాలపై లీగల్ చర్యలు : డిసిసిబి సిఇఓ జనార్ధన

విజయనగరం కార్పొరేషన్ (ప్రభాతవార్త)



జిల్లాలోని ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల్లో వాయిదా మీరిన రుణ బకాయి వసూళ్లపై లీగల్ చర్యలు చేపట్టాలని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.జనార్ధన తెలిపారు. ఈమేరకు సంబంధిత రుణగ్రస్తుల జాబితాలను సిద్ధం చేసుకుని లీగల్ యాక్షన్‌కు సిద్ధం కావాలని ఆయన చెప్పారు. జిల్లా కేంద్ర సహకార బా ్యంకు సమావేశ మందిరంలో లీగల్ యాక్షన్‌పై డీసీసీబీ సేల్స్ ఆఫీసర్స్, సూపర్‌వైజర్స్‌కు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీసీసీబీ బ్రాంచ్‌ల పరిధిలో సంఘాలవారీగా రుణగ్రస్తుల జాబితాలను సిద్ధం చేసి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ డిజిఎం వాసు, డీసీసీబీ నోడల్ ఆఫీసర్ జి.ఎస్.ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం వార్త 25 Glorious years

## నేడే మండలస్థాయి క్రీడా పోటీలు

గజపతినగరం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



స్థానిక ఆర్‌సిఎం క్రీడామైదానం లో ఒక రోజు మండలస్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల వ్యాయామ ఉపాధ్యా యులు సీనియర్ పిడి సి.హెచ్. సత్యనారాయణ మంగళవారం తెలిపారు. ఈ పోటీల ద్వారా ఎని మిది క్రీడాంశాలకు సంబందించిన మండలస్థాయి జట్లును ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. మండలస్థాయి జట్లు ఈ నెల 27,28 తేదీల్లో నియోజకవర్గస్థాయి పోటీల్లో తలపడనున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ పోటీలను ఎంపిపి బెల్లాన జ్ఞానదీపిక, జడ్పీటీసీ గారతవులు ప్రారంబించనున్నట్లు తెలిపారు.

## వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు గొప్ప సాంప్రదాయం

### నగర పంచాయతీ వైస్ చైర్మన్ రామారావు

నెల్లిమర్ల, అక్టోబరు 18 ప్రభాతవార్త



మరణించిన వ్యక్తుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలు నిర్వహించడం, ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప సాంప్రదాయ మని నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటకు చెందిన స్వర్గ్గీయ మద్దిల రాము 7వ వర్ధంతి వేడుకలు ఆ గ్రామంలో మంగళవారం జరిగాయి.ఈ సందర్భంగా రామారావుతో పాటు గ్రామ పెద్దలు, కుటుంబీకులు, పలువురు ఉపాధ్యాయులు రాము చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ రామారావు మాట్లాడుతూ మరణించి వ్యక్తుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించి వారిని గుర్తు చేసుకోవడం వల్ల ఆత్మకు శాంతి కలుగుతుందని అన్నారు.రాము వర్ధంతిని పురస్కరించుకుని గ్రామంలో గతంలోనే ఆయన సోదరుడు మద్దిల సన్యాసిరావు ఆధ్వర్యంలో మహా త్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటుచేయడం మంచి కార్యక్రమమని అన్నారు. రాము వర్ధంతిని పురస్క రించుకుని గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు కొత్తల శంకరరావును ఘనంగా సత్కరించారు. గరివిడి మండలం కుమరాం పాలవలస ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న శంకరరావు ఉత్తమ బోధన చేయడం తో పాటు ఇప్పటికి 46 సార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేయడాన్ని ప్రశంసిస్తూ వైస్ చైర్మన్‌రామారావు, ఎఎంసి డైరెక్టర్ పోలుబోతు నారాయణమూర్తి,రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దిల సన్యాసిరావుతో పాటు మద్దిల వాసు, పోలుబోతు నారాయణమూర్తి ,వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్ము నారా యణమూర్తి,నల్లి బంగారు చంద్రశేఖర్, గరివిడి మండల విద్యాశాఖాధికారి పోలుబోతు రామారావు, సిపిఐ నెల్లిమర్ల నియోజక వర్గ నాయకుడు తాలాడ సన్నిబాబు, సామాజిక సేవకుడు సుద్దాపు శంకర రావు, ఉపాధ్యాయులు తాలాడ మహేష్, కడలి సత్యసాయిగణేష్, సుంకర మోహనరావు, మద్దిల సత్య నారాయణ,ఆరిపాక బాబూ విశ్వేశ్వరరావు , మద్దిల సూరిబాబు, ఉన్నత పాఠశాల పిఎంసి చైర్మన్ కాళ్ల విజయ్‌కుమార్, విజయదుర్గ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మద్దిల కృష్ణారావు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవాలు కాదు ముఖ్యం

పాచిపెంట, అక్టోబర్ 18 ప్రభాతవార్త



ప్రజలకి అవసరమైన పనులు మంజూరు చేసే వారి అవసరాలు తీర్చడమే ప్రభుత్వ ధ్యేయమని ప్రారంభోత్సవాలు ము ఖ్యం కాదని డిప్యుటీ సిఎం రాష్ట్ర గిరిజనశాఖ మాత్యులు పీడిక రాజన్న దొర అన్నారు. మండలం లో మారుమూల ఏజెన్సీ సమీపంలో గల రాయిగుడి వలస గ్రామంలో మన ప్రభుత్వం గడపగడప కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందినవి లేనివి ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు విలేకర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అదికారంలో వచ్చినప్పటి నుంచి ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలు గురించి ఇంటింటికి వెళ్ళి వివరించారు. పార్టీలతో సంబందం లేకుండా పార్టీలు కతీతంగా గడప గడపకు వెళ్ళి ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటూ వారి అవసరాలు తీర్చడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. దేశంలో ఏ సిఎం చేయని విధంగా జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాలను కలుపుకుంటూ వారికి అవసరమైన సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజల సంక్షేమమే ముఖ ్యం తప్ప తమ స్వార్థానికి వినియోగించుకోవడం తప్పు అన్నారు. దేశం పార్టీ వారు వైఎస్సార్ ప్రభుత ్వం చేసిన అభివృద్ధిని చూడలేక పోవడం విమర్శలు చేయడం సమంజసం కాదని ఆయన సున్నితంగా తిప్పికొట్టారు. నేను ఎమ్మెల్యేగా పలు మార్లు ఎన్నికైనప ్పటికీ వైఎస్సార్ ప్రభుత్వం అధికారం లేనప్పటికీ అప్పట్లో దేశం పార్టీ అదికారం ఉన్నప్పుడు నేను ఎప్పుడూ దేశం పార్టీ వారు చేసిన పనికి అభివృద్ధికి కించపరచ లేదన్నారు. అలాగే మండలంలో తాడూరు, రాయిగుడ్డివలస పంచాయతీలలో ఈ కార్యక్రమం నిర్వహిం చారు. ఎంపిడిఓ లక్ష్మీకాంతం, మండల ఉపాద్యక్షులు రవీంద్ర, ఎంపిపి ప్రతినిధి వీర నాయుడు, మాజీ మండల ఉపాధ్యక్షులు టి.గౌరీశ్వరరావు, కొటికిపెంట సర్పంచ్ ఇజ్రాడ అప్పల నాయుడు, పాచిపెంట ఎంపిటిసి సభ్యులు దండి ఏడుకొండలు పలువురు గిరిజన ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేయండి.. వికేంద్రీకరణ కాదు

### బాదుడే బాదుడులో మాజీ కేంద్రమంత్రి అశోక్

విజయనగరం (ప్రభాతవార్త)



ప్రజల దృష్టిని మరల్చేందుకే వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పల్లవిని అందుకుందని మాజీ కేంద్ర మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు పి.అశోక్ గజపతిరాజు ధ్వజమెత్తారు. మంగళవారం నగరంలోని 22వ డివిజన్‌లో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్‌లోని పలువురు ప్రజలను ఆయన కలుసుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. పదే పదే వికేంద్రీకరణ మంత్రం జపిస్తున్న వైసీపీ ప్రభుత్వం, నాయకులు చేతల్లో ఎక్కడా చేసింది లేదన్నారు. నిధులు, అధికారాల్లో వికేంద్రీకరణ కనిపించలేదన్నారు. ఇదంతా ప్రజల దృష్టిని దారిమళ్లించేందుకు వైసీపీ ప్రభుత్వం ఆడుతున్న డ్రామా అని ప్రజలు గ్రహించాలన్నారు. మహనీయులను భావితరాలు గుర్తించుకునేందుకు పేర్లు పెడుతుంటారని అంతేకానీ భూమి ఇచ్చేవారి పేరు పెడతారా అని ప్రశ్నించారు. చాలా వాటికి మహనీయుల పేర్లు పెడతారని అయితే ఆ పేర్లు పెట్టిన వాటికి వారు స్థలం ఇచ్చినట్లా అని అన్నారు. పేర్లు మార్చే సంస్కృతి సరైనది కాదన్నారు. వికేంద్రీకరణ అంటే తలను మూడు ముక్కలు చేయడమేనని స్పష్టం చేశారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, డివిజన్ నాయకులు మాజీ కౌన్సిలర్ కంది మురళీనాయుడు, మాజీ కౌన్సిలర్ పైడిరాజు, అనురాధా బేగం, భాష, మహేష్, పలువురు తెలుగు యువత నాయకులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారి ఇందిరా రమణి ఆకస్మిక మృతి

### సంతాపం తెలిపిన జిల్లా కలెక్టర్, జెడ్పీ చైర్మన్, జిల్లా అధికారులు

విజయనగరం (ప్రభాతవార్త)



జిల్లా పంచాయతీ అధికారి జి.ఇందిరా మరణి (50) మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. స్థానిక రింగ్ రోడ్డులోని నివాసంలో ఉంటున్న ఆమె ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఆకస్మాత్తుగా అనారోగ్యానికి గురి కావడంతో కుటంబ సభ్యులు తిరుమల మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి తీసుకువచ్చిన వెంటనే పరీక్షించిన వైద్యులు ఆమె మృతి చెందినట్లు ప్రకటించారు. డిపిఓ ఇందిరా రమణి మృతి చెందిన సమాచారం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ సూర్యకుమారి దిగ్భ్రాంతికి గురై ఆసుపత్రికి చేరుకున్నారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఉదయాన్నే ఆసుపత్రికి చేరుకొని ఆమె మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. అలాగే డిపిఓ ఇందిరా రమణి మృతికి పలువురు జిల్లా అధికారులు సంతాపం తెలిపారు. మధ్యాహ్నం నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ స్మశాన వాటికలో ఆమె అంత్యక్రియలు నిర్వహించారు.

## అప్పలరాజుపురంలో సచివాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం బూడి

అల్లిపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



చీడికాడ మండలం అప్పలరాజుపురం గ్రామంలోని నూతనంగా నిర్మిస్తున్న సచివాలయ భవన నిర్మాణ పనులను మంగళవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు పాల్గొని పరిశీలించారు. అవరసమైన సలహాలు సూచనలు వారికి సూచించారు.

### బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా చేసుకొని

## సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



91వ వార్డు పరిధిలోఏని బెహరా భాస్కర్‌రావు ఆద్వర్యంలో భాజీ జంక్షన్ ఎస్సీ కాలనీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం (రైల్వే ట్రాక్) దగ్గర 8.30 లక్షలు కమ్యూనిటీ హాలు రిపేర్ వర్క్స్ కు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని విశాఖ పశ్చిమ నియోజకవర్గం శంకుస్థాపన చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా చేసుకొని అనే సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ తన నియోజకవర్గం పరిధిలో ప్రతి ఇంటికి



తిరుగుతూ అందరిని సమస్యలను అడిగి తెలుసు కుంటున్నారు. ఈ కార్యక్రమంలో 92వ వార్డు అధ్యక్షులు గొర్లి అప్పలస్వామి నాయుడు, 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు నమ్మి శ్రీను, ఎస్సీ కాలనీ పరిధిలోని ఎస్సీ సంఘం నాయకులు, సీనియర్ నాయకలు కార్యకర్తలు, మహిళలు, యువత, ఆర్పీలు అనుబంధం సంఘ నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితులకు సహాయం అందించిన సంపంగి శ్రీను

అల్లిపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 25వ వార్డు సీతంపేటకు చెందిన ఆర్ పుణ్యవతి గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతుంది. వారిని ఆదుకోవాలని సదుద్దేశంతో సింహాచలం ట్రస్ట్ బోర్డు మెంబర్ సంపంగి శ్రీనివాసరావు ఆ కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయాలని సంకల్పించారు. ఈ మొత్తాన్ని 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్‌కుమార్‌రాజు చేతుల మీదుగా విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, కె చిన్న తదితరులు పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మి బ్యాంక్ అవార్డుల పంట

అల్లిపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త




కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంక్ ఫ్రంటీయర్స్ ఇన్ కో-ఆపరేటివ్ బ్యాంకు 2022 అవార్డులు లభించాయి. ఈనెల 15 నుంచి రెండు రోజుల పాటు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ సిటీలో జరిగిన 16వ వార్షిక జాతీయ కోఆపరేటివ్ బ్యాంకింగ్ సమిట్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ స అండ్ క్రెడిట్ సొసైటీస్ (నెఫ్‌కబ ) (ఎన్ఏఎఫ్‌సియుబి) ముఖ్యకార్యానిర్వాహణాధికారుల రౌండ్ టేబుల్ సమావేశాలు సందర్భంగా కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకుకు మూడు అవార్డులు లభించాయి. దీనిలో భాగంగా సీఈవో కె శ్యామ్‌కిషోర్‌కు ప్రతిష్టాత్మకమైన బెస్ట్ కోఆపరేటివ్ బ్యాంక్ అవార్డు ఐటీ విభాగాధిపతి ఎన్ శ్రీనివాస్‌కు బెస్ట్ లీడర్‌షిప్ అవార్డు హెచ్ఆర్ మేనేజర్ ఎస్ ఎం జి శ్రీనివాస్‌కు బెస్ట్ హెచ్ఆర్ ఇనోవేషన్ అవార్డులు దక్కాయి. బ్యాంకుకు ప్రతిష్టాత్మకమైన అవార్డులు లభించడం పట్లత వారు చేసిన కృషి సిబ్బంది అందించిన సేవలు, ఖాతాదారుల అభిమానమే కారణమని బ్యాంకు వ్యవస్థాపక అధ్యక్షులు పిరఘునాథరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అక్కయ్యపాలెంలోని బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో వీరు ముగ్గురుని చైర్మన్ అభినందించారు.

## ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ఐఎన్‌టియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీగా పారపూడి రవి నియామకం

అల్లిపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఐఎన్‌టియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీగా పారంపూడి రవి నియమితులయ్యారు. జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గుర్రం సంజీవరెడ్డి ఆయన సేవలను గుర్తించి ఆయన 1992 నుంచి జిల్లా ఐఎన్‌టియుసిలో కీలక పదవులు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం చేత శ్రమశక్తి అవార్డు పొందిన ఆయనకు ఈ పదవి రావడం కార్యకర్తలు కార్యకర్తలతో పాటు పలువురు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ రంగంలో నేషనల్ డాక్‌యార్డ్‌లో ఐఎన్‌సి ఎంప్లాయిస్ యూనియన్ అసిస్టెంట్ సెక్రటరీగా ఉండి కార్మిక హక్కుల సంక్షేమ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. నాకు జాతీయ అధ్యక్షులు డాక్టర్ గుర్రం సంజీవరెడ్డి గుర్తించి పదవి ఇవ్వడం ఎంతో ఆనందంగా వుందన్నారు. ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మరింతగా కార్మిక హక్కుల కోసం ఉద్యమ దశగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## ఆచార్య రామకృష్ణకు సన్మానం

అల్లిపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



ఆంధ్ర కళాపరిషత్ గణిత విభాగంలో ఆచార్యులుగా పనిచేస్తున్న కెప్టెన్ డాక్టర్ రామకృష్ణను ఆంధ్రప్రదేశ్ కళాశాల విభాగ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ ఘనంగా సన్మానించారు. మంగళవారం విజయవాడలో జరిగిన సభలో ఈ సన్మాన వేడుకలు ఎం కన్వెన్షన్ హాల్ నందు జరిగాయి. ఇటీవల డిగ్రీ రెండవ సంవత్సరం విద్యార్థులకు అవసరమైన యానాలిటికల్ స్కిల్స్‌పై రచించిన, ఎడిటర్‌గా వ్యవహరించినందుకు ఈ అవకాశం ఆచార్య రామకృష్ణ మాస్టర్ ట్రైనింగ్‌గా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో శిక్షణ పొంది విశాఖలో నాలుగు జిల్లాల నుంచి వచ్చిన అధ్యాపకులకు అనలిటికల్ స్కిల్స్‌పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సేవలకు గుర్తింపుగా ఆచార్య రామకృష్ణకు ఈ సన్మానం దక్కింది. డాక్టర్ ఎన్.రామకృష్ణ సేవలు అందించడంతో పాటు ఏఏ గణిత విభాగంలో పేరొందిన ఆచార్యునిగా తన సేవలు ప్రశంసనీయమని వివిధ జిల్లాలకు చెందిన అధికారులు కొనియాడారు. ఈ సందర్భంగా రామకృష్ణను అభినందించారు ఆచార్య ఎస్ రవికుమార్, ఆచార్య జి.నానాజీరావు, ఆచార్య సిహెచ్ శ్రీనివాసరావుపాల్గొన్నారు.

## విశాఖ మహిళా కళాశాలలో మినీ జాబ్ మేళా

అల్లిపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కళాశాల జెకెసి, ఏపిఎస్ఎస్‌డిసి (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ) ఎంప్లాయిమెంట్ ఆఫీస్, సీడాప్ సంయుక్తంగా నిర్వహించిన మినీ జాబ మేళాలో రాన్‌స్టేండ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, టెక్‌విస్సర్స్, సాఫ్ట్‌వి పివిటి లిమిటెడ్, ఈజీఎస్, ఇన్‌ఫ్రోటెక్ పివిటి లిమిటెడ్ జాన్సన్ లిఫ్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 259 మందికి పైగా అభ్యర్థులు పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్ శోభారాణి తెలిపారు. సుమారు 44 మందికి ఉద్యోగాలకు అర్హత లభించిందని తెలిపారు. కార్యక్రమంలో ఏపిఎస్ఎస్‌డిసి జిల్లా అధికారి కె సాయికృష్ణ చైతన్య, ఎంప్లాయిమెంట్ జిల్లా అధికారి సుబ్బిరెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ రమేష్‌నాయుడు, ఏపిఎస్ఎస్‌డిసి కోఆర్డినేటర్ కె ప్రశాంత కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై.లక్ష్మి, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ హైమావతి, ఏజిఓ డాక్టర్ కె సుధ తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం : యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు







యలమంచిలి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం ఎలమంచిలి మండలం పులపర్తి సచివాలయం పులపర్తి గ్రామంలో యలమంచిలి శాసన సభ్యులు యువి రమణ మూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో మంగళవారం ప్రతీ ఇంటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకి అందిన లబ్ధి గురించి వివరించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల ద్వారా సంతృప్తిగా ఉన్నామని తెలియజేశారు. గ్రామంలో కొంతమంది ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వాలంటీర్లకు సచివాలయము సిబ్బందికి ఏర్పాటు చేసిన సమావేశంలో వాటంటీర్ల పనితీరును అభినందిస్తూ ఎమ్మెల్యే సొంత నిధులతో వాటర్ ప్రూఫ్ బ్యాగ్స్ ను యువ నాయకులు తేజ చేతుల మీదుగా వాలంటీర్లుకు అందిండమైనది ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గం ప్రజాప్రతి నిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఏ నోట విన్న జగన్ మాటే... ఏ బాటలో వెళ్ళిన సీఎం జగన్ సంక్షేమ బావుటే : రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



అనకాపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం మాడుగుల మండలం మాడుగుల-2 సచివాలయం పరిధిలోని ఎమ్.గదబూరు గ్రామంలో ఏర్పాటు చేసిన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహణలో భాగంగా మంగళవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు నాడు-నేడు కార్యక్రమంలో 11.36 లక్షల రూపాయలతో మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో చేపట్టిన ఆధునీకరణ పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిధులు మంజూరు విషయంలో గ్రామాల తాగు నీటి అవసరాల నిమిత్తం పదివేల లీటర్ల సామర్థ్యంతో మంచి నీటి ట్యాంక్ నిర్మాణానికి అధికారులను ఆదేశించారు. కనికరమత కాలనీలోని సీసీ రోడ్డు కామ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులను కేటాయించారు. గ్రామంలోని అత్యవసర పనుల నిమిత్తం 20 లక్షల రూపాయలను మంజూరు చేశారు. గ్రామంలో ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిలు త్వరితగతిన ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి గ్రామస్తులకు తెలిపారు.

### ఆధ్యాత్మిక శోభ

గడప గడపకు మన కార్యక్రమంలో మంత్రి మొదట శ్రీ మోదమంబా అమ్మవారిని దర్శించుకున్నారు. కనికరమత కాలనీలోని చర్చ్‌లో ప్రార్ధనలు చేశారు. కుల, మతాలకతీతంగా ఒకరికొకరు సహకరించుకుంటూ మంత్రి ముత్యాలనాయుడు పర్యటనకు బ్రహ్మరథం పట్టారు.





### నేను ఉన్నాననే భరోసా

దివ్యాంగులను, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను వృద్ధులను మంత్రి ముత్యాలనాయుడు ప్రత్యేకంగా పలకరించి శ్రద్ధగా వారి సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలను పరిష్కరించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.

# ఉచిత గుండె సంబంధిత వ్యాధుల పరీక్షా శిబిరాన్ని నిర్వహిస్తున్న పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్





అల్లిపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

ఆరోగ్యమే మహాభాగ్యం వైద్యో నారాయణ హరి అన్న నానుడిని నిజం చేస్తూ వైద్య రంగంలో ఉచిత గుండె సంబంధిత వ్యాధుల పరీక్షా శిబిరాన్ని పశ్చిమ నియోజకవర్గం వైసీపీ నాయకులు సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం నుంచి 89వ వార్డు పరిధిలోని చంద్రనగర్ గ్రౌండ్ వద్ద దొడ్డి కిరణ్ సమక్షాన ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో అడారి తులసిరావు చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఉచిత గుండె సంబంధిత వ్యాధుల పరీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేసి సంబంధిత వార్డు ముఖ్యనాయకులు సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 125 మంది పేషెంట్లు తమ పేర్లను రిజిస్టర్ చేయించుకొనీ ఉచితంగా గుండెకు సంబంధించిన పరీక్షలను చేయించుకున్నారు. ఈ ఉచిత గుండె వ్యాధి వైద్యశిబిరంలో స్థానికంగా నివాసం ఉంటున్న ఆర్ యోగిత 2 సంవత్సరాల వయస్సు పాపకు గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉన్నామని ఆనంద్‌ని వారి పేరెంట్ స ఈ శిబిరంనందు సంప్రదించగా వారికి వైద్యసహాయం నిమిత్తం తమవంతు కృషి చేస్తామని అండగా ఉంటామని ఆడారి ఆనంద్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహర భాస్కర్ మళ్ళ శ్రీను, అయితంశెట్టి గోపి, ఆళ్ల పైడిరాజు, 56వ వార్డు ఇంచార్జి శ్రీనివాస్, 90వ వార్డు నమ్మి శ్రీను, 92వ వార్డు అధ్యక్షులు గొర్లి అప్పలస్వామినాయుడు, 89వ వార్డు పరిధిలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు ఆర్పీలు అనుబంధం సంఘ నాయకులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి సువర్ణ పుష్పాలతో అష్టదళ పద్మారాధన

అల్లిపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



బురుజుపేటలో వేంచేసిన మహిమగల అమ్మవారు శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం స్వర్ణపుష్పార్చన (అష్టదళ పద్మారాధన) 108స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజ ఉదయం 7గంటల నుంచి 8గంటల వరకు జరిగింది. ఈ పూజలో నలుగురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజ రుసుము 1116/-ల ఈ పూజకు దంపతలను లేక ఇద్దరిని అనుమతించబడునని, ప్రతీ మంగళవారం జరుగుతుంది, ఆసక్తిగల భక్తులు యూనియన్ బ్యాక్ ఆఫ్ ఇండియా, కోత్తరోడ్డు అకౌంట్ నెంబర్ 060810011006691, ఐఎఫ్ఎస్ కోడ్ యుబిఐఎన్0806081 లో చెల్లించాలని కోరారు. ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్ ఫర్ చేసినవారుమీ యొక్క ట్రాన్సాక్షన్ వివరములు, పూజ జరిపించాల్సిన వారి పేరు, గోత్రనామాలు పూర్తి చిరునామా, ఫోన్ నెంబర్ ఈ క్రింది వాట్సాప్ నెంబర్లు 8985515989, మెయిల్ ఐడి ఎన్‌డో-ఈఓ కనకాఎట్‌ది రేట్‌ఆఫ్‌జీఓవి.ఇన్ ద్వారా పంపవచ్చును అని తెలిపారు. ఈపూజలో ఆలయ కార్యనిర్వహణాధి కారిణి కె శిరిష , సహాయ కార్యనిర్వహణాధికారి వి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విసిటిపిఎల్‌తో గీతం బిజినెస్ స్కూల్ ఎంఓయు

రుషికొండ, అక్టోబర్ 18, ప్రభాతవార్త



విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ (విసిటిపిఎల్)తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ మంగళవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గీతం బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ అమిత్ భద్ర విసిటిపిఎల్ డిప్యూటీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అనిల్‌నారాయణ్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఎంఓయులో భాగంగా విసిటిపిఎల్ సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను (మేనేజ్‌మెంట్ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్) గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రత్యేకంగా రూపొందించి నిర్వహించనున్నదని ప్రొఫెసర్ అమిత్‌భద్ర తెలిపారు. గీతం విద్యార్థులకు లైవ్ ప్రాజెక్టులపై శిక్షణ, విసిటిపిఎల్ నిపుణులతో ప్రత్యేక ప్రసంగాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు ఆయన వెల్లడించారు. ఈ పరస్పర మేధో సహకారం అత్యుత్తమ మానవ వనరులను దేశానికి అందించడానికి సహాయ పడగలదని పేర్కొన్నారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎమ్‌డిపి నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని గౌరవిస్తే సుస్థిర జీవనం : గీతంలో బ్రహ్మకుమారి జయంతి

రుషికొండ, అక్టోబర్ 18, ప్రభాతవార్త



మానవ జీవితం ప్రశాంతంగా, ఉన్నతంగా, సుస్థిరంగా కొనసాగాలంటే పర్యావరణాన్ని ముఖ్యంగా ప్రకృతిని గౌరవించడం నేర్చుకోవాలని ప్రజాపిత బ్రహ్మకుమారి సంస్థల డిప్యూటీ చీఫ్ బ్రహ్మకుమారి జయంతి పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. ప్రకృతితో సహజీవనం చేయాలి తప్ప మనుగడ కోసం అవసరం లేకున్నా ప్రకృతిని నాశనం చేసి ఆక్రమించకోవడం మానవ శాంతికి విఘాతం అని ఆమె పేర్కొన్నారు. ఆధ్యా త్మిక మార్గంలో ప్రతి ఒక్కరు అంతర్ముఖంగా తమ అవసరాలను గుర్తించాలని ప్రకృత నాశనానికి కారణమయ్యే ప్రతి వస్తువును కొనుగోలు చేసేముందు ఆ వస్తువ లేకుండా జీవించగలమా అనేది విశ్లేషించుకోవాలన్నారు. మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవడం ద్వారా శాంతియుత జీవనం సాధ్యపడుతుందన్నారు. సాత్విక ఆహారం తీసుకోవడం ద్వారా జీవితంలో అధిక శాతం రుగ్మతులు దూరం అవుతాయన్నారు. సహజ వనరులను సంరక్షించుకోవడం మానవ మనుగడకు అవసరమన్నారు. కార్యక్రమంలో గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్, గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గీతం జిమ్‌సర్ ఆసుపత్రి ఆవరణంలో బ్రహ్మకుమారి జయంతి, గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ మొక్కలు నాటారు.

## ఏయూతో ఇథియోపియా విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం

### సంయుక్త భాగస్వామ్యం దిశగా ఎంఓయూ

ఏయూ, అక్టోబర్ 18, ప్రభాతవార్త




ఆంధ్రవిశ్వవిద్యాలయంతో ఇథియోపియాకు చెందిన వోల్కైట్ యూనివర్సిటీ ఆఫ్ ది ఇథియాపియా అవగాహన ఒప్పందం చేసుకుంది. ఏయూపాలక మండలి సమావేశం మందిరంలో ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి సమక్షంలో నిర్వమించిన కార్యక్రమంలో ఒప్పందం పత్రాలపై సంతకాలు చేశారు. ఏయూ విద్యా విభాగంతో కలిసి పనిచేసే దిశగా ఈ అవగాహన ఒప్పందం చేసుకున్నార.స్టూడెంట్ ఫ్యాకల్టీ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం సంయుతంగా పరిశోధనలు నిర్వహణ, విదేశీ విద్యార్థులకు విద్య అవకాశాల కల్పన తదితర అంశాలలో కలిసి పనిచేసే దిశగా ఈ అవగాహన ఒప్పందం నిలుస్తుంది. రెండు విద్యాసంస్థలు సంయుక్తంగా సదస్సులు వర్క్‌షాప్‌లు నిర్వహిస్తాయి ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్, విద్యా విభాగాధిపతి ఆచార్య టి షారోన్ రాజు, సైకాలజీ విభాగాధిపతి ఆచార్య ఎం వి ఆర్ రాజు, వోల్కైట్ యూనివర్సిటీ ఆఫ్ ది ఇథియోపియా ప్రతినిధి జెబీ బికీలి పాల్గొన్నారు.

## సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో అఖండ సరస్వతీ రాజా శ్యామలా హయగ్రీవ యజం

మాధవధార, అక్టోబర్ 18 ప్రభాతవార్త



స్థానిక సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రముఖ పురోహితులు బ్రహ్మశ్రీ ప్రముఖ వేదాధ్యయన అష్టలక్ష్మి అమ్మవారి ఉపాసకులు శ్రీజాడ జగదీష్ శర్మ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు సత్య విద్యా సంస్థల చైర్మన్ బొత్స సత్య నారాయణ, సత్య విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బొత్స ఝాన్సీలక్ష్మిచే పూజోత్సవాల సంరంభం జరిగినది. ఈ పూజలో గణపతి, శ్యామల, సరస్వతీ, పరమేశ్వర మహా మృత్యుంజయ జపం, హయగ్రీవ దేవులకు షోడసోపచార పూజ, సహస్ర నామార్చన, రుద్రాభిషేకము, నిత్య చండీ హెూమం నైవేద్య సమర్పణ శాస్త్రోక్తముగా విద్యార్థులచే చేయించడమైనది. విద్యార్థుల, అధ్యాపకేతర, అధ్యాపకుల సర్వతోముఖాభివృద్ధికి ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధికీ ఈ పూజా కార్యక్రమాలు చేపట్టినట్లు బొత్స ఝాన్సీలక్ష్మి తెలియచేశారు. ఈకార్యక్రమంలో హెచ్చు సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయ వర్గం పాల్గొనడం ఎంతో సంతోష కారకమనీ కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణ రావు పేర్కొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్‌లో పల్లవికి ద్వితీయ స్థానం

మాధవధార, అక్టోబర్ 18 ప్రభాతవార్త



స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో మొదటి సంవత్సరము బిఎ డిగ్రీ చదువుతున్న కుమారి ఎస్.పల్లవి గుజరాత్ రాష్ట్రంలో అహ్మదాబాద్‌లో జరిగిన నేషనల్ గేమ్స్ 2022లో వెయిట్ లిఫ్టింగ్‌లో 64 కేజీల విభాగంలో సీనియర్ వింగ్‌లో ద్వితీయ స్థానం సంపాదించి రజిత పథకాన్ని సాధించింది. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మి, కళాశాల సంచాలకులు డా.ఎం.శశిభూషణ్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సాయి దేవమణి తదితర అధ్యాపకులు అభినందించారు. ఇదే స్ఫూర్తితో అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించి భారతదేశానికి విజయనగరం జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఝాన్సీ లక్ష్మి ఆకాంక్షించారు. పల్లవికి ప్రోత్సాహక బహుమతిగా నగదును బహుకరించారు. కళాశాల తరఫున ఎటువంటి సహాయం కావాలన్నా పల్లవికి అందిస్తామన్నారు.

## వెలుగు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న వివోఏలు

పాడేరు, అక్టోబర్18 ప్రభాతవార్త



పాడేరు మండలంలో మంగళవారం ధర్నా కార్యక్రమంలో భిక్షాటన చేస్తూ వివోఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వంకి తమ గోడును తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.సుందరరావు మాట్లాడుతూ వివోఓలకు కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, గ్రేడింగ్ పేరుతో జీతాలకోత విదించరాదని, 45 సంవత్సరాలు వయసు పరిమితి రద్దు చేయాలని, సంఘాల మెర్జ్ పేరుతో వివోఎలను తొల గించవదు అని, పురుషులను తొలగింపు విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, ధరలకు అనుగుణం గా వేతనాలు పెంచాలన్నారు. జిల్లా అధ్యక్షులు ఆర్.భాను ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. వివోఓలు లీల, ప్రసాద్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రపట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా ఆదివాసీ నిలబడాలి

### ఆదివాసీ జేఏసీ సలహాదారు కోడా సింహాద్రి

పాడేరు, అక్టోబర్18, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ఖాళీ అయినపట్ట భద్రుల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఉత్తరాంధ్ర విశాఖపట్నం పట్టభద్రుల నియోజక వర్గంనుంచి ఈసారి ఈ నియోజక వర్గంలో ఆదివాసీ పట్టభద్రులలో ఒకరు ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీలో ఉంటే మంచిదని ఆదివాసీ జేఏసీ సలహాదారు కోడా సింహాద్రి తన బలమైన అభిప్రాయాన్ని వెల్లడించారు. శాసన మండలిలో ఆదివాసీలవాణీ వినిపించడానికి ఒక చక్కటి బలమైన రాజ్యాంగ వేదికని అభిప్రాయపడ్డారు. శాసన మండలి వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి నేటివరకూ ఆదివాసీలకు ప్రభుత్వాలు గానీ, వివిధ పార్టీలుగానీ ఆదివాసీ పట్టభద్రులను ప్రోత్సహించక పోవడం విచారించదగ్గ విషయం ఆని కోడా సింహాద్రి అభిప్రాయ పడ్డారు. రాష్ట్రంలో ఉన్న ప్రధానపార్టీలు ఈ ఎన్నికలలో ఆదివాసీ పట్టభద్రులకు భరిలో నిలబెడితే ఆదివాసీలకు మేము ఉన్నామనే భరోసా మరింత పెరిగేదని తమ అభిప్రాయాన్ని పాత్రికేయుల ముందుఉంచారు. షెడ్యూల్, నాన్ షెడ్యూల్ ప్రాంతాలలో ఉన్న ఆదివాసీలకు రాజ్యాంగం ద్వారా వచ్చిన చట్టాలు, హక్కులను పరిరక్షించుకోవడానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఆదివాసులకు కేటాయించే సంక్షేమ పథకాలు, రాయితీలు సక్రమంగా అమలు జరిగేలా ప్రాతినిధ్యం చేయడానికి, గిరిజనుల్లో అక్షరాస్యత పెరుగుతున్న నేపథ్యంలో దానికి తగ్గట్టుగానే ఉద్యోగ నియామకాలు చేపట్టుటకు తగు కార్యాచరణ రూపొందించి ప్రభుత్వాల దృష్టికి తీసుకు పోవడానికి మండలిలో ఆదివాసీ పట్టభద్రుల శాసన మండలి సభ్యులు ఉంటే మంచిదని తన ప్రగాఢ విశ్వాసాన్ని కోడా సింహాద్రి పాత్రికేయులముందు ఉంచారు. ఈ విషయంపై పార్టీలకు అతీతంగా, సంఘాలకు అతీతంగా, నాయకులకు అతీతంగా రాజకీయ నాయకులు, మేధావులు, ఉద్యోగులూ, విద్యార్థులు ఆలోచన చేయవలసిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. ఆదివాసీలు అందరూ కలసి ఒక అభ్యర్థిని పట్ట భద్రుల ఎన్నికలలో నిలబెడితే మంచిదని, ఆదిశగా ఆదివాసీలందరూ ఆలోచన చేయవలసిన అవసరం ఉందన్నారు.

## 10కిలోల గంజాయి పట్టివేత : ఒకరి అరెస్టు

జి.మాడుగుల, అక్టోబర్ 18 ప్రభాతవార్త



పాడేరు రోడ్ మార్గంలో మత్స్యపురం జంక్షన్ వద్ద రెండు బైకులు పై మంగళవారం గంజాయి తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మత్స్యపురం జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు బైకులపై పది కిలో గంజాయిని పాడేరు వైపు ఇద్దరు వ్యక్తులు తరలిస్తుండగా ఇందులో ఒకరు పరార్ కాగా మరొకరు పట్టుబడ్డారు. కరకపల్లి గ్రామానికి చెందిన మజ్జి ప్రసాద్‌ను పోలీసులు అరెస్ట్ చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు ఇందులో మరొకరు తప్పించుకున్నారు. ఏఎస్ఐ డి.చిట్టిబాబు కేసు నమోదు చేసి నిందితుల్ని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదుకు అవగాహన కల్పించాలి: మండల టీడీపీ నాయకులు

ముంచంగిపుట్టు, అక్టోబర్ 18 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం కర్రిముఖిపుట్టు పంచాయితీ పరిధిలో గల గ్రామాలలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు గ్రామాలలో డిగ్రీ పూర్తి చేసుకున్న వారికి ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాంగి శాస్త్రిబాబు మాట్లాడుతూ పంచాయితీ గ్రామ స్థాయిలో ఎవరైతే డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పట్టభద్రులు ఎవరైతే ఉన్నారో ఓటును వినియోగించాలని ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ తరఫున బలపరచిన గాడు చిన్ని కుమారి లక్ష్మిని అత్యధిక మెజారిటీతో గెలుపొందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాంగి శాస్త్రిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బలరాం, అర్జున్, ధనుర్జయ్, నీలకంఠ పాత్రో, మండల టిఎన్ఎస్ఎఫ్ ప్రతినిధులు పెలమల చిరంజీవి, రామరావు, తిరుపతిరావు, కామేష్ తదితరులు యువకులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి వైసిపి నాయకుల చేరికలు

### అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రీబాబు

ముంచంగిపుట్టు, అక్టోబర్ 18 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం కర్రీముఖిపుట్టు పంచాయితీ పరిధిలో గల దాసరిపుట్టు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం చేపట్టడం జరిగింది. అందులో భాగంగా సుమారు వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారుగా 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రీబాబు మాట్లాడుతూ ఇంత నీచమైన పాలన ఎన్నడూ లేదని ప్రజా సమస్యలు గాలికి వదిలి అరాచక పాలన రాష్ట్రంలో సాగుతుందని గ్రామాలలో కనీసం ఒక సీసీ రోడ్లు, డ్రైనేజ్, మంచినీటి సమస్యలు పరిష్కరించలేని దుస్థితి నెలకొందని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలవటం ఖాయమని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని ప్రతి ఒక్కరూ చూస్తున్నారని ప్రతి ఒక్కరూ కలిసి తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ సీనియర్ నాయకులు నీలకంఠ పాత్రో, పెలమల చిరంజీవి, ధనుర్జయ్, అర్జున్, రామన్న, బుద్దన్న, సీతారామ్, జగన్నాధం, మహిళ కార్యకర్తలు అరుణకుమారి, సీతమ్మ, నీలమ్మ, రాజేశ్వరి, సునీత, సోమేశ్, సోమలమ్మ, నాగేష్, గోపాలరావు, ప్రసాద్, గణేష్ టీడీపీ కార్యకర్తలు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

ముంచంగిపుట్టు, అక్టోబర్ 18 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు ఆశ్రమ పాఠశాలలో డిడి కొండలరావు ఆకస్మిక తనిఖీలు చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాలు పరిశీలించి, పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే మెనూ కచ్చితంగా అమలు చేయాలని, మెనూ అమలులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని డిడి కొండలరావు ఆశ్రమ పాఠశాల వార్డెన్ లను హెచ్చరించారు.

## సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్ర పాలన

### అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ, అక్టోబర్ 18, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయపుటల్లో మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి బాటలో పరుగులెట్టిస్తూ, అశేష ప్రజా ఆదరాభిమానాలను స్వంతం చేసుకుంటున్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. ఓవైపు సంక్షేమం, మరోవైపు గ్రామ అభివృద్ధి పనులను రెండు కళ్ళుగా పాలనను కొనసాగిస్తూ అన్ని సామాజిక సామాజిక వర్గాలకు సమన్యాయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కల్పిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయితీ సచివాలయం పరిధిలో మంగళవారం రెండో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సజావుగా సాగింది. ఈకార్యక్రమంలో భాగంగా భీమునివలస, సిరాల మామిడివలస, రణజిల్లేడ గ్రామాలకు చెందిన 227 గడపలను సందర్శించిన ఎమ్మెల్యే, ప్రభుత్వం ద్వారా లబ్దిదారులకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు, గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు విన్నవించిన గ్రామ సమస్యలను స్వీకరించిన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ గిరిజనులు కోరిన విధంగానే ప్రభుత్వ నిధుల నుండి సిసి రోడ్ల నిర్మాణం, త్రాగునీరు సమస్యలను తీరుస్తామని సంపూర్ణ హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ వెంట ఎంపీపీ రంజపల్లి ఉషారాణి, వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు పాడి రమేష్, స్థానిక సర్పంచ్ పెట్టేలి సుష్మిత, పీఏసీస్ చైర్మన్ బూర్జ హస్తిన కుమార్, పీఏసీస్ డైరెక్టర్ మాదల పుష్ప, కొత్త భల్లు గుడా సర్పంచ్ కొర్రా రాధిక, మండల మహిళా అధ్యక్షురాలు పాంగి సుమిత్ర, స్థానిక ఎంపీటీసీ కిల్లో కుమారి, మార్కెట్ యార్డు చైర్మన్ కిల్లో రాజా రమేష్ బోస్, మార్కెట్ యార్డు డైరెక్టర్లు మజ్జి గురు, కొర్రా సూర్య నారాయణ, మాజీ ఎంపీపీ కార్తికో అరుణకుమారి, వార్డు సభ్యులు ఎల్బి కిరణ్ కుమార్, షేక్ యాసిన్, యువజన విభాగ నాయకులు, సోషల్ మీడియా జిల్లా కో-కన్వీనర్ మొస్య రంజిత్ కుమార్, సర్పంచ్ సారా సీతయ్య, సుంకరమెట్ట వైస్ సర్పంచ్ ఆశాలత, మాజీ సర్పంచ్ కిల్లో దొన్ను, ఎంపీడీఓ సీ.హెచ్. వెంకటేష్, హౌసింగ్ ఏ.ఈ కృష్ణారావు, ఏవో రాంబాబు, ఎమ్మార్వో వేణుగోపాల్, ఎం.ఈ.ఓ భారతి, ఏటీడబ్ల్యూ మల్లికార్జున రావు, ఏపీఓ సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి రాంబాబు, స్థానిక మహిళా నాయకులు సుమోని, రుక్మణీ, వైసీపీ సీనియర్ సీనియర్ నాయకులు సమర్డి రఘునాధ్, శెట్టి అప్పాలు, సాంబా, పంచాడి తిరుపతి, పెట్టేలి సుక్ర, నోబో, పాట్నాల రాంబాబు, జన్ని సన్యాసి, కొర్రా జగత్ రామ్, జి.అప్పన్న, జె రఘునాధ్, జె.చిన్నయ్య, పాడి రామారావు, బి.సుబ్బారావు, పి.రాము, ఎం. బికారి, కె.సన్యాసిరావు, పి.దాశరథ్, మండ్యకేడ్డి బాలరాజు, గొల్లోరి గోపాల్, నర్సింగ్, జన్ని అర్జున్, మల్లేశ్ నాయక్, సుందర్ రావు, మోహన్, అర్జున్, చందు, గణేష్, రాధ, అనంతగిరి మండల వైసీపీ సీనియర్ నాయకులు రేగబోయిన స్వామీ, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల మోదమ్మను దర్శించుకున్న బూడి

మాడుగుల అక్టోబర్ 18 ప్రభాతవార్త



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మంగళవారం ఉదయం మాడుగుల శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఎం.గదబూరు గ్రామంలో నిర్వహించనున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మర్యాదలతో మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న తర్వాత ఆలయ కమిటీ సభ్యులు ఎస్ శ్రీనివాసరావు, డి సూర్యారావు, పుప్పాల రమేష్ తదితరులు మంత్రిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వి రామధర్మజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలి : మండల ప్రత్యేక అధికారిని నాగలక్ష్మి

మాడుగుల అక్టోబర్ 18 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని అలసత్వము ఫలించినచో ప్రభుత్వ పరంగా చర్యలు తప్పవని మండల ప్రత్యేక అధికారిని నాగలక్ష్మి హెచ్చరించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు మంగళవారం వ్యవసాయ సహాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి 19 మంది వ్యవసాయ సహాయకులు హాజరు కావాల్సి ఉండగా 9 మంది మాత్రమే హాజరుగా ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికే జిల్లాలో ఉన్న 24 మండలాలలో కే కోటపాడు మండలంలో పనిచేస్తున్న వ్యవసాయ సహాయకులు పనితీరు సక్రమంగా లేదని జిల్లా కలెక్టర్ తమ దృష్టికి తీసుకొచ్చారని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇటీవలే మండలంలో పర్యటిం చిన పిదప వ్యవసాయ సహాయకుల పనితీరు సక్రమంగా లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. రైతులకు ఎప్పటికప్పుడు ప్రభుత్వము అందజేస్తున్న వివిధ పథకాలు వ్యవసాయ సూచనలు సలహాలు ఇవ్వవలసిన వ్యవసాయ సహాయకులు అలసత్వం పట్ల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె శశిదేవి వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

యలమంచిలి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మండలంలో పులపర్తి గ్రామంలో వరుసగా రెండో రోజు ఎమ్మెల్యే యూ. వి.రమణమూర్తి రాజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే తనకు తెలియజేయాలన్నారు. అనంతరం సచివాలయ ఉద్యోగులకు, వాలంటీర్లకు బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబి చైర్మన్ యూ.సుకుమార్ వర్మ, ఎమ్మార్వో రాణి అమ్మాజీ, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ ప్రసాద్ రావు, ఎంపిపి బోదెపు గోవింద్, గ్రామ సర్పంచ్ కొండబాబు, యలమంచిలి వైసిపి పట్టణ, రూరల్ అధ్యక్షులు బి.ఎర్రయ దొర, కె. త్రినాథ్, సీనియర్ వైసీపీ నాయకులు సేనాపతి రాము, సచివాలయ ఉద్యోగులు వైసీపీ పార్టీ గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారికి జైలు



యలమంచిలి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా యలమంచిలి ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు అందించిన వివరాలు ప్రకారం యలమంచిలి ట్రాఫిక్ పిఎస్ లిమిట్ పరిధిలో 8 మందిని మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని అదుపులోకి తీసుకొని సోమవారం వారినీ కోర్టులో హాజరుపరచగా వారిలో 8 మందికి జైలు శిక్ష విధించడం అయినదని, ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు. ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని మద్యం సేవించి వాహనాలు నడిపితే వారితో పాటు ఎదురుగా వస్తున్న వాహనాలు ప్రమాదాలు జరుగుతున్నాయని అందువలన డ్రంక్ అండ్ డ్రైవ్ రోజు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## బిసి సంక్షేమ సంఘ యువజన అధ్యక్షుడుగా రాజా

యలమంచిలి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పరవాడలో జరిగిన సమావేశంలో యలమంచిలి నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడుగా పెదపాటి రాజా ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యలమంచిలి నియోజకవర్గములో గల బిసిల సంక్షేమానికి తన తోడ్పాటును అందిస్తూ ఎప్పటికప్పుడు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలపై అవగాహన కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు శంకరయ్య, రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు లీలా కృష్ణ యాదవు, పలువురు ఆయనను అభినందించారు.

## విద్యార్థులకు పోషకాహార కిట్లు పంపిణీ

### పోషకాహారంతోనే ఆరోగ్యం: సీడ్స్ కో ఫౌండర్ గుప్తా

ఆనందపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

విద్యార్థుల్లో రోగ నిరోధక శక్తిని పెంపొందించడమే లక్ష్యంగా చెగ్, సీడ్స్ (సస్టైనబుల్ ఎన్విరాన్‌మెంటల్ అండ్ఎకోలాజికల్ డెవలప్‌మెంట్ సొసైటీ) ఆధ్వర్యంలో మంగళవారం ఆనందపురం మండలం బోయపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీడ్స్ కో ఫౌండర్ మను గుప్తా మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన పిల్లలకు సూపర్‌ఫుడ్‌లను అందించడం వల్ల వారి రోగనిరోధక శక్తిని పెంపొందించవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని 66 పాఠశాలల నుంచి విద్యార్థులను ఎంపిక చేశారు. వీరందరికి కిట్లు అందజేశారు. వాతావరణ మార్పు, కోవిడ్-19, ఆహార అభద్రత తదితర ప్రపంచ సంక్షోభాల ఫలితంగా సమాజంలోని అట్టడుగు వర్గాలు ముఖ్యంగా పిల్లలు ఎక్కువగా బాధపడుతున్నారని చెప్పారు. ఢిల్లీ, విశాఖపట్నంలోని పాఠశాల విద్యార్థులకు 15,500 న్యూట్రిషన్ కిట్‌లను పంపిణీ చేశామన్నారు. సూపర్‌ఫుడ్‌లు వాటి అద్భుతమైన పోషక సాంద్రత ఆరోగ్య ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందినందున, 90కి పైగా పాఠశాలలు ఎంపిక చేశామన్నారు. ఇందులో తక్కువ ఆదాయ కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఎక్కువ మంది ఉన్నారని పేర్కొన్నారు. విశాఖపట్నంలో 66 పాఠశాలలు, ఢిల్లీలో 28 పాఠశాలలను ఎంపిక చేశామని తెలిపారు. ఈ హెల్తీ ఫుడ్ కిట్‌లను అందించడంతో పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పరిచయం చేశామన్నారు. ఈ సందర్భంగా చెగ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ టీఎస్ మాట్లాడుతూ చెగ్స్ గ్లోబల్ డే ఆఫ్ ఇంపాక్ట్ కోసం ఈ పిల్లలతో కలిసి పనిచేయడం చాలా ముఖ్యమన్నారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన పోషకాహారం అందించడానికి సీడ్స్‌తో కలిసి పని చేస్తున్నందుకు సంతోషిస్తున్నామన్నారు. చెగ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ టీఎస్ మాట్లాడుతూ చెగ్స్ గ్లోబల్ డే ఆఫ్ ఇంపాక్ట్ కోసం ఈ పిల్లలతో కలిసి పనిచేయడం మాకు చాలా ముఖ్యమన్నారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన పోషకాహారం అందించడానికి సీడ్స్‌తో కలిసి పని చేస్తున్నందుకు సంతోషిస్తున్నామన్నారు. పౌష్టికాహారం పెరుగుతున్న పిల్లలకు వారి మానసిక, శారీరక శ్రేయస్సుకు అవసరమైన పోషకాలను అందజేస్తుందన్నారు. బలహీన వర్గాలకు మద్దతుగా సీడ్స్‌తో సుదీర్ఘ సహకారం కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వానపల్లి లక్ష్మి ముత్యాల రావు, ప్రధానోపాధ్యాయులు వై వెంకటేశ్వరరావు, చెగ్ సీనియర్ మేనేజర్ మహమ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన ఐఇసి జాయింట్ డైరెక్టర్

### ఫ్యామిలీ ఫిజిషియన్‌పై సూచనలు

ఆనందపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మండలంలోని గంభీరం, కుసులవాడబోని హెల్త్ వెల్నెస్ కేంద్రాలను ఐఈసి జాయింట్ డైరెక్టర్, ఫ్యామిలీ ఫిజీషియన్ నోడల్ అధికారి డాక్టర్ సుశీల సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో అన్ని రకాల పరీక్షలు మందులు విషయంపై సిబ్బందితో మాట్లాడారు. ఈనెల 21 నుండి ప్రారంభమయ్యే ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం గురించి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విద్యాధికారి డాక్టర్ శైలజతో మాట్లాడారు. ఎవరెవరు ఏ ఏ పనులు చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ కోరాడ శైలజ, సూపర్వైజర్ ఐ గోవిందరావు, సిహెచ్ఓ సాయి గౌతమి, హెల్త్ అసిస్టెంట్ అప్పలరాజు ఏఎన్ఎం సత్యవతి సచివాలయ ఏఎన్ఎం గంగాదేవి పాల్గొన్నారు.

## టీచింగ్ ఎట్ రైట్ లెవెల్ అనే కార్యక్రమం

పద్మనాభం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



పద్మనాభం మండలం జెడ్పీహెచ్ఎస్ రేవిడిలో మండలంలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ప్రథం సంస్థ వారు రూపొందించిన టీచింగ్ ఎట్ రైట్ లెవెల్ అనే కార్యక్రమం పైన 2 స్పెల్స్‌లో శిక్షణా కార్యక్రమం నిర్వహిం చాలని మార్గదర్శకాలు విడుదల చేయ టం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి స్పెల్ నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమం నేటి నుంచి 20 అక్టోబర్ వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణ కార్యక్రమానికి భీమిలి డైట్ లెక్చరర్ ఎస్.త్రినాథరావు పరిశీలకులుగా వచ్చి ఉదయం నుండి సాయంత్రం వరకు ఉండి శిక్షణ కార్యక్రమాన్ని దగ్గరుండి పరిశీలించడం జరిగింది. డైట్ నుంచి వచ్చిన పరిశీలకులు మాట్లాడుతూ మండలంలో ట్రైనింగ్ కార్యక్రమం టైమ్ టేబుల్ వారీగా చక్కగా జరుగుతుంది. అలాగే ఉపాధ్యాయులందరూ చక్కగా ట్రైనింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ శిక్షణా కార్యక్రమం విద్యార్థుల్లో కనీస అభ్యసన స్థాయిలను పెంపొందించి పిల్లలను చదవడం రాయడం లెక్కలు చేయడం వంటి అంశాలలో ముందుకు తీసుకువెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఈ కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో అమలు చేయవలసిందిగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ పూర్తయిన తర్వాత ఉపాధ్యాయులు వారి యొక్క పాఠశాలలో ప్రతిరోజు ఉదయం ఒక గంట మధ్యాహ్నం ఒక గంట తెలుగు, గణితంపైన పిల్లలకు ప్రత్యేకమైన బోధన చేయవలసి ఉంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ కె.సన్యాసినాయుడు, మండల రిసోర్స్ పర్సన్లు కె. చిన్నారావు, పి.శ్రావణి, ఎం.ప్రశాంతి, సిఆర్పి కె.జట్లయ్య పాల్గొనడం జరిగింది.

## ఏనుగుల పాలెంలో ఆయుర్వేద శిబిరం

పద్మనాభం అక్టోబర్ 18 ప్రభాతవార్త



పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయితీలో ఉన్న ఏనుగుల పాలెం గ్రామంలో జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఈ దినమున రేవిడి ఆయుర్వేద డాక్టర్ సౌజన్య ఆధ్వర్యంలో సుమారు 150 మంది వైద్య పరీక్షలను నిర్వహించారు. వైద్య పరీక్షలలో భాగంగా శిబిరానికి విచ్చేసిన వారికి ఆయుర్వేదం గురించి ఆయుర్వేద మందులు గురించి అనేక రకాల విషయాలను మందుల వినియోగం గురించి చెప్పుట జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న కుటుంబాల నుంచి వైద్య పరీక్షల నిమిత్తము శిబిరానికి వచ్చి చికిత్సలు చేయించుకున్నారు. ఈ వారం రోజులపాటు మండలంలో ఉన్న అన్ని పంచాయతీలలో ఆయుర్వేద శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని ప్రజలందరూ వినియోగించుకోవాలని చెప్పారు. ఈ శిబిరంలో ఆయుర్వేద సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

19-10Pg5:Layout 1 10/19/22 12:03 AM Page 1



# బిల్కిస్ బానో కేసులో విచారణ నవంబర్ 29కి వాయిదా

## ప్రభుత్వ వివరణ కాపీలను కక్షిదారులకు ఇవ్వాలి: సుప్రీంకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** బిల్కిస్ బానో కేసులో విచారణను నవంబర్ 29కి వాయిదా వేస్తున్నట్లు మంగళవారం సుప్రీంకోర్టు తెలిపింది. యావజ్జీవ శిక్ష పడిన 11మంది దోషులకు, శిక్ష నుంచి ఉపశమనం కలిగిస్తూ గుజరాత్ ప్రభుత్వం వారిని విడుదల చేసిన కేసులో సుప్రీంకోర్టు విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. అయితే, సత్ప్రవర్తన కారణంగానే వారిని విడుదల చేసినట్లు గుజరాత్ ప్రభుత్వం సోమవారం సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. గుజరాత్ ప్రభుత్వం ఇచ్చిన వివరణ(అఫిడవిట్) కాపీలను సంబంధిత పార్టీలందరికీ(కక్షిదారులకు) అందుబాటులో ఉంచాలని జస్టిస్ అజయ్ రస్తోగీ, జస్టిస్ సిటి రవికుమార్ ధర్మాసనం ఆదేశించింది. 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం జరిగింది. అదే సమయంలో ఆమె కుటుంబంలోని ఏడుగురిని దుండగులు హత్యగావించారు. హత్యకు గురైనవారిలో ఆమె మూడేళ్ల కుమార్తె కూడా ఉన్నారు. అత్యాచారానికి గురైన సమయంలో బిల్కిస్ బానోకు 21 ఏళ్లు, ఆ సమయంలో ఆమె ఐదు నెలల గర్భవతి కూడా. ఈ సంఘటన ఆ రోజుల్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసులో దోషులుగా తేలి, యావజ్జీవ శిక్ష పడిన 11మందిని ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం రోజున గుజరాత్ ప్రభుత్వం విడుదల చేసింది. దోషుల సత్ప్రవర్తనతోపాటు, వారు 14 ఏళ్లకుపైగా ఇప్పటికే శిక్ష అనుభవించినందున, వారిని విడుదల చేస్తున్నట్లు గుజరాత్ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఇలాంటి కేసుల్లో పాతబడిన చట్టాలను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేయడానికి వీల్లేదని, అందుకు కేంద్ర హోంశాఖ నుంచి అనుమతి పొందాలని సుప్రీంకోర్టు తెలిపింది. దీనిపై కూడా గుజరాత్ ప్రభుత్వం తన అఫిడవిట్‌లో పేర్కొన్నది. ఈ ఏడాది జూన్ 28న వారి విడుదలకు అనుమతి కోరుతూ కేంద్ర హోంశాఖకు లేఖ రాయగా, జూలై 11న అనుమతి ఇస్తున్నట్లు తెలిపిందని అఫిడవిట్‌లో వివరించింది. అయితే, వారి విడుదలను సిబిఐ ఎస్‌పి, ముంబయిలోని సిబిఐ ప్రత్యేక కోర్టు, గ్రేటర్ ముంబయిలోని సిటీ సివిల్ అండ్ సెషన్స్ కోర్టు వ్యతిరేకించాయి. ఈ 11మందికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ 2008, జనవరి 28న తీర్పు చెప్పింది కూడా ముంబయిలోని సిబిఐ ప్రత్యేక కోర్టు అన్నది గమనార్హం. వారి విడుదలను సవాల్ చేస్తూ సిపిఐ(ఎం) సీనియర్ నాయకురాలు సుభాషిణీ అలీ, మరో ఇద్దరు మహిళలు సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్) వేయగా విచారణ జరుగుతోంది.

**మహిళల్ని ప్రధాని మోసం చేశారు : రాహుల్‌గాంధీ**

దోషుల విడుదలను సమర్థిస్తూ గుజరాత్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఘాటుగా స్పందించారు. ఎర్రకోట నుంచి మహిళల గౌరవం గురించి ప్రధాని సుదీర్ఘ ప్రసంగాలు, వాస్తవంలో రేపిస్టులకు మద్దతుగా నిర్ణయాలు. ప్రధాని మోడీ హామీలు, ఆంతరంగిక ఉద్దేశాల మధ్య తేడా స్పష్టంగా తెలుస్తోంది. ఆయన మహిళలను మోసం చేశార్ను అంటూ ట్విట్టర్ వేదికగా రాహుల్ విమర్శించారు

# ప్రపంచదేశాల్లో 63.04 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 65.73 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, అక్టోబరు 18:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీపెరుగుతున్నాయి. చిన్నదేశాలకు ఈ పెరుగుదలమరింత ఆందోళన కలిగిస్తోంది. మంగళవారం నాటికి మొత్తం 63.04 కోట్లమందికి కరోనా సోకి వారిలో 65.73 లక్షలమంది చనిపోయారు. మరో 38,588 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.96 కోట్లకు చేరుకోగా మరో 1.42 కోట్లమందికిపైగా ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.17 కోట్లకు కరోనాకేసులు చేరుకున్నాయి. 19.31 లక్షలమంది చనిపోయారు. మరో 10,066 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.41 కోట్లకుపైగా నమోదుకాగామరో 56.22 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 11.72 కోట్లకుపైగా నోదుకాగా 15.47 లక్షలమంది మృతిచెందారు. మరో 7706 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 11.25కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.47 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.20 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 14.84 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 18.60కోట్లకుపైగా కొనసాగితే మరో 45.30 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.42కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.31 లక్షలమంది చనిపోయారు. మరో 10,143 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,57,341 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,57,743 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉన్నాయి. మరో 4,04,348 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.25 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,352 మంది చనిపోయారు. రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 1,79,479 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు ఆదేశాల నివేదికలు స్పష్టంచేస్తున్నాయి.

# హిమాచల్,గుజరాత్‌ల తర్వాత జమ్ముకాశ్మీర్‌పై ఆప్ ఫోకస్

## అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి ఇప్పటినుంచే వ్యూహాలు




**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** కేంద్ర పాలిత ప్రాంతం ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ తదుపరి జరిగే జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించింది. పంజాబ్‌లో కూడా అధికారంచేజిక్కించుకున్న ఆప్ ప్రస్తుతం మోడీ, అమిత్‌షాల స్వరాష్ట్రం గుజరాత్ ఆపై హిమాలయ రాష్ట్రం హిమాచల్‌ప్రదేశ్‌లలో పోటీచేస్తున్న సంగతి తెలిసిందే,. అదేవిధంగా పార్టీని మరింత విస్తరించేక్రమంలో జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు పూర్తి స్థాయిలో పోటీ చేస్తున్నట్లు, నవంబర్ 1 నుండి ఎన్నికల ప్రచారాన్ని షురూచేస్తోంది. పార్టీ రాష్ట్ర కమిటీ సమన్వయకర్తగా మాజీ మంత్రి హర్షదేవ్ సింగ్‌ను నియమిస్తున్నట్లు ఆమ్‌ఆద్మీ పార్టీ తెలిపింది. జిల్లా, యూనిట్ల స్థాయిలో ఆఫీస్ బేరర్లను నియమిస్తూ అక్టోబరు 28, 29న వారితో ప్రమాణస్వీకారం చేయిస్తోంది. పార్టీ సమన్వయకర్తగా ప్రమాణం చేస్తున్న హర్షదేవ్‌సింగ్ ఇంతకుముందు జాతీయ పాంథర్స్ పార్టీకి చైర్మన్‌గా వ్యవహరించారు. ఆయన ఈ యేడాది మే నెలలో ఆప్‌లో చేరారు. జమ్మూకాశ్మీర్ రాష్ట్ర కమిటీ సమన్వయకర్తతో పాటు జిల్లా అభివృద్ధి పాలక (డిడిసి) సభ్యుడిగా మెహరాజ్ మాలిక్, కమిటీ కో చైర్మన్‌గా గులామ్ ముస్తఫా ఖాన్‌లు కూడా ప్రమాణం చేస్తారని పార్టీ అధికారి ప్రతినిధి తెలిపారు. కేంద్ర పాలిత ప్రాంత సీనియర్ నాయకుడు ఓం ప్రకాష్ ఖజురియా, జిల్లా అభివృద్ధి పాలక సభ్యుడు, కమిటీ కో చైర్మన్ మాలిక్‌లు జమ్ముకాశ్మీర్ రాష్ట్ర కమిటీ ఏర్పాట్లు చేస్తారన్నారు. జమ్మూకాశ్మీర్ రాష్ట్ర రాజకీయ వ్యూహాన్ని, పాలసీ కమిటీని చైర్మన్ నాసిర్ అలి కోచక్‌తో పాటు కో చైర్మన్ ఎస్ సుందర్ సింగ్ షెంగారీలు నేతృత్వం వహిస్తారు. వీరితో పాటు కమిటీ కో చైర్మన్ ఫరూక్ అహ్మద్ కూడా బాధ్యతలు చేపడుతున్నారు. ఇక మైనారిటీ వ్యవహారాల కమిటీ కో చైర్‌పర్సన్‌గా షీమా ఫరూకిని, పార్టీ సీనియర్ నాయకుడు డిడిసి సభ్యుడు టిఎస్ టోనీజమ్మూకాశ్మీర్ పరిపాలన వ్యవహారాల చైర్మన్‌గా నియమించారు. రాష్ట్ర మీడియా కమిటీ చైర్మన్‌గా నవాబ్ నసీర్, కో చైర్మన్‌గా ఎస్ జగదీశ్ సింగ్, రాష్ట్ర గ్రీవెన్స్ రిడ్రెసెల్ ఫోరమ్ చైర్మన్‌గా కూడా సింగ్ వ్యవహరిస్తారని, కోచైర్మన్‌గా ఎస్‌కె శర్మను నియమిస్తున్నట్లు ప్రతినిధి వివరించారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, ఒబిసి వెల్ఫేర్ ఫోరమ్ చైర్మన్‌గా యశ్‌పాల్ కుందల్‌ను, సహ చైర్మన్‌గా మహ్మద్ రిటైర్డ్ జడ్జి సికిందర్ ఆజామ్‌ను నిర్ణయించినట్లు తెలిపారు. మహ్మద్ అయూబ్ మట్టో నిర్వహించే ప్రజా ప్రచార కమిటీకి సహ అధ్యక్షుడిగా జఫరుల్లాషేక్‌ను నియమిస్తున్నట్లు చెప్పారు.

# ఉత్తరాఖండ్, అయోధ్యల్లో మోడీ దీపావళి వేడుకలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ప్రతి ఏటా దీపావళి వేడుకలు సాయుధ దళాలవద్ద నిర్వహించుకునే ప్రధానిమోడీ ఈసారి ఉత్తరాఖండ్‌లో పర్యటించనున్నారు. ఈసారి కేదార్‌నాథ్, బద్రినాథ్ పవిత్ర మందిరాల్లో బసచేసేందుకునిర్ణయించారు. ఈనెల 24వ తేదీ వస్తున్న దీపావళికోసం ప్రధానిమోడీ ఉత్తరాఖండ్‌లోని ఈరెండు పవిత్రక్షేత్రాల్లో గడుపుతారు అనంతరం 23వ తేదీ అయోధ్యలోజరిగే ఛోటీ దీపావళివేడుకల్లో పాల్గొంటారు. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌లలో ఎన్నికలకు సిద్ధం అవుతున్న తరుణంలో ఈ దేవాలయాల సందర్శన కూడా ప్రనాధాన్యతసంతరించుకుంది. ఢిల్లీనుంచి కేదార్‌నాథ్‌కు 21వ తేదీ ఉదయం వెళతారు. దర్శనంచేసుకున్న తర్వాత రోప్‌వే ప్రాజెక్టుకు శంకుస్థాపనచేస్తారు. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్తులను కూడా తనిఖీచేస్తారు. ఆ తర్వాత బద్రినాథ్‌కువెళతారు. అక్కడ ప్రార్థనల అనంతరం ఆయన అభివృద్ధి పనులను తనిఖీచేస్తారు. 23వ తేదీ ఆయన అయోధ్యకువెళతారు. రామమందిర నిర్మాణ ప్రగతిని సమీక్షిస్తారు. అక్కడ మందిరంలోప్రార్థనల అనంతరం సరయూనది ఒడ్డున నిర్వహించే హారతిలో పాల్గొంటారు. రామ్‌కిపైరీ దీపోత్సవంలో పాల్గొంటారు. అలాగే అయోధ్యలో దీపావళికి పర్యావరణ సహిత క్రాకర్లు పేల్చడాన్ని కూడా వీక్షిస్తారు.

# రాకెట్ ప్రయోగాలతో విరామం లేని ఇస్రో శాస్త్రవేత్తలు

**- షార్‌లో క్షణం తీరిక లేని ఉద్యోగులు, అధికారులు**

**- వరుస ప్రయోగాలతో పాటు అంతరిక్ష ప్రచారాలతోనూ బిజీ**

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 18 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలతో పాటు ఇటీవల వివిధ రకాల రాకెట్ల నిర్మాణం, ప్రయోగం, అంతరిక్ష విజయాల ప్రచారాలతో ఇస్రో శాస్త్రవేత్తలు యమా బిజీ అయ్యారు. రాకెట్ ప్రయోగ కేంద్రమైన సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్‌లో అయితే సెలవు రోజులు, ఆదివారాలు కూడా విరామం లేకుండా పనిచేస్తున్నారు. ప్రస్తుతం జీఎస్ఎల్‌వీ మార్క్3 భారీ రాకెట్ ప్రయోగానికి సిద్ధంగా ఉంది. ఈ రాకెట్ నిర్మాణానికి ముందే ఇక్కడ సరికొత్త రాకెట్ ఎస్ఎస్ఎల్‌వీని ప్రయోగించారు. పీఎస్ఎల్‌వీ రాకెట్లు కూడా ఈ ఏడాది విజయవంతంగా ప్రయోగించగలిగారు. రెండుసార్లు రోహిణి సౌండింగ్ రాకెట్లను ప్రయోగించారు. ఈ ప్రయోగాల పరంపరలో ఎన్నో పరిశోధనలు అవసరమయ్యాయి. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ రెండేళ్ల కొవిడ్ తర్వాత ఒక్కసారిగా అంతరిక్ష ప్రయోగాలు, పరిశోధనలపై దృష్టి పెట్టింది. ఇస్రో ప్రధాన కార్యాలయంతో పాటు ఇతర కీలక కేంద్రాలు, ముఖ్యంగా షార్‌లో ఎప్పటికప్పుడు సరికొత్త కార్యక్రమాలు ఆవిష్కృతమవుతున్నాయి. భూకేంద్రాల్లో టెస్టులు, అంతరిక్షంలో సరికొత్త ఆర్బిట్‌లు, వీటిని పసిగట్టడానికి జల మార్గంలో నౌకల్లోనే నియంత్రణ ఏర్పాట్లు అవసరమయ్యాయి. ఇస్రో శాస్త్రవేత్తలు ప్రస్తుతం మన ఉపగ్రహాలతో పాటు విదేశీ ఉపగ్రహాల ప్రయోగాలపై, తద్వారా వాణిజ్య లాభాలపై పూర్తి దృష్టి కేంద్రీకరించిన కారణంగా మన మార్కెట్ పెంచుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఎన్ఎస్ఐఎల్‌తో ఒప్పందాలు కుదిరిన తర్వాత వారి సూచనల మేరకు కూడా పనిచేయాల్సి వస్తోంది. ఈ కారణంగా ప్రైవేటు వారికి కొన్ని రాకెట్ల నిర్మాణాన్ని అప్పగించినప్పటికీ, అందులోనూ ఇస్రో సహకారం తప్పనిసరిగా ఉంది. న్యూ జనరేషన్ రాకెట్లను కూడా ప్రయోగించేందుకు ఈ ఏడాది ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇదిలావుంటే శ్రీహరికోటలోని ఉద్యోగులు, అధికారులు ఇటీవల అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా పలు రాష్ట్రాలకు వెళ్లి ఘన విజయాలపై విస్తృతంగా ప్రచారం చేశారు. సామాన్యుల చెంతకు అంతరిక్ష ప్రయోగాలను తీసుకెళ్లడంలో భాగంగా వారంరోజుల కార్యక్రమాలు ఏర్పాటు చేస్తే, మరో రెండురోజులు పొడిగించక తప్పలేదు. వీటి ఏర్పాట్లకు అంతకుమించిన సమయం పట్టింది. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ వారోత్సవాలలో ఈ సారి వివిధ రాష్ట్రాల గవర్నర్లు, ఒక ముఖ్యమంత్రి కూడా హాజరు కావడంతో ప్రాధాన్యత పెరిగింది. శ్రీహరికోటలో ఇప్పుడు జరుగుతున్న జీఎస్ఎల్‌వీ మార్క్ 3 మారెట్ ప్రయోగం తర్వాత ఒక స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్, మరో పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ అతి త్వరలో జరగనున్నాయి.



# ఒక్కరోజులో కరోనా కేసులు 1537, మృతులు3

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,32,430

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: హైదరాబాద్, అక్టోబర్18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొన సాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1537 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,32,430కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,77,068 మంది కోలుకోగా 26,449మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,913కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,27,900కి చేరగా, 79,76,726మంది వరకు కోలుకున్నారు. 1,48,372మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,17,488కి చేరింది. అందులో 67 ,41,350 మంది కోలుకున్నారు. 71,315మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,66,929కి చేరింది. అందులో 40,23,630మంది కోలుకున్నారు. 40,294మంది మరణించారు. తమిళనాడులోబాధి బడాధితులున్నారు.




# ఇతర పార్టీలను ప్రభావితం చేస్తున్న కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** సుదీర్ఘకాలం పాటు నెహ్రూగాంధీ కుటుంబంనుంచే అధ్యక్షపదవిని కొనసాగించిన కాంగ్రెస్ పార్టీలో సంస్థాగత ప్రజాస్వామ్యం మరింత పునరుద్ధరణ జరగాల్సిన అవసరాన్ని పార్టీ హైకమాండ్ గుర్తించింది. అందులోనూ గాంధీయేతర నేతను ఎన్నుకుంటున్న తరుణంలో పార్టీలోప్రజాస్వామ్య వ్యవస్థ మరింతపునరుద్ధరించాలని, స్వేచ్ఛాయుత వాతావరణం ఏర్పడాలని పార్టీ సీనియర్లనుంచి క్షేత్రస్థాయివరకూ అభిలషిస్తున్నారు. వాస్తవానికి 1978 సంవత్సరంనుంచి చూస్తే 1992, 1998 సంవత్సరాల్లో మినహా అధ్యక్షపదవిని నెహ్రూ గాంధీ కుటుంబానికి చెందినవారే కొనసాగిస్తున్నారు. ఇపుడు పార్టీ అధ్యక్షపదవికి పోటీచేస్తున్న కేరళ ఎంపి, ఉన్నత విద్యావంతుడు శశిథరూర్‌చేస్తున్న వాదన ఇపుడు తెరపైకి వచ్చింది. బ్రిటన్‌లో కన్సర్వేటివ్‌పార్టీ కొత్తనేతను ఎన్నుకుని ప్రధానిగా ఎంపికచేసేందుకు సుదీర్ఘ విధానం కొనసాగించారని, లిజ్‌ట్రస్, రిషిసునక్ వంటివారిమధ్య సుదీర్ఘ చర్చలుజరిపిన తర్వాత ఎంపిక జరిగిందని, అందులోనూ టోరీ పార్టీనుంచి కూడా విశేషసభ్యత్వమెజార్టీతో ఎంపికజరిగిందన్న వాదనను తెరపైకి తెస్తున్నారు. అదేవిధానం ఇపుడు భారత్‌లోను అమలుకావాల్సిన అవసరం ఉందన్నారు. ఇపుడు సంస్థాగత ఎన్నికల పరంగా అధ్యక్ష ఎన్నికలు పార్టీ నాయకుడు మల్లిఖార్జున్‌ఖర్గేవైపే ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నారు. గాంధీకుటుంబానికి ఆయనొక్కడే విధేయుడు కాదని, పార్టీకి క్షేత్రస్థాయినుంచి పనిచేసిన సీనియర్ నాయకులు కూడా గాంధీకుటుంబానికి, పార్టీకి విధేయులేనన్న వాదన వస్తోంది. పి.వి.నరసింహారావు, సీతారామ్‌కేసరిలు మినహా పార్టీ అధ్యక్ష బాధ్యతలు మొత్తం నెహ్రూ గాంధీ కుటుంబాలకు చెందినవారే నిర్వహించారు. వాస్తవానికి సోమవారం వరకూ చూస్తే 137ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షపదవికి కేవలం ఐదు ఎన్నికలు మాత్రమే జరిగాయి. 1939, 1950, 1977, 2000వ సంవత్సరంలో మాత్రమే ఎన్నికలు జరిగాయి. వీరిలో సోనియాగాంధీ సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షురాలిగాపనిచేసారు. రెండుదశాబ్దాలపాటు ఆమె పార్టీ అధినేత్రిగా కొనసాగారు. అందువల్లనే బిజెపి తరచూ వంశపారంపర్య పార్టీగా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ వచ్చేది. అదే బిజెపికి అలాంటి అపప్రథ రాకుండా జాగ్రత్తపడుతూ వచ్చింది. ఈనేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న అధ్యక్ష ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి కీలకమైనవనే చెప్పాలి. గాంధీనెహ్రూ కుటుంబానికి చెందిన సభ్యులెవ్వరూ ఈ పోటీలో లేరు. 25ఏళ్ల తర్వాత పార్టీకి గాంధీకుటుంబయటి వ్యక్తి పదవులు చేపడుతున్నారు. ఇపుడు కాంగ్రెస్ పార్టీ తమకు అంతర్గత ప్రజాస్వామ్యం స్వేచ్ఛ ఎక్కువని ఇతర పార్టీలకు ఒకగుణపాఠంగా చెప్పాలని స్పష్టం అవుతోంది. వామపక్ష పార్టీలు ప్రతిమూడేళ్లకోసారి సమిష్టి నాయకత్వం ఎన్నికకోసం సమావేశం అవుతాయి. ఇతర పార్టీల్లోకూడా తరచూ సర్వసభ్యసమావేశాలునిర్వహించి ఎన్నికల తంతును ముగిస్తుంటాయి. ఇపుడు కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సంస్థాగత ఎన్నికల విధానం ఇతర పార్టీలు కూడా కొనసాగించేందుకు బాటలు వేసినట్లయింది. ఇతర ప్రాంతీయ పార్టీలు సమాజ్‌వాదిపార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్రసమితి, వైఎస్ఆర్ కాంగ్రెస్ వంటి పార్టీలు ఇప్పటికీ కుటుంబ నియంత్రణ సంస్థలుగానే కొనసాగుతున్నాయి.

బిజెపి అయితే తరచూ తన సైద్ధాంతిక గురువుగా ఉన్న రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్‌నుంచి వచ్చే సూచనల ఆధారంగా నాయకత్వ ఎంపికజరుగుతుందనేది జగమెరిగిన సత్యం. పార్టీపరంగా శశిథరూర్‌కు అంతగా ప్రాధాన్యత కనిపించడంలేదన్న వాదనలపై బిజెపి నేత అమిత్ మాల్వీయ చేసిన ట్వీట్‌పై శశిథరూర్‌కూడా ఘాటుగానే స్పందించారు. పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో మీ ప్రమేయం అవసరం లేదని, మీ సొంతపార్టీ వ్యవహారాలు ముందుచూసుకోమని హితబోధచేసారు.

# ఛాన్సలర్‌గా గవర్నర్ నియామకంపై తొమ్మిది మంది ట్రస్టీలు రాజీనామా

**అహ్మదాబాద్, అక్టోబరు 18:** గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవ్‌వ్రత్‌ను మహాత్మాగాంధీ స్థాపించిన గుజరాత్ విద్యాపీఠ్ ఛాన్సలర్‌గా నియమించడంపై నిరసనలు వ్యక్తం అయ్యాయి. అంతేకాకుండా స్వయంప్రతిపత్తికలిగినీ వర్సిటీలో ఇపుడున్న తొమ్మిది మంది గాంధీట్రస్టీలు రాజీనామాచేసారు. గాంధీయేతర ఛాన్సలర్‌ను నియమించి ఆనాటి మహాత్మాగాంధీ అనుసరించిన విలువలకు తిలోదకాలిచ్చారని ఈ సిద్ధాంతాలకోసం వర్సిటీని స్థాపించారో ఇప్పటికీ ప్రభుత్వం వాటిని విస్మరిస్తోందని వారన్నారు. ట్రస్టులో సుమారు 24 మందిసభ్యులున్నారు. 102 ఏళ్ల క్రితం స్థాపించిన ప్రతిష్టాత్మక సంస్థ విద్యాబోధనలో మహాత్మాగాంధీ అనుసరించిన విలువలతోకూడిన సిద్ధాంతాలను కూడా అనుసరిస్తోంది. అహ్మదాబాద్‌లో స్వతంత్రప్రతిపత్తి ఉన్న యూనివర్సిటీగా కొనసాగుతోంది. ఈసంస్థకు మహాత్మాగాంధీ వ్యవస్థాపక ఛాన్సలర్‌గా వ్యవహరించారు. సర్దార్‌పటేల్, డా.రాజేంద్రప్రసాద్; మొరార్జీదేశాయి వంటివారు గాంధీ తర్వాత ఈసంస్థకు ఛాన్సలర్లుగా వ్యవహరించారు. రాజీనామాలుచేసిన తొమ్మిది ట్రస్టీలు సంయుక్తంగా రాసిన లేఖలో రాజకీయ ఒత్తిడితోనే ఇలా నియమించారని, సంస్థ ప్రతిష్ట, చరిత్రను మంటగలుపుతున్నారని అన్నారు. మీఎంపికలో ఉన్న భావన, అందుకు దారితీసిన పరిస్థితులు కూడా మీకు తెలుసని గవర్నర్‌కు విజ్ఞప్తిచేసారు. బోర్డు ట్రస్టీల ఏకగ్రీవ నిర్ణయం కానీ, ఎలాంటిమెజార్టీ అభిప్రాయం కానీ లేకుండానే మీ నియామకం జరిగిందని వారు గుర్తుచేసారు. ఖచ్చితంగా రాజకీయ ఒత్తిడితోనే జరిగిందన్నారు. గాంధీ విలువలకు తిలోదకాలిచ్చినట్లయిందని అన్నారు. ఈ విధానం మీ ప్రతిష్టకు ఎలా గౌరవం చేకూరుస్తుందని గవర్నర్‌కు వారు లేఖరాసారు. స్వయంసాధికారిక మహిళా సంఘం వ్యవస్థాపకురాలు వృద్ధతరం ప్రతినిధి ఎలాబెన్‌భట్ రాజీనామా తర్వాతగవర్నర్ ఆచార్య దేవ్‌వ్రత్‌ను ఛాన్సలర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆమె రాజీనామాను ఆమోదించిన తర్వాత విద్యాపీఠ్‌బోర్డు రాష్ట్ర గవర్నర్‌ను ఛాన్సలర్‌గా ఉండాలనిఆహ్వానిస్తూ తీర్మానంచేసింది. అయితే తొమ్మిది మంది సభ్యులు మాత్రం ఈ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ అందుకు వ్యతిరేకంగా ఓటువేసారు. అయితే మెజార్టీ ఉండటంతో గవర్నర్ దేవ్‌వ్రత్‌ను ఛాన్సలర్‌గా నియమిస్తూ ప్రభుత్వం నోటిఫైచేసింది. అందుకు తగినట్లుగానే గవర్నర్ ఆహ్వానాన్ని మన్నించారు. సుమారు 150కిపైగా విద్యాపీఠ్‌నుంచి రాసిన లేఖలకు ఇప్పటికీ సమాధానం లేదని వారు విమర్శించారు. వైస్‌ఛాన్సలర్ నియమాకంపై పదేపదే విజ్ఞప్తులుచేస్తే రాష్ట్ర ప్రభుత్వం విద్యాపీఠ్‌కు ఉన్న డీమ్డ్ యూనివర్సిటీ హోదాను తొలగించి గ్రాంట్లను నిలిపివేస్తామని ప్రభుత్వం హెచ్చరించిందన్నారు. సభ్యులు నర్సిభాయ్ హాత్లియా, డా.సుదర్శన్ అయ్యంగార్, డా.అనామిక్‌షా, మందాబెన్ పరీఖ్, ఉత్తమ్‌భాయ్‌పర్మార్, చైతన్యభట్, నీతాబెన్ హార్దికర్; మిచేల్ మజగాంవ్‌కర్, కపిల్‌షాలు ఉన్నారు.



# జయలలిత మృతిపై శశికళను విచారించాల్సిందే

## ఆర్ముగస్వామి కమిషన్ కీలక వ్యాఖ్యలు

**చెన్నై, అక్టోబరు 18:** తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత మృతి గురించి ఆర్ముగస్వామి కమిషన్ కీలక విషయాలు వెల్లడించింది. ఆమె మృతిపై దర్యాప్తు జరిపించాలని నివేదికలో పేర్కొంది. జయ మృతిలో ఆమె నెచ్చెలి శశికళ పాత్రనూ ప్రస్తావించింది. ఆమెతో పాటు, మాజీ మంత్రి, మాజీ ఆరోగ్య శాఖ కార్యదర్శి, ఆమె వ్యక్తిగత వైద్యుడిపై విచారణ జరపాలని సూచించింది. జయలలిత 2016లో అనారోగ్యంతో అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆమె మరణంపై అనుమానం ఉందని మాజీ సిఎం పన్నీర్ సెల్వం అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై అప్పటి ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి విశ్రాంత న్యాయమూర్తి ఆర్ముగస్వామి నేతృత్వంలో కమిషన్ ఏర్పాటుచేశారు. ఈ కమిషన్ జయలలిత మృతి విషయంలో పలువురిని విచారించింది. పలు విషయాలను గుర్తించింది. వాటి ఆధా రంగా శశికళ, జయ వ్యక్తిగత వైద్యుడు, శశకళ బంధువైన డాక్టర్ శివకుమార్‌పై దర్యాప్తు జరిపించాలన్నారు.





# సిట్టింగ్‌ల్లోఎక్కువ మందికి ఈసారి నో గ్యారంటీ

## హిమాచల్ ప్రదేశ్ అభ్యర్థుల జాబితాలపై కసరత్తులు షురూ

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల్లో ఈసారి కొందరు సిట్టింగ్ బిజెపి ఎమ్మెల్యేలకు మళ్లీ ఛాన్‌రాకపోవచ్చని తెలుస్తోంది. అలాగే ఇతర పార్టీలనుంచి బిజెపిలో చేరినవారికి సైతం ఈసారి టికెట్లుకష్టమేనని పార్టీ అఅంతర్గతంగా నిర్వహించిన సర్వే ఆధారంగా మాత్రమే అభ్యర్థులకు టికెట్లు జారీచేస్తారని తెలుస్తోంది. మొత్తం 689 స్థానాల్లో 59 స్థానాలను కొన్నిరోజుల్లోనే ప్రకటిస్తారు. ఢిల్లీలోని హర్యానా భవన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఎన్నికల షెడ్యూలును నిర్ణయించారు. అసెంబ్లీ ఎన్నికలకు నవంబరు 12వ తేదీ జరుగుతాయి. ఫలితాలు డిసెంబరు 8వ తేదీ వెల్లడి అవుతాయని అంచనా. గత ఎన్నికల్లో బిజెపి 44 నియోజకవర్గాల్లో గెలిచింది. కాంగ్రెస్ పార్టీని గద్దెదించి 2017లో అధికారం చేపట్టింది. కాంగ్రెస్‌పార్టీ ఈసారి అధికారంలోకి వచ్చేందుకు క్షేత్రస్థాయినుంచి పటిష్ఠంచేసుకుంటూ వస్తోంది. ఈసారి ఆమ్ ఆద్మీపార్టీ కూడా రాష్ట్రంలో పోటీచేసేందుకు నిర్ణయించింది. ప్రధానపార్టీలకంటేముందే హిమాచల్‌లో ప్రచారంషురూచేసింది. పొరుగుననే ఉన్న పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ అధికారం చేపట్టడంతో ఈసారి హిమాచల్‌పై కన్నేసినట్లు తెలుస్తోంది. అంతర్గత సర్వేలో బిజెపి ప్రతి నియోజకవర్గానికి మూడు ప్రాధాన్యతలున్న వారి పేర్లను సూచిస్తూ పోలింగ్ నిర్వహించింది. రహస్య బ్యాలెట్లను నిర్వ హించింది. సిమ్లా, కాంగ్రా, మండి, హమీర్‌పూర్ ప్రాంతాల్లో పోలింగ్ నిర్వహించారు. లెక్కింపు ఢిల్లీలో నిర్వహించారు. పార్టీరాడార్‌లో లేని పేర్లు కూడా ఈపోలింగ్‌లో వచ్చాయి. 15 మందిసభ్యులున్న ఎన్నికల కమిటీ పార్టీచీఫ్ జెపినడ్డా అధ్యక్షతన పనిచేస్తోంది. నడ్డా హిమాచల్‌లో మాజీ మంత్రిగాకూడ ఆపనిచేసారు. వీరితో పాటు టాప్ నేతలు నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్‌షాలు కూడా ఉన్నారు. ప్రస్తుతం చురుకుగాలేని సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వవదని, ఫిరాయింపు దార్లను కూడా పరిగణించవద్దని సూచనలు వచ్చాయి. కొందరు ఎమ్మెల్యేలు తమ స్థానాలను మార్చాలని కోరారు. మరికొందరు సీనియర్లు తమ వారసులకు టికెట్లు ఇవ్వాలని కోరారు. జెపినడ్డా ఢిల్లీనివాసంలోనే హిమాచల్ కోర్‌గ్రూప్ సమావేశం జరిగింది. సర్వేలో వచ్చినపేర్లను హోంమంత్రి సమక్షంలోనే చర్చించారు. ముఖ్యమంత్రి జైరామ్‌ఠాకూర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ అధికారం చేపడతామని చెప్పారు. వృద్ధనేత ప్రేమ్‌కుమార్ ధుమాల్ ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత జైరామ్‌ఠాకూర్‌ను సిఎం పదవి వరించింది.

vaartha.com

# రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా..!



స్టార్ డైరెక్టర్ రాజమౌళి తాజాగా ఆర్ఆర్ఆర్‌తోసక్సెస్ అందుకున్న సంగతి తెలిసిందే. వరల్డ్‌వైడ్‌గాఈ చిత్రం ఆయనకు ఎంతో పేరు తెచ్చిపెట్టింది.. కాగా ఇపుడు ఈయన సూపర్‌స్టార్ మహేష్‌బాబుతో ఓ భారీస్థాయిలో ఓ చిత్రానికి స్క్రిప్టు పనుల్లో బిజీగా ఉన్నారని తెలిసింది.. అంతేకాదు ఈచిత్రం కోసం తాను కూడ ఎంతో కాలంగా సన్నద్ధమై ఉన్నట్టు మహేష్ ఇటీవల ఓ సందర్భంలో పేర్కొన్నారు. ఈచిత్రానికి ఫిజికల్‌గా డిమాండింగ్ అవుతుందని, ఈ చిత్రంలో పూర్తిగా ఆయన కొత్తలుక్‌లోకన్పించబోతున్నారని తెలిసింది.. దీనికి సంబంధించి సన్నాహాలు కూడ మొదలుపెట్టారని సమాచారం.. కాగా ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. ఈచిత్రంలో హీరోయిన్ ఎవరనేది ఇంకా ఫైనల్ కాలేదు.. ఈ ప్రాజెక్టుకు సంబంధించి మరిన్ని విశేషాలు తెలియాలంటే మేకర్స్ రివీల్ చేసేదాకా వెయిట్ చేయాల్సిందే మరి.



# భారీ వసూళ్లతో సెన్సేషన్

కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి ఈఏడాది వచ్చి భారీ హిట్ చిత్రాల్లో 'కాంతారా' కూడ ఉంది.. రిషబ్ శెట్టి ఈచిత్రంలో హీరోగా నటించారు.. అంతేకాదు ఆయనే దర్శకత్వం చేపట్టారు కూడ.. రూరల్ డ్రామాగా రూపొందిన ఈచిత్రం విమర్శకుల ప్రశంసలు కూడ అందుకుంది.. కన్నడగా రిలీజ్ అయి భారీ వసూళ్లతో అదరగొడుతోంది.. ఈచిత్రం డీసెంట్ రిలీజ్‌తోనే గీతా ఆర్ట్స్ నుంచి తెలుగులో రిలీజ్ కాగా అక్కడ కంటే ఎక్కువ ఓపెనింగ్స్‌తో దూసుకుపోతోందని మేకర్స్ తెలిపారు.. మొదటి రెండు రోజుల్లోనే రూ.11 కోట్లకు పైగా ఒక్క తెలుగులోనే వసూలు చేసిందని అంటున్నారు.. హోంబలే ఫిల్మ్స్ నిర్మాణం వహించగా, తెలుగులో గీతా ఆర్ట్స్ బ్యానర్‌పూ ఈచిత్రం విడుదలైంది.






# ఇన్‌స్టాలో 9 మిలియన్ ఫాలోవర్స్

మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ తాజాగా తన ఇన్‌స్టాలో తక్కువ సమయంలోనే 9 మిలియన్ ఫాలోవర్స్‌ను అందుకుని రికార్డు నెలకొల్పారు.. దీంతో ఆయన క్రేజ్ మరింత పెరిగిందని తెలుస్తోంది.. దర్శకుడు శంకర్‌తో ప్రస్తుతం ఓ మూవీ చేస్తున్నారు.

# 'ఊర్వశివో రాక్షసివో' నుంచి 'మాయారే'



సూపర్‌హిట్ చిత్రాలను నిర్మించిన జిఎ2 పిక్చర్స్‌లో రాబోతున్న తదుపరి చిత్రం 'ఊర్వశివో రాక్షసివో'.. ఈచిత్రానికి రాకేశ్ శశి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రంలో శిరీష్ సరసన అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటిస్తోంది. గతంలో రిలీజ్ చేసిన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. సాంగ్‌కు అనూహ్య స్పందన రాబట్టుకుంది.. రాకేశ్ శశి దర్శకత్వం వహించిన ఈచిత్రం నవంబర్ 4న విడుదల కానుంది.. ఈ క్రమంలో మేకర్స్ వరుస అప్‌డేట్స్‌ను ఇస్తున్నారు. ఈసినిమాలోని మాయారే.. అంటూ సాగే సెకండ్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు.. ఈ పాటను కాసర్ల శ్యామ్ రచించారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. జిఎ2 పిక్చర్స్ ధీరజ్ మొగిలినేని నిర్మించారు.. విజయ్.ఎం సహ నిర్మాతగా వ్యవహరించారు.. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు.

# 'శశివదనే' షూటింగ్ కంప్లీట్

గౌరీ నాయుడు సమర్పణలో ఎస్‌విఎస్ కన్‌స్ట్రక్షన్స్ ప్రై.లి , ఏజీ ఫిల్మ్ కంపెనీ పతాకంపై యువహీరో రక్షిత్ అట్లూరి, కోమలీ ప్రసాద్ జంటగా నటిస్తున్న చిత్రం 'శశివదనే'.. మోహన్ ఉబ్బన దర్శకత్వం వహిస్తున్నారు.. అహితేజ బెల్లంకొండ నిర్మాణ సారధ్యంలో గోదావరి నేపథ్యంలో లవ్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది.. కోనసీమలోని అందమైన లొకేషన్లలో 50 రోజులపాటు చిత్రీకరణ పూర్తిచేసుకుంది.. ఈసినిమా మూడు రోజుల ప్యాచ్ వర్క్ మినహా



షూటింగ్ కంప్లీట్ అయ్యింది.. ఈసందర్భంగా చిత్ర నిర్మాత అహితేజ బెల్లంకొండ మాట్లాడారు.. ఈచిత్రాన్ని కోనసీమలో, అమలాపురంలోని సుందరమైన ప్రాంతాల్లో 50 రోజులపాటు చిత్రీకరించామని అన్నారు. అద్భుతమైన అనుభవం, జ్ఞాపకాలను అందించిన కోనసీమ ప్రజలకు ధన్యవాదాలు అని తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ఒక వీడియో క్లిప్‌లో పెద్ద ఎత్తున పొలాలు, చెట్లను సౌందర్యంగా బంధించటాన్ని గమనించవచ్చు.. ఈచిత్రం ప్రేమ సన్నివేశాలు చాలా రీఫ్రెష్‌గా ఉంటాయని మేకర్స్ తెలిపారు.. గోదావరి ల్యాడ్‌స్కేప్ నేపథ్యంలో హై స్టాండర్డ్స్‌తో సన్నివేశాలుంటాయని తెలిపారు. ఈచిత్రంలో రక్షిత్ అట్లూరి మంచి నటన కనబర్చారని మేకర్స్ తెలిపారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని త్వరలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతున్నఈ చిత్రం అన్నివర్గాల ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందని అన్నారు.

# చిన్నారుల సమక్షంలో మెగా హీరో బర్త్‌డే

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోల్లో సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ ఒకరు.. వినూత్న చిత్రాలతో నటిస్తూ అభిమానులను ఆయన అలరిస్తున్నారు. కెరీర్‌లో 15వ చిత్రాన్ని మొదలుపెట్టారు కూడ..



కాగా రీసెంట్‌గా ఆయన బర్త్‌డే సందర్భంగా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.. అభిమానుల నుంచి బర్త్‌డే విషెస్ వెల్లువెత్తాయి .. ఇదిలా ఉండగా ఈ ఏడాది తన బర్త్‌డేకు ఓ ప్రత్యేకత సంతరించుకుంది.. హైదరాబాద్‌లోని ఓ అనాథాశ్రమంలో అక్కడి పిల్లలతో కలిసి ఆయన ఈ వేడుకను జరుపుకోవటం విశేషం.. దీనికి సంబంధించి ఫొటోలు బయటకు వచ్చాయి.. కెరీర్ విషయానికొస్తే తన 15వ చిత్రానికి సంబంధించి ఫస్ట్‌లుక్, టీజర్ విడుదల కానున్నాయి.. వచ్చే ఏడాది వేసవికి ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# జపాన్‌కు పయనం..

మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ , యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలిసి నటించిన భారీ మల్టీస్టారర్ మూవీ ఆర్ఆర్ఆర్..బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లను రాబట్టిన సంగతి తెలిసిందే.. డిజిటల్ ప్రీమియర్‌గా నెట్‌ఫ్లిక్స్‌తోపాటు ఇతర ప్లాట్‌ఫామ్స్‌ల్లో కూడ వరల్డ్‌వైడ్‌గా క్రేజీగా మూవీగా నిలిచింది.. ఈచిత్రం ఇపుడు జపాన్‌లో రిలీజ్ కాబోతోంది.. ఈనెల 21న అక్కడ విడుదల కానుంది.. ఈ చిత్రం ప్రమోషన్స్‌లో భాగంగా రామ్‌చరణ్ తన భార్య ఉపాసన కొణిదెలతో కలిసి అక్కడకు బయలు దేరారు.. వీరిద్దరూ కలిసి ఉన్న ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.. డివివి దానయ్య భారీస్థాయిలో నిర్మించారు..




# విజయ్ దేవరకొండ 'ఖుషి' కబుర్లు



సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా, స్టార్ హీరోయిన్ సమంత హీరోయిన్‌గా చేస్తున్న చిత్రం 'ఖుషి'.. ఇప్పటికే రెండు కీలక షెడ్యూల్స్‌ను పూర్తిచేసుకుందీ చిత్రం.. తాజా సమాచారం ప్రకారం కొత్త షెడ్యూల్ నవంబర్ మొదటివారంలో ప్రారంభం కానుంది.. లైగర్ తర్వాత విజయ్ దేవరకొండ కొంత గ్యాప్ తీసుకుని చేస్తున్న చిత్రమిది.. సెట్స్‌లో పాల్గొనేందుకు ఆయన రెడీ అవుతున్నారు.. లవ్‌స్టోరీగా ఈచిత్రం తెరకెక్కబోతోంది.. ఈచిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు.. విజయ్‌తో ఆయన చేస్తున్న తొలి చిత్రం కావటంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

# ర్యాంకుల పోటీలో నలిగిపోతున్న యువత



ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రావ్య ఫిలిమ్స్ పతాకంపై పి.సునీల్‌కుమార్‌రెడ్డి దర్శకత్వంలో డాక్టర్ ఎల్ఎన్‌రావు , యక్కలి రవీంద్ర బాబు సంయుక్తంగా నిర్మిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'వెల్కమ్ టు తీహార్ కాలేజ్'. ఇంటర్ విద్యావ్యవస్థలో విద్యపేరుతో జరుగుతున్న బందిఖానాని, అరాచకాన్ని సునిశిత హాస్యంతో చిత్రీకరించిన క్యాంపస్ చిత్రమిది.. ర్యాంకుల పోటీలో పడి నలిగిపోతున్న యువత అంతరంగాన్ని వినోదభరితంగా ఆలోచింపజేసేలా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేశారు.. హీరో మనోజ్ నందన్ మాట్లాడుతూ, ఈచిత్రం తన కెరీర్‌లోనే వన్ ఆఫ్‌ది బెస్ట్ మూవీ అన్నారు. సునీల్‌కుమార్‌రెడ్డిగారు కథ చెప్పినపుడు చాలా బాగా నచ్చిందన్నారు. అక్టోబర్ 28న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతుందన్నారు.. ఈచిత్రం చూసిన తర్వాతైనా ఎడ్యుకేషన్ విధానంలో కొంచమైనా మార్పు వస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు. హీరోయిన్ సోనీరెడ్డి, కీలకపాత్ర ధారి ఫణి చక్రవర్తి, నిర్మాత బాపిరాజు, డైరెక్టర్ పి.సునీల్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు.

# శ్రీదేవితో పోల్చొద్దు...



'అతిలోకసుందరి' దివంగత శ్రీదేవి కూతురు జాన్వీకపూర్ నటిస్తున్న తాజా చిత్రం 'మిలీ' ట్రైలర్ విడుదలైంది..ఈచిత్రంలో జాన్వీ ఓ కోల్డ్ స్టోరేజ్‌లో కూరుకు పోయే అమ్మాయి పాత్రలో కన్పించనుంది.. ట్రైలర్‌లో జాన్వీ నటనపై పలువురుప్రశంసలు కురిపిస్తున్నారు.ఆమె పాత్రల ఎంపికలో తల్లి శ్రీదేవి తలపిస్తోందంటూ ప్రశంసిస్తున్నారు .తాజాగా ఈ ప్రశంసలపై జాన్వీ తండ్రి బోనీకపూర్ ఒకింత అసహనం వ్యక్తంచేశారు. 'శ్రీదేవితో జాన్వీని పోల్చొద్దు..' అంటూ పేర్కొన్నారు. శ్రీదేవి ఒక లెజండరీ నటి, ఆమెతో జాన్వీని పోల్చటం తగదు,. అయితే పోలిక హుందాగా ఉండాలని అన్నారు. ఒక లెజెండ్‌తో పోల్చేటపుడు చాలా విషయాలు పరిగణ లోకి తీసుకోవాలని బోనీకపూర్ సూచనగా పేర్కొన్నారు. అలాగని జాన్వీని తక్కువ చేయటం కాదంటూ, ఆమె తన కంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకునే ప్రయత్నాల్లో ఉందన్నారు.

# 'నేను స్టూడెంట్ సార్' సముద్రఖని క్యారెక్టర్



యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ యాక్షన్‌థ్రిల్లర్ 'నేను స్టూడెంట్ సార్'.. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం2గా వస్తున్న ఈచిత్రాన్ని సతీష్ వర్మ నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు రాకేష్ ఉప్పలపాటి దర్శకత్వం వహించారు. ప్రొడక్షన్ బాబ్యనర్ నుంచి వచ్చిన మొదటి సినిమా నాంది మాదిరిగానే ఈచిత్రం కూడ యూనిక్ కాన్సెప్ట్‌తో రిచ్ మూవీగా రూపొందుతోంది... దర్శ కుడు కృష్ణ చైతన్య కథను అందించారు.. చిత్ర నిర్మాతలు పోస్టర్ల ద్వారా చిత్రంలో ప్రధానపాత్రలను పరిచయం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అర్జున్ వాసుదేవన్‌గా నటిస్తున్న సముద్రఖని ఫస్ట్‌లుక్‌ను మంగళవారం విడుదల చేశారు.. పాత్ర పేరు సూచించినట్టుగా సముద్రఖని హీరోయిన్ అవంతిక తండ్రిపాత్రలో కన్పిస్తున్నారు.. అవంతిక పాత్ర పేరు శృతివాసుదేవన్‌గా ఇదివరకే పరిచయం చేశారు.ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో సముద్రఖని సీరియస్‌గా నడిచి వస్తున్న పోలీసు అధికారిగా కన్పించారు. సముద్రఖని వెనుక పెద్ద సంఖ్యలో విద్యార్థుల సమూహం కూడ గమనించవచ్చు.. సునీల్‌కూడ కీలకపాత్రలో నటిస్తున్నారు. మహతిస్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. సినిమా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉంది.. త్వరలో విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.

# 'అహింస' నుంచి 'కమ్మగుంటదే' పాట



క్రియేటివ్ జీనియస్ డైరెక్టర్ తేజ, అభిరామ్ అరంగేట్రం చేస్తున్న యూత్‌ఫుల్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ అహింస.. ఈచిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి.కిరణ్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ఫస్ట్‌సింగిల్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి కమ్మగుంటదే. పాటను నాచురల్‌స్టార్ నాని విడుదల చేశారు. ఆర్పీ పట్నాయక్ జానపద మెలోడీ స్టైయిల్‌లో కంపోజ్ చేశారు.. వినగానే మనసుని ఆకట్టుకునేలా ఈ పాట ఉంది.. అభిరామ్, గీతికా మధ్య కెమిస్ట్రీ చూడముచ్చటగా ఉంది.. కాలభైరవ , కీర్తన శ్రీనివాస్ ఈపాటను లవ్లీగా ఆలపించారు. చంద్రబోస్ సాహిత్యం అందించారు. త్వరలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

# ప్రియమణి 'డాక్టర్ 56' ఫస్ట్‌లుక్



జాతీయ అవార్డు గ్రహీత ప్రియ మణి తాజాగా పలు సినిమాలు, బుల్లితెర కార్యక్రమాలతో బిజీగా ఉన్నారు.. తాజాగా ఆమె నటిస్తు న్న చిత్రం 'డాక్టర్ 56'.. శ్రీలక్ష్మి జ్యోతి క్రియేషన్స్ ఈమూవీని




ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఇదిలా ఉంటే ఇదే బ్యానర్ నుంచి వర ఐపిఎస్, ఛేజింగ్ సినిమాలు త్వర లో విడుదల కానున్నాయి.. కాగా డాక్టర్ 56కు ప్రవీణ్ కథ, కథనాలు అందించారు. రాజేష్ ఆనందలీల దర్శకత్వం వహించారు.. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఈ మూవీని ఫస్ట్‌లుక్‌ను మంగళ వారం మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ద్వారా విడుదల చేశారు.. పోస్టర్‌ను పరిశీలిస్తే ప్రియమణి ట్రెండీలుక్‌తో ఆకట్టుకున్నారు.. హరిహర పిక్చర్స్ పై ఈచిత్రాన్ని ప్రవీణ్‌రెడ్డి.టి నిర్మిస్తున్నారు.. నోబిన్‌పాల్ సంగీతం అందిస్తు న్నారు.. ఈచిత్రంలో ప్రియమణితో పాటు ఇతర ముఖ్యపాత్రల్లో ప్రవీణ్,చ దీపక్ రాజ్‌శెట్టి రమేష్ భట్, యతిరాజ్, వీణా పొన్నప్ప, మంజునాథ్ హెగ్డే, స్వాతి తదితరులు నటిస్తున్నారు. త్వరలో షూటింగ్ ముగించుకుని ట్రైలర్, రిలీజ్ డేట్‌కు సంబంధించి అప్‌డేట్స్ రానున్నాయి.

18-10Pg7exHMNWJQE:Layout 1 10/19/22 12:13 AM Page 1



# వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన మంత్రి విడదల రజని



**నాదెండ్ల (పల్నాడుజిల్లా), అక్టోబరు18,ప్రభాతవార్త:** మండలంలోని ఇటీవల కురుస్తున్న భారీవర్షాలకు దెబ్బతిన్న మిర్చి, ప్రత్తిపంటలను మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రైతులకు ఎంతో మేలుచేకూరుతుందని తెలిపారు. గ్రామ గ్రామాన రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతు భరోసా పథకం ద్వారా అన్నదాతలకు ఎటా రూ13,500 ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు. ఉచితంగా బోర్లు వేయిస్తున్నామని, అన్నదాతలకు ఉచితంగా 9గంటలు విద్యుత్‌ను అందిస్తున్నామని మంత్రి వివరించారు. పంటలకు గిట్టుబాటు ధర లేదనేమాట ఈ 3సంవత్సరాలలో ఎదురుకాలేదన్నారు. పంట కొనుగోళ్లను కూడా ఆర్‌బికె ద్వారానే చేపడుతున్నామని తెలిపారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు జగనన్న తీసుకువచ్చారన్నారు. భారీ వర్షాలు, అనుకోని విపత్తుల వల్ల పంట నష్టం జరిగిన ప్రతిసారి పరిహారం అందచేసిన మనసున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. పంట పొలాలను పరిశీలించటానికి చంద్రబాబు నాయుడు పల్నాడు జిల్లాలో పర్యటనకు ఏ ముఖం పెట్టుకొని వస్తున్నారని మం త్రి ప్రశ్నించారు. చంద్రబాబు అధికారంలో ఉండగా రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని ఆమె విమర్శించారు. రైతులకు రుణాలు మాఫీచేస్తానని హామీ ఇచ్చి అన్నదాతలను మోసం చేసిన చరిత్ర చంద్రబాబుదన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు,మండల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమాలతో చారిత్రాత్మక పరిపాలన

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వినూత్న సంక్షేమ పథకాలతో చారిత్రాత్మక పరిపాలన అందిస్తున్నారని



ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. మంగళవారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 8వ వార్డు సచివాలయం పరిధిలోగల విలియంపేట, పద్మావతినగర్‌లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నియోజకవర్గ వైఎస్‌ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధికర-సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలిస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో ఏముఖ్యమంత్రి అమలుచేయలేనన్ని సంక్షేమ పథకాలను జగన్మోహనరెడ్డి ఇక్కడ అమలుచేస్తున్నారన్నారు. అర్హతే ఆధారంగా ఎలాంటి తారతమ్యాలులేకుండా సుపరిపాలన అందిస్తుంటే చంద్రబాబునాయుడు ఓర్వలేక అర్థంలేని ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. నేడు ప్రతి ఇంటికి లక్ష నుండి పది లక్షల రూపాయలకు పైగా లబ్ధి జరుగుతుందన్నారు.

పద్మావతినగర్‌లో పైపులైన్ మరమ్మతులు జరుగున్న సందర్భంలో నీటి సమస్యతో ఇబ్బందిపడుతున్నారని తెలియటంతో మున్సిపల్ అధికారుల ద్వారా వీధిలో బోరింగ్ పంపు ఏర్పాటుచేసినట్లు వివరించారు. కాగా కార్యక్రమంలో కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, నియోజకవర్గ వైసిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, వైసిపి పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్, వైసిపి అనుబంధ విభాగాల నాయకులు బత్తుల రామారావు, చేని కుమారి, ఆవాల భవానిప్రసాదు, లాహోరి బద్దునాయక్, మునిని రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కాగా పట్టణంలోని 15, 18 వార్డులలో వైఎస్‌ఆర్‌సిపి పట్టణ వార్డు కమిటీలను ఎన్నిక చేసినట్లు నియోజకవర్గ వైసిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు ప్రకటించారు. 2024 ఎన్నికల్లో పార్టీని గెలిపించే లక్ష్యంగా కృషిచెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు.

# సైబర్ ఫ్రాడ్ కేసుల్లో నైజీరియన్లకు మూడు సంవత్సరాలు జైలుశిక్ష

## ఒక్కొక్కరికి రూ.28వేలు జరిమానా

**కర్నూలుక్రైమ్,అక్టోబర్,18,ప్రభాతవార్త :**-కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసులో నేరారోపణ ముగిసింది ఇందులో ఏ1 నుండి ఏ3 నైజీరియన్లు ఏ4అండ్ ఏ5మణిపూర్ కు చెందినవారు.వారు ఈ కేసుల్లో ఇప్పటికే దోషులుగా నిర్ధారింపబడి శిక్ష విధించబడ్డారు.తీర్పులో ఏ1 నుండి ఏ3 వరకు ముద్దాయాలను విదేశీయుల చట్టం 1946సెక్షన్ 5ఆఫ్ ఫారినర్స్ యాక్ట్ 1939ఆర్/డబ్ల్యూ రూల్స్ 5మరియు 6 ఆఫ్ ఫారినర్స్ 1992మేరకు దోషులుగా నిర్ధారించి మూడు సంవత్స రాల జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి రూ.28 వేలు చొప్పున జరిమానా విధించారు.భారతదేశంలో సైబర్ ఫ్రాడ్ కేసుల్లో నైజీరియన్లు దోషులుగా నిర్ధారించబడిన సైబర్ ఫ్రాడ్ కేసుల్లో నైజీరియన్లు మొట్ట మొదటి కేసు బహుశా ఇదే కావచ్చు.ఈ కేసును దర్యాప్తు చేయగా ఎమ్మిగనూరు న్యాయమూర్తి కేసు విచారణ జరిపి ముద్దాయాలకు శిక్షను విధించారు.

# అరసవెల్లికి పాదయాత్రగా వెళుతున్న రైతులపై వైఎస్సార్సీ నేతల దాడి అమానుషం : మాజీ మంత్రి పత్తిపాటి

**చిలకలూరిపేట (పల్నాడు జిల్లా), అక్టోబరు18,ప్రభాతవార్త:** అమరావతి ఏకైక రాజధానిగా ఉండాలని కోరుతూ అరసవెల్లికి హైకోర్టు అనుమతితో పాదయాత్రగా వెళుతున్న రైతులపై వైసిపి యంపి మార్గాని భరత్ సమక్షంలో రాజమండ్రిలో కుర్చీలతో, వాటర్ బాటిల్స్‌తో దాడిచేయటం అమానుషమని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం తన నివాసంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న మహిళా రైతులపై విచక్షణారహితంగా దాడిచేయటం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మంటకలసిపోయిందన్నారు. అమరావతి రైతు సోదరులు తరతరాలుగా వారికి వచ్చిన భూమిని రాజధాని అమరావతికి ఇవ్వటమే కాకుండా ఆనాడు అన్ని రాజకీయపార్టీ అమోదంతోటే ఇవ్వటం జరిగిందన్నారు. వారు రాష్ట్రంలోని 5కోట్ల మంది ప్రజలకు ఉపయోగంగా ఉంటుందనే ఉద్దేశంతో భూములు ఇచ్చారన్నారు. వాటిని కాపాడటం కోసమే ఈ రోజున రైతులు మహపాదయాత్రను చేపట్టటం జరిగిందన్నారు. వారికి పార్టీలకు అతీతంగా ఇప్పటివరకు అన్ని నియోజకవర్గాలలో ప్రజలు, రైతులు నీరాజనాలు పలుకుతుంటే ఓర్చుకోలేని ముఖ్యమంత్రి తమ పార్టీ నాయకులను, మంత్రులను రెచ్చగొట్టి వారిపై దాడిచేసే విధంగా ఉపిగొల్పటాన్ని ప్రత్తిపాటి తీవ్రంగా ఖండించారు. కొద్ది కాలంలోనే ఈ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని ప్రత్తిపాటి వివరించారు. అదేవిధంగా కడప జైలులో ఉన్న పార్టీ నాయకులను పరామర్శించటానికి టిడిపి జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్‌ను కూడా అడుగడుగునా పోలీసులు అడ్డుకున్నారంటూ ఖండించారు. కడపలో పార్టీ నాయకుడు లోకేష్‌బాబును కలవకుండా ఉండటాని అందరిని ముందస్తు అరెస్టులు చేశారన్నారు. 700 మంది పోలీసులను రంగంలోకి దించి లోకేష్ పర్యటనను అడ్డుకోవటాన్ని ప్రత్తిపాటి ఖండించారు. రాష్ట్రంలో ప్రత్తి, మిర్చి పంటలు వేసి తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. మిర్చి రైతుకు ఎకరాకు రూ50వేలు, ప్రత్తి రైతుకు ఎకరాకు రూ40వేలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. రైతు ప్రభుత్వం అని గొప్పగా చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నష్టపోయిన పంటలను పరిశీలించి వాటికి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని, మళ్లీ రైతులు రెండవ పంట వేసుకునే విధంగా విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

'నేడు చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి'

బారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను పరామర్శించటానికి బుధవారం ఉదయం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు 9గంటలకు వస్తున్నారని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం తెలిపారు. జాతీయరహదారిపై తిమ్మాపురం వద్ద నుంచి నాదెండ్ల, చందవరం, సాతులూరు మీదుగా నరసరావుపేట నియోజకవర్గం వెళతారని ప్రత్తిపాటి వివరించారు. ఈ మద్యలో నాదెండ్ల మండలంలో పొలాలలో దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలిసా్తరని, నాదెండ్ల గ్రామంలో రైతులను ఉద్దేశించి మాట్లాడతారని ప్రతి్పాటి తెలిపారు. కావున పంటలు నష్టపోయిన రైతులు పార్టీలకు అతీతంగా ఈ పర్యటనలో పాల్గొనాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. అదేవిధంగా ఉదయం 8 గంటలకు ప్రత్తిపాటి నివాసం నంచి భారీగా ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలతో తిమ్మాపురం వద్దకు భారీర్యాలి నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ తెదేపా నేతలు తెలిపారు.

# ఎసిబి వలలో వేములవాడ మున్సిపల్ కమిషనర్

## లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన వైనం

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలో ఏసీబీ అధికారులకు మరో అవినీతి చేప చిక్కింది. వేములవాడ మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్‌రావు లం చం తీసుకుంటూ ఏసీబీ అధికా రులకు మంగళవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. మీడి యాతో ఏసీబీ డీఎస్పీ భద్రయ్య మాట్లాడుతూ 5 కోట్ల రూపా యలతో నిర్మిస్తున్న వెజ్ మార్కెట్ కాంట్రాక్టర్ మహేష్ వద్ద సూపర్ వైజర్‌గా పనిచేస్తున్న సత్యం అనే వ్యక్తి నుండి డబ్బులు డిమాండ్ చేసిన విషయం నిర్ధారణ అయిందన్నారు. నవంబర్ వరకు కూరగాయల మార్కెట్‌ను సిద్ధంగా ఉంచాలని ఉన్న తాధికారులు ఆదేశించడంతో కాంట్రాక్టు పొడగింపు కోసం మున్సిపల్ కమిష నర్‌ను సదరు కాంట్రాక్టర్ ఆశ్రయించాడన్నారు. పనుల పొడగింపు కోసం కమిషనర్ కాంట్రాక్టర్‌ను 50 వేల రూపాయలు డిమాండ్ చేశాడని తెలిపారు. ఈ నేపథ్యంలో కాంట్రాక్టర్ ఏసీబీ పోలీసులను ఆశ్రయించగా ఏసీబీ రంగంలోకి దిగారు. మంగళవారం ఉదయం వేములవాడ మున్సిపల్ కార్యా లయం కమిషనర్ కాంట్రాక్టర్ సత్యం నుండి రూ. 30వేలు తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామన్నారు. కరీంనగర్‌లోని ఆయన నివాసంలో కూడా సోదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పూర్తి విచారణ అనంతరం కేసు నమోదుచేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

**అవినీతిపరుల సమాచారం అందించాలి: ఎసిబి డిఎస్పీ భద్రయ్య**

ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది ప్రజాసమస్యలు పరిష్కరించడానికి లంచం డిమాండ్ చేస్తే ఆ సమాచారాన్ని నిర్భయంగా ఇవ్వండి. ప్రభుత్వం ప్రజాసేవ చేసేందుకే వేతనం అందిస్తోంది. కొంతమంది అధికారులు, సిబ్బంది అవినీతికి అలవాటుపడి ప్రజల నుండి డబ్బులు వసూ లు చేస్తున్నారు. పట్టుబడిన శ్యాంసుంద్‌రావుపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎసిబి డిఎస్పీ భద్రయ్య అన్నారు.

# బిఎఫ్-7 కొత్త వేరియంట్

ఆ రాష్ట్రంలోని బయోటెక్నాలజీ పరిశోధక కేంద్రం ఈ వేరియంట్‌ను ఒమిక్రాన్ స్పాన్‌గా వెల్లడించింది. గతం వేరియంట్లకంటే వేగంగాను, వ్యాక్సిన్లనుసైతం తట్టుకునిమరీ సోకుతుందని కేంద్రం వెల్లడించింది. బిఎ2, బిఎ5 కంటే శక్తివంతంగాను, వేగంగాను సోకుతుందని పరిశోధకులు చెపుతున్నారు. అలాగే మహారాష్ట్రలోకూడా కొత్తవేరియంట్‌ను గుర్తించారు. ఎక్స్‌బిబిగా ఆరోగ్యశాఖ వెల్లడించింది. రాష్ట్రంలో దీనికితోడు రోజువారి కరోనా కేసులు మళ్లీ విజృంభిస్తున్నాయి. ఎక్స్‌బిబి వేరియంట్ కోవిడ్ వైరస్‌ను మొట్టమొదటిసారి గుర్తించడంతో కేసులు రానున్నరోజుల్లో మళ్లీపెరుగుతాయని హెచ్చరించింది. పండగసీజన్లు, శీతాకాలం కావడంతో ఈ కొత్తవేరియంట్‌కారణంగా మరింతగా కేసులు ఉధృతం అవుతాయని రాష్ట్ర ఆరోగ్యశాఖ హెచ్చరించింది. ఇప్పటికే మహారాష్ట్రలో 17.7శాతం కేసులుపెరిగాయి. ఎక్స్‌బిబి వేరియంట్ రాష్ట్రంలో గుర్తించామని, బిఎ 2.75 తరహాలోనే రోగనిరోధకశక్తిని నశింపచేస్తుందని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. బిఎ 2.3.20, బిక్యూ.1 వేరియంట్ వైరస్‌లు కూడా రాష్ట్రంలోనే వెలుగులోకి వచ్చాయి. దేశంలోనే ప్రప్రథమంగా ఎక్‌బిబి వైరస్ మహారాష్ట్రలో వెలుగుచూసినట్లు తేలింది. ఈనెల 10నుంచి 16 తేదీలమధ్యలోనే 17.17శాతం కేసులుపెరిగాయి. థాణె, రాయ్‌గడ్, ముంబయి నగరాల్లోనే ఈకేసులు ఎక్కువ ఉన్నట్లు వెల్లడించింది. అయితేఈ పెరుగుదల మరింత కొనసాగుతుందని వెల్లడించారు. బిఎ 2.75 ఒమిక్రాన్ సబ్ వేరియంట్ కేసులు ఈ కాలంలో కొంత తగ్గాయి. బిఎ2.75 ఒమిక్రాన్ ఉపవేరియంట్‌గా ఉంది. 95శాతంనుంచి ఇపుడు 76శాతానికితగ్గిందని హెల్త్ విభాగం హెచ్చరించింది. చిన్నపాటి ఫ్లూ వంటి లక్షణాలు కనిపించినా ప్రజలునిర్లక్ష్యంచేయవద్దని వైద్యులనుసంప్రదించాలని సూచించింది. ఇతరత్రా దీర్ఘకాలిక వ్యాధులతో ఉన్న వారైతే మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, బహిరంగప్రదేశాలు పర్యాటకప్రదేశాలకు వెళ్లేసమయంలో మాస్క్‌ధారణ తప్పనిసరి అని తెల్చారు. ఇన్‌ఫ్లుయేంజా తరహా అస్వస్థతతో ఉన్నవారు బయటికి రాకపోవడమే మంచిదని వైద్యఆరోగ్యశాఖ బులిటెన్ విడుదలచేసింది.

# సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మళ్లీ డి. రాజా

నుంచి ప్రతినిధుల సభలు జరిగాయి.వివిధ దేశాలనుంచి కమ్యూనిస్టు.సోషలిస్టు ప్రతినిధులు 17వ మంది.దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన సిపిఐ పార్టీకి చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సభలో సౌహార్ద్ర సందేశం ఇచ్చేందుకు సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారామ్ ఏచూరి హాజరయ్యారు. దేశంలో బిజెపికి వామప్రజాతంత్ర పార్టీల ఐక్యత అవసరమని స్పష్టం చేసారు.సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బి జాతీయ నాయకులు డి,దేవరాజన్ , సిపిఐ జాతీయ పార్టీ కార్యదర్శి అమర్‌జిత్‌కౌర్,మరో కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ తదితరులు మాట్లాడారు.సియా ఉపఖండంలో మతతత్వ శక్తులను పారద్రోలేందుకు బంగ్లాదేశ కమ్యూనిస్టు కృషి చేస్తున్నారని ఆ దేశ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు మహామ్మద్‌షా ఆలం తెలిపారు.కూబ్యా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు అలుగ్జాండిరియా సిమాన్ కాన్ మారిన్ ప్రెంచి కమ్యూనిస్టు పార్టీ నాయకురాలు లీ గొరిరెక్ మెలిని రష్యా దేశ కమ్యూనిస్టు పార్టీ నేత రోమన్‌కోనోనెన్‌కోలు పాల్గొన్నారు. కోరియా వర్కర్స్ పార్టీ పార్టీ కొరియాదేశ నేత చోహుయ్ చోల్ .సీపీఐ పూర్వపు ప్రధాన కార్యదర్శి ప్రతినిధుల సభల్లో తమ కేటాయించిన సదస్సులో చరి ్చంచారు..మోదీ హయంలో దేశ ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నం, భూకుంభకోణంపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ డిమాండ్ చేసారు..కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు అనుకూల రీతిలో పనిచేస్తోందన్నారు. సిపిఐ మరో జాతీయ కార ్యదర్శి అతుల్ కుమార్ అంజన్ మాట్లాడుతూ అమరావతి రాజధాని తీర్మానంపై చేసారు. సిపిఐ శత వ్యవస్థాపక దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలని,విశాఖ ఉక్కును ప్రైవేటీకరించకూడదని,డిఫెన్స్ ఫ్యాక్టరీలను కార్పొరేషన్‌లూ మార్చే ప్రక్రియను ఉపసంహరించాలని, ప్రభుత్వరంగాన్ని ప్రవేటు చేయరాదని,అందరికి ఆరోగ్యం ప్రాథామిక హక్కుగా మార్పుచేయాలని, కార్మిక హక్కులను పరిరక్షించాలని, బ్యాంకింగ్ రంగాన్ని పటిష్ట పర్చాలని డిమాండ్ చేస్తూ అనేక కీలక తీర్మానాలు ఈ సభలో ఆమోదించారు.చివరి రోజున జాతీయ సమితి కార్యవర్గం,కార్యదర్శి వర్గ ్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది.డి.రాజా తిరిగి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.పార్టీ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు.అయిదు రోజుల పాటు సిపిఐ మహాసభల ప్రాంగణంలో తమ ప్రదర్శనతో ఆలరించిన కళాకారులను ఎపి సిపిఐ సమితి కార్యదర్శి కె.రామకృష్ణ ఘనంగా సన్మానించారు.డి,రాజా ముగింపు ప్రసంగంతో సభలు ముగిసాయి.దేశంలో మైనార్టీలను.షెడ్యుల్ కులాలను భారతీయ జనతా పార్టీ నిర్వీర్యం చేస్తుందన్నారు.ఎంతో మంది కమ్యూనిస్టులు దేశం కోసం ప్రాణాలర్పించారు. దేశానికి కేరళ పరిపాలన నమునా రావాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పెట్టుబడుదారులకు.,బహుళ జాతి కంపెనీలకు దాసోహం చేస్తున్నారన్నారు.అంబానీ,అదానీలతో కుమ్మక్కయ్యారన్నారు.కోవిడ్ సమయంలో ప్రజలను కేంద్రం గాలికి వదిలేసిందన్నారు.పబ్లిక్ సెక్టార్‌లను పూర్తిగా ప్రైవేట్ పరమవుతున్నాయన్నారు.దేశ ఆర్థికాభివృద్ధి అంటే ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేయటమా? అని రాజా ప్రశ్నించారు.మోడీ పగలు,రాత్రి ప్రైవేట్ సంస్థల కోసం పనిచేస్తున్నారన్నారు.యువతకు మోదీ ఎన్నికల్లో ఇచ్చిన ఉద్యోగాల హామీ ఏమైందన్నారు.ఆర్‌ఎస్‌ఎస్ హిందూ,హిందీ,హిందుస్తాన్ అనే పదాలతో మత విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. భారతీయ జనతా పార్టీ.ఆర్‌ఎస్‌ఎస్‌కు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. దశంలో ఎన్నో వనరులున్న వాటిని వినియోగించుకోవడంలో భారతీయ జనతాపార్టీ పూర్తిగా విఫలమైందన్నారు. రాజ్యాంగంలో ఉన్న సమాన్వతం దేశంలో అమలు కావట్లేదన్నారు మోడీ, అమిత్‌షాలు మతతత్వ విధానాలను ప్రోత్సహించడం ద్వారానే అధికారాన్ని చేపట్టాలని భావిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను కుడా కూలద్రోసి,తమ అనుకూల శక్తులకు అప్పగించేందుకు అన్ని విధానాలను అవలంభిస్తున్నారన్నారు.. దేశం భారతీయ జనతా పార్టీకి కమ్యూనిస్టు పార్టీలు మాత్రమేనన్నారు. భారతీయ జనతాపార్టీ రూపకల్పన దిశలో జాతీయ సభలు వేదికగా సమాయత్వం అవుతామని స్పష్టం చేసారు.సభలు ముగింపు సందర్భంగా డీ.రాజా.సిపిఐ నారాయణ తదితరులు చేయిపెట్టి లక్ష్య సాధనంలో ముందుకు సాగుతామని ప్రతిన చేస్తూ చేయి.చేయిపట్టి ప్రజలకు అభివాదం చేసారు.ఈ సభల్లో అయిదు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్తేజ పూరిత వాతావరణంలో జరిగాయి.అయిదు రోజుల పాటు సిపిఐ నిర్వహించిన ఈ సభలతో విజయవాడ నగరం ఏరుపు ఎక్కింది.సభలకు ఇతర వామపక్షాల నుంచి సంఘీభావత రావడంతో కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకుంది.

### రాష్ట్రంలో జంగిల్ రాజ్

రాష్ట్ర నాయ కుడు అచ్చెన్నాయుడు అక్రమ కేసులు పెట్టి వేధిం చారన్నారు. అంతేకాకుండా అయ్యన్న మాట్లాడితే కేసు, నిలబడినా కేసు పెడుతున్నారని, చింతమనేని కారు ఎక్కినా, దిగినా కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. సీఎం సొంత నియోజకవర్గంలో నాగమ్మ అనే దళిత మహిళను చంపేస్తే ఆమె కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన తెదేపా నాయకులు ఎంఎస్.రాజుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారన్నారు. వివేకా కుమార్తెకు న్యాయం చేయాలని కోరినందుకు బీటెక్ రవిపై పెట్టిన కేసులకు లెక్కే లేదన్నారు. అంతర్జాతీయ టెర్రిస్టుల మాదిరి రన్‌వేపై అరెస్టు చేశారన్నారు. ప్రొద్దుటూరులో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి చేసిన పాపమేమిటో సీఎం జగన్ తెలపాలని ప్రశ్నించారు. అనంతరం రోడ్డు మార్గంలో ప్రొద్దుటూరుకు వెళ్లి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి భార్య, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ప్రొద్దుటూరు నుంచి కడప విమానాశ్రయం చేరుకొని ప్రత్యేక విమానంలో విజయవాడకు బయలుదేరారు.

## పవన్ ప్యాకేజి స్టారే, దత్తపుత్రుడే

చంద్రబాబుకు నువ్వు దత్తపుత్రుడువి అని నీ యంతట నువ్వే బయట పడతావు,నిజం మాట్లాడితే ఉక్రోశం దేనికి సోదరా అంటే, అది నీకు బూతులా విన్పించిందా! ప్రతిసారి కులం పేరు ఎత్తేది నువ్వే. ఇప్పుడు సన్యాసిన్నర సన్యాసిగా మారిపోయా వన్నారు.సన్యాసి నీ నాలుక చీరేస్తా అని నేను అనలేనా? కానీ నాకు సంస్కారం అడ్డువస్తోంది. కాపులను మేము కాదు నువ్వు చులకన చేయకు. గతంలో వారిని చంద్రబాబు అండ్‌కో ఏమీ అన్పిం చావో గుర్తు తెచ్చుకో అన్నారు.తన పార్టీకి కాకుండా మరో పార్టీకి ఓటు వేయమని చెప్పే నువ్వు ప్యాకేజీ స్టార్‌వి కాక ఏమైవుతావో చెప్పాలన్నారు.రాష్ట్రంలో రాజకీయ ముఖ్యచిత్రం మారుతుందంటే నువ్వు బిజెపిని వదిలేసినట్లే అని అర్థమవుతుందన్నారు.టీడీపీతో పొత్తు పెట్టుకున్నట్లే అన్నారు.చంద్రబాబు కాళ్ళు పిసకను బూట్లు నాకను అని పవన్ చెప్పాలన్నారు.నీ వాగుడుకు మాకు ఆగ్రహం రాదా అన్నారు.నీకు రాజకీయాలో ఇమిడే శక్తి లేక కులాలను అడ్డుతేస్తావేందుకో ఆలోచించు అన్నారు.మేము చెప్పులతో తిప్పి కొట్టలేని దమ్ము లేనోళ్ళం కావు,.నువ్వు ఒక్క చెప్పు తీసావు మా దగ్గర రెండు చెప్పులున్నాయన్నారు.నీ మెదడుతో ఆలోచించడం నేర్చుకో.వాస్తవాలు తెలుస్తాయన్నారు.ఫ్యాకేజీ కోసం నీ పరువు తీసుకోవడమే కాక,అందరి పరువు తీయకని హితవు చెప్పారు.నీకు దమ్ముంటే,పౌరుషం ఉంటే వచ్చే ఎన్నికల్లో 175 స్థానాలకు ధైర్యంగా పోటీ చేయి.నిన్ను ఫ్యాకేజీ స్టార్ అన్నందుకు క్షమాపణ చేబుతానన్నారు.

# మతిస్థిమితంలేని మహిళను హత్యచేసిన నేరంపై పదేళ్ల జైలు శిక్ష, పదివేల జరిమాన

**జగ్గయ్యపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త** మతి సరిగాలేని ఒక మహిళ తిట్టినందుకు క్షణికావేశంలో ఆమెను కొట్టి నెట్టివేయటంతో తలకు తీవ్రగాయమై మృతి చెందిన సంఘటనలో ప్రాసిక్యూషన్ వారు తగిన సాక్ష్యాధారాలను కోర్టులో ప్రవేశపెట్టగా నిందితుడు కాటిఘర్ మోహన్ (60)కు హత్యచేసిన నేరంపై పదేండ్ల జైలు శిక్ష పదివేల జరిమానను జడ్జి విధించినట్లు చిల్లకల్లు ఎస్ఐ సిహెచ్ చినబాబు మంగళవారం వెల్లడించారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం 2016 ఏఫ్రిల్ 24వ తేదీన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామంలో ఈసంఘటన జరిగింది. చిల్లకల్లు గ్రామానికే చెందిన గడ్డం అనుమాయమ్మ (40) మతి సరిగా లేకపోవటంతో భర్త వదిలివేశాడు. దీంతో ఆమె అదే గ్రామంలోని తన పుట్టింటికి వచ్చి ఉంటోంది. ఆమె అప్పుడప్పుడు అందరిని తిట్టి ఇబ్బంది పెడుతోంది. నిందితుడు కాటిఘర్ మోహన్‌ను తిట్టిన సందర్భంలో నిందితుడు ఆమెను కొట్టి బలంగా తోసివేశాడు. దీంతో తలకు బలమైన గాయం కాగా ఆమె మృతి చెందింది. ఆమె తమ్ముడు గాలం సంజీవరావు ఇచ్చిన ఫిర్యాదుతో చిల్లకల్లు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. అప్పటి సిఐ కేసు దర్యాప్తు జరిపారు. ఫిర్యాది తరపున జిల్లా కోర్టు పిపి ఇ రంగారావు కోర్టు వారికి వాదనలు వినిపించారు. నందిగామ కోర్టు జడ్జి వి శ్రీనివాస్ కేసు విచారణచేసి ఇరువైపుల వాదనలు విని సాక్ష్యాధారాలను అనుసరించి తీర్పు వెలువరించారు. నిందితుడు మోహన్‌కు పదేండ్ల జైలు శిక్షతోపాటు పదివేల జరిమాన విధిస్తూ తీర్పు ప్రకటించినట్లు ఎస్ఐ చినబాబు పత్రికలకు వివరించారు.

# వరద బాధితులకు ఎమ్మెల్యే సాయం

## - 600 కుటుంబాలకు ఒక్కో ఇంటికి రూ.3వేలు, 25 కెజీల సన్న బియ్యం, 12 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన

**అనంతపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త బ్యూరో:** చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులు, మరువలు పారాయి. వాగులు, వంకలు ప్రవహించడం వల్ల అనంతపురం రూరల్‌మండలం సుందరయ్య కాలనీ, ఆదర్శ నగర్, జాకీర్ కొట్టాలు, దండోరాకాలనీ, ఐజయ్య కాలనీ, బిఎస్‌ఆర్ కాలనీల్లో 854 కుటుంబాలు వరదల వల్ల నష్టపోయాయి. ఇందులో 600 ఇళ్లల్లోకి పూర్తిగా నీరు వచ్చి తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. వీరందరికీ నేనున్నా నంటూ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కొండంత అండగా నిలిచారు. ప్రభుత్వం చేసిన సాయంతో సంబంధం లేకుండా తన సొంత నిధులు రూ.24 లక్షలు ఖర్చు చేశారు. ఒక్కో ఇంటికి రూ.3వేలు నగదు, 25కెజిల సన్నబియ్యం అందజేశారు. మంగళవారం స్వయంగా ఎమ్మెల్యే ఆయా కాలనీల్లో పర్యటించి ఆయన చేతులమీదుగా బాధితులకు పంపిణీ చేశ్వారు. అలాగే ఎస్వీ విద్యా సంస్థలు, సివి రామన్ కళాశాల యాజమాన్యాల సహకారంతో రూ.6లక్షలు ఖర్చు చేసి 12 రకాల నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నా వంతుగా బాధితులకు గోరంత సాయం అందించాను. ప్రభుత్వం పంపిణీ చేసిన ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులకు అదనంగా ఈసాయం చేస్తున్నామన్నారు. వరదల సమయంలో మా పార్టీ శ్రేణులు మూడు రోజులపాటు నిద్రాహారాలు మానేసి ప్రజల ప్రాణాలను రక్షించేందుకు కష్టపడ్డారన్నారు. జనసేనాని పవన్‌కళ్యాణ్‌పై తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండి పడ్డారు. తెలుగు దేశం పార్టీ అజెండానే పవన్‌కళ్యాణ్ జెండా. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రచారం చేయాలనే సద్బుద్ధి ఆ ఛానళ్లకు లేదు. అమరావతి రాజధానిలో పెట్టుబడులు పెట్టినటువంటి మీడియా సంస్థల యజమానులను పవన్ అడుగుతున్నాడు. ఈ మీడియా సంస్థలన్నీ చంద్రబాబుకు బాగా ఉదేవే. నిజాలను అపద్దాలుగా ప్రచారాలు చేసేవి. రాష్ట్రంలో జరుగుతున్న మంచిని వెలుగులోకి రాకుండా ఎల్లోమీడియా అడ్డుకుంటోంది. అమరావతిలోని 29 గ్రామాల రైతులకు చంద్రబాబు చేసినటువంటి మోసాలను కప్పేసి, అమరావతి రాజధాని చంద్రబాబుతోనే సాధ్యం. ఆయనైతేనే చేస్తారనే బాకాలు ఊదే ఛానళ్లు అవి. వన్ ఎల్లో మీడియా చేతుల్లో ఉన్నారు. వారి



అజెండానే పవన్‌అజెండా. వందమాటలు వైఎస్‌ఆర్‌సిపి తిట్టినా ఒక మాట కూడా టిడిపి తిట్టడు. అందుకోసమే దత్తపుత్రుడు సినిమాలు తీసుకుంటూ సమయం దొరికినప్పుడు అమరావతికి అనుకూలంగా, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతాడు. వైఎస్ జగన్‌ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆదాయాల్ని పెంచుతూ దుబారా లేకుండా చేస్తున్నారు. గత ప్రభుత్వంట మాదిరి అమరావతిలో చదరపు అడుగు 10వేల ఖర్చు పెట్టించ లేదు. టిడ్కో ఇళ్ల నిర్మాణాల్లో చదరపు అడుగుకు 2200 ఖర్చు పెట్టించలేదు. నిజాయితీగా దోపిడిని అరికటడుతున్నాడు కాబట్టే సంక్షేమ పథకాల ద్వారా పేదల బ్యాంకు ఖాతాల్లోరూ.2లక్షల కోట్లు జమా చేసి వారిని ఆర్థికంగా దుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

19-10Pg10fBV:Layout 1 10/19/22 12:23 AM Page 1



# బిసిసిఐ కొత్త అధ్యక్షుడుగా రోజర్‌బిన్నీ










**ముంబయి:** బిసిసిఐ కొత్త అధ్యక్షుడుగా రోజర్‌బిన్నీ నియమితుడయ్యాడు. సౌరభ్‌గంగూలీస్థానంలో బిన్నీని బిసిసిఐ అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. ముంబయిలోని తాజ్ హోటల్‌లో జరిగిన బిసిసిఐ వార్షిక సాధారణ సమావేశం సందర్భంగా బిన్నీని అధ్యక్షుడుగా నియమిస్తున్నట్లుప్రకటించారు. ప్రపంచంలోనే ధనిక క్రికెట్‌బోర్డుగా పేరుపొందిన బిసిసిఐకి 36వ అధ్యక్షుడుగా బిన్నీ ఎన్నికయ్యారు. 1983లోప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో బిన్నీ కీలకసభ్యుడు. ఎనిమిది మ్యాచ్‌ల్లో 18 వికెట్లుతీసిన అతడు టీమిండియా తొలిసారి ప్రపంచకప్ గెలవడంలో కీలకంగా నిలిచాడు. 67 ఏళ్ల బిన్నీ కర్ణాటక క్రికెట్‌సంఘం అధ్యక్షుడిగాను పనిచేసాడు. 2000వ సంవత్సరంలో అండర్19 ప్రపంచకప్ గెలిచిన జట్టుకు బిన్నీ కోచ్‌గా వ్యవహరించారు. బెంగాల్‌టీమ్‌కోచ్‌గా కూడాపనిచేసారు.

సందీప్‌పాటిల్ సెలక్షన్‌కమిటీ ఛైర్మన్‌గా ఉన్న సమయంలో బిన్నీ కమిటీ సభ్యుడిగా పనిచేసారు. ఆయన కుమారుడు స్టువర్ట్‌బిన్నీకి జాతీయ జట్టులో చోటు కల్పించే విషయమై సెలక్టర్లు చర్చిస్తున్న సమయంలో ఆయన సెక్షన్ కమిటీనుంచి తప్పుకున్నారు. గంగూలీ మరోసారి బిసిసిఐ అధ్యక్షపదవిలోకొనసాగాలని భావించినా బిసిసిఐ అందుకు అంగీకరించలేదు. దాదాకు ఐపిఎల్ ఛైర్మన్ పదవిని ఆఫర్‌చేసినా ఆతడు సున్నితంగా తిరస్కరించాడు. దీనితో గంగూలీకి బదులు అరుణ్‌సింగ్ ధుమాల్‌ను ఐపిఎల్ ఛైర్మన్‌గా నియమించారు. బిసిసిఐ అధ్యక్షపదవినుంచి వైదొలిగిన గంగూలీ బెంగాల్‌క్రికెట్‌సంఘం అధ్యక్షపదవికి పోటీచేస్తానని ఇప్పటికే ప్రకటించాడు. ఇక బిసిసిఐ కార్యదర్శిగా జైషా మరోసారి ఎంపికయ్యారు. ఉపాధ్యక్షుడుగా రాజీవ్‌శుక్లా, సంయుక్త కార్యదర్శిగా దేవజిత్ సైకియా, కోశాధికారిగా ఆశిష్‌షెలార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# యుఎఇపై శ్రీలంక విజయం

## 79 పరుగుల తేడాతో అరబ్ జట్టు ఓటమి

**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్ టోర్నీలో శ్రీలంక జట్టు పుంజుకుంది. నమీబియాతో జరిగిన తొలిమ్యాచ్‌లో 55 పరుగుల తేడాతో ఓడిపోయిన శ్రీలంక టీమ్ మంగళవారం యుఎఇతో జరిగిన మ్యాచ్‌లో 79 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. మొదటిరౌండ్ చివరి మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో ఢీకొనాల్సి వస్తోంది. ప్రధాన టోర్నీకి అర్హత సాధించాలంటే ఈమ్యాచ్‌లో లంకజట్టు గెలిచి తీరాలి. మంగళవారం నాటి మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన ఎలంక టీమ్ ఎనిమిది వికెట్ల నష్టానికి 152 పరుగులకేపరిమితం అయింది. టీమ్‌లో ఓపెనర్ నిశాంక 60 బంతుల్లో ఆరు ఫోర్లు, రెండు సిక్స్‌లతో కలిపి 74 పరుగులు చేసాడు. మరో ఓపెనర్ కుశాల్‌మెండిస్ 189, భానుక రాజపక్సె ఐదుపరుగులుమాత్రమే చేయగా అసలంక, కెప్టెన్ షనక పరుగులు లేకుండానే వెనుదిరిగారు .చివరిలో హసరంగ ఎనిమిది, కరుణరత్నె ఎనిమిది పరుగులతో తేలిపోయారు. యుఎఇ బౌలర్లలో కార్తీక్ మెయ్యప్పన్ హ్యాట్రిక్ వికెట్ల తీయగా జహీర్‌ఖాన్‌రెండు, అఫ్జల్‌ఖాన్, ఆర్యాన్ చెరో వికెట్‌తీసారు. 153 పరుగుల లక్ష్యఛేదనలో యుఎఇ టీమ్ తేలిపోయింది. జట్టులో ఏకంగా ఎనిమిది మంది బ్యాటర్లు సింగిల్ డిజిట్‌స్కోరుకు ఔట్ అయ్యారు. అయాన్ అఫ్జల్‌ఖాన్ 19 పరుగులుచేసి టాప్ స్కోరరుగా నిలిచాడు. ఎలంక బౌలర్లలో హసరంగా, దుష్మంత్ చమీరా చెరోమూడు వికెట్లు తీయగామహేష్ తీక్షణ రెండు వికెట్లు తీసాడు. దాంతో చివరికి యుఎఇ టీమ్ 17.1 ఓవర్లలో 73 పరుగులకే ఆలౌట్ అయింది.

# మహిళల ఐపిఎల్‌కు బిసిసిఐ గ్రీన్‌సిగ్నల్!




**ముంబయి:** మహిళల ఐపిఎల్‌కు సంబంధించి చిరకాలంగా ఎదురుచూస్తున్న గుడ్‌న్యూస్ మంగళవారం ప్రకటించారు. ఐపిఎల్ వుమన్ నిర్వహణకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తున్నట్లు బిసిసిఐ అధికారికంగాప్రకటించింది. బిసిసిఐ 91వ సాధారణ వార్షిక సమావేశంలో ఈ విషయమై తుదినిర్ణయం తీసుకుంటారు. ప్రపంచ వ్యాప్తంగా ముఖ్యంగా భారత్‌లో మహిళల క్రికెట్‌కు క్రమేపీ ఆదరణపెరుగుతోంది. కామన్‌వెల్త్‌క్రీడలనుంచి తాజాగా ముగిసిన ఆసియాకప్‌వరకూ మహిళలక్రికెట్ మ్యాచ్‌లకు ఊహించని విధంగా టీఆర్పీ వచ్చింది. మ్యాచ్‌లుచూసేందుకు జనాలు స్టేడియంలకు ఎగబడ్డారు. దీనితో ఈ ఊపును క్యాష్ చేసుకోవాలని భావించిన బిసిసిఐ వుమన్స్ ఐపిఎల్‌కు పచ్చజెండా ఊపింది. చాలాకాలంగాప్రచారంలో ఉన్న విధంగా మహిళల ఐపిఎల్ వచ్చే ఏడాదినుంచేప్రారంభం అయ్యే అవకాశం ఉంది.

తొలి ఎడిషన్‌ను ఐదుజట్లతోస్టార్ట్‌చేయాలని బిసిసిఐ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. లీగ్‌ప్రారంభ తేదీ తదితర వివరాలు త్వరలో వెలువడే ఛాన్స్ ఉంది. కాగా భారత్‌లో మహిళల క్రికెట్‌కు సంబంధించి టి20 చాలెంజ్ టోర్నీ జరుగుతున్న సంగతి తెలిసిందే. 2018లో ప్రారంభం అయిన ఈ టోర్నీలోమూడు జట్లు వెలాసిటీ, ట్రయల్‌బ్లేజర్, సోపర్‌నోవాస్ జట్లు పాల్గొంటున్నాయి.

# అండర్17 ఫుట్‌బాల్

## వరల్డ్ కప్ నుంచి భారత్ ఔట్

**న్యూఢిల్లీ:** అండర్17 మహిళల ఫుట్‌బాల్‌ప్రపంచకప్ 2022లో భారత అధ్యాయం ముగిసింది. టోర్నీమొత్తంలో భారత్ యువతులు ఒక్క గోల్‌కూడా చేయకుండా నిష్క్రమించారు. ఆడిన మూడు మ్యాచ్‌ల్లో కనీస పోరాటంకూడా చేయకుండా ప్రత్యర్థులకు దాసోహంఅయ్యారు. తొలిమ్యాచ్‌లో అమెరికా చేతిలో 0:8 తేడాతో ఓటమిపాలయిన భారత అమ్మాయిలు ఆ తర్వాత మొరాకో చేతిలో 0:3 తేడాతో చివరి మ్యాచ్‌లో బ్రెజిల్‌చేతిలో 0:5 తేడాతో చిత్తయ్యారు. ఆతిథ్యజట్టు హోదాలో మెగా టోర్నీకి అర్హత సాధించిన భారత్‌కనీసపోటీ కూడా ఇవ్వకుండా పేలవమైన ఆటతీరుతోనిష్క్రమించడంతో ఫాన్స్ నిరాశకు గురయ్యారు. ఇకటోర్నీలో గ్రూప్ ఎలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో ఓడిన భారత్ చివరిస్థానంలో నిలిచింది. అమెరికా అగ్రస్థానంలోను, బ్రెజిల్, మొరాకోజట్లు 2,3స్థానాల్లో నిలిచాయి.

ఈ టోర్నీలో మొత్తం 16జట్లు పాల్గొనగా చెరినాలుగు జట్లు నాలుగుగ్రూప్లఉగా విభజించారు. గ్రూప్ నుంచి జర్మనీ, నైజీరియా, గ్రూప్‌సినుంచి కొలంబియా, స్పెయిన్‌గ్రూప్‌డినుంచి జపాన్ టాంజానియా తొలిరెండు స్థానాల్లోఉన్నాయి.



# ఆసియాకప్ పాక్‌లో నిర్వహిస్తే

## భారత్ వెళ్లబోదు: జైషా



**ముంబయి:** పాకిస్థాన్‌లో వచ్చే ఏడాది నిర్వహించనున్న ఆసియాకప్ 2023లో భారత్‌జట్టు పాల్గొన బోదని బిసిసిఐ కార్యదర్శి జైషా ప్రకటించారు. ముంబయిలో మంగళవారం జరిగిన బిసిసిఐ 91 వార్షిక సమావేశం అనంతరం ఆయన మీడియాతోమాట్లాడారు. వచ్చే ఏడాది ఆసియాకప్ పాకిస్థాన్‌లో ఆడకుండా తటస్థ వేదికపై ఆడవచ్చని అన్నారు. ప్రస్తుతం ఆసియా క్రికెట్‌కౌన్సిల్‌చీఫ్‌గా కూడా ఉన్న షా పాక్‌లో ఆసియాకప్ నిర్వహిస్తే భారత్ పాల్గొనదని స్పష్టంచేసారు. ఈఅంశంపై ఆసియా క్రికెట్‌కౌన్సిల్‌లో చర్చించాల్సి ఉందని, ఆసియాకప్ తటస్థ వేదికపై జరుగుతుందని, తాను ఎసిసి అధ్యక్షుడిగానే ఈ వ్యాఖ్యలుచెపుతున్నానని, మేం అక్కడికి వెళ్లబోమని వారు ఇక్కడికి రారని, గతంలో కడూఆ ఆసియాకప్‌లు తటస్థ వేదికలపైనే నిర్వహించామని చెప్పారు. ఇక భారత్ చివరిసారిగా 2006లో పాక్‌లోపర్యటించింది. ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలుపెరగడంతో 2012:13నుంచి భారత్ పాక్ ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడలేదు. ప్రపంచస్థాయి టోర్నీలు ఆసియాకప్‌ల్లో మాత్రమే పరస్పరం పోటీపడుతున్నాయి.భారత్‌పాక్‌లు చివరిసారిగా యుఎఇలో 2022 టి20 ఆసియాకప్‌లో తలపడ్డాయి. ఈనెల 23న టి20 ప్రపంచకప్‌లోకూడామరోసారి దాయాదులపోరు జరుగుతుంది.

**వాణిజ్యం**

# ఇండియన్ రైల్వే ఆదాయం రూ.2,500కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ఇండియన్ రైల్వేస్ తన దగ్గర ఉండే స్క్రాప్ విక్రయం ద్వారా రూ.2,500 కోట్లు ఆదాయాన్ని పొందినట్లు భారతీయ రైల్వే వెల్లడించింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొదటి 6 నెలల్లో వచ్చిన ఆదాయం మాత్రమే ఇది. గత ఆర్థిక సమయంలో ఇదే కాలంతో పోలిస్తే ఇది దాదాపు 28.91శాతం ఎక్కువని సంస్థ నివేదించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రైల్వేలు పాత వస్తువుల విక్రయం ద్వారా రూ.4,400 కోట్లు ఆర్జించాలని లక్ష్యంగా పెట్టుకుంది. వేలం ద్వారా ఆన్‌లైన్‌లో దీనిని చేపడుతున్నట్లు రైల్వే శాఖ వెల్లడించింది. పని చేయని స్క్రాప్ అమ్మడం అనేది నిరంతర ప్రక్రియగా ఉంది. రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకారం, 2022 -23లో ఐరన్ స్క్రాప్ 3,93,421 మెట్రిక్ టన్నులకు విక్రయించబడింది. రైల్వే బోర్డు సాధారణంగా నిర్మాణ, గేజ్ మార్పిడి ప్రాజెక్టలలో ఉపయోగించే మెటీరియల్‌లు పనిచేయనప్పుడు వాటిని స్క్రాప్‌గా విక్రయిస్తుంది. ఇదే క్రమంలో దేశంలో మొదటిసారిగా హిండాల్కో తయారుచేసిన అల్యూమిని యం ఫ్రైట్ రైలు ర్యాక్‌లను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించారు. అల్యూమి నియం రాక్‌లు సరకు రవాణాకు ఆధునీ కరించే లక్ష్యంతో అభివృద్ధి చేయబడ్డా యి. భారతీయ రైల్వేలకు అధిక కార్బన ఉద్గారాలను తగ్గిస్తుందని హిండాల్కో అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ రాక్‌లు ప్రస్తుతం ఉన్నరాక్‌ల కంటే 180 టన్నుల తేలికైనవి. అయితే ఇది 5-10శాతం ఎక్కువ బరువును మోయగలవు. ఇది భవిష్యత్తులో స్క్రాప్ అమ్మకాలను తగ్గిస్తుందని తెలుస్తోంది.

# డిజిటల్ గోల్డ్‌కు పెరుగుతున్న ప్రాధాన్యత

**ముంబై, అక్టోబరు 18:** ఈ మధ్యకాలంలో డిజిటల్ గోల్డ్‌కు ప్రాధాన్యం పెరిగింది. బంగారంపై పెట్టుబడులు పెట్టడానికి ఉన్న ఎన్నో మార్గాల్లో డిజిటల్ గోల్డ్ కూడా ఒకటి. ఫోన్ పే, పేటిఎంతో పాటు ఎన్నో వేదికలు డిజిటల్ గోల్డ్ కొనుగోలుకు వీలు కల్పిస్తున్నాయి. మార్కెట్ రేటు ఆధారంగా డిజిటల్ గోల్డ్‌ను కొనుగోలు చేసుకుని, విక్రయించుకోవచ్చు. ఈ సంస్థల్లో కొనుగోలు చేసిన డిజిటల్ గోల్డ్ వ్యాలెట్లలో స్టోర్ అవుతుంది. ఈ కొనుగోలు విలువకు సరిపడా భౌతిక బంగారాన్ని సేఫ్ గోల్డ్ తదితర సంస్థలు వోల్టలలో నిల్వ చేస్తాయి. కావాలంటే డిజిటల్ గోల్డ్‌ను భౌతిక బంగారం రూపంలో డెలివరీ తీసుకోవచ్చు. అయితే ఇలా కొనుగోలు చేసిన డిజిటల్ గోల్డ్‌పై రాబడి అందించే ఓ పథకాన్ని సేఫ్ గోల్డ్ అందిస్తోంది. మీ వద్దనున్న డిజిటల్ గోల్డ్ లీజుకు ఇస్తే చాలు, కస్టమర్లు నేరుగా జ్యుయెల్లర్స్‌కు తమ డిజిటల్ గోల్డ్‌ను లీజుకు ఇచ్చే సదుపాయాన్ని సేఫ్ గోల్డ్ తీసుకొచ్చింది. ఎంత కాలానికి లీజుకు ఇస్తున్నారనే దానిపై రాబడి ఆధారపడి



ఉంటుంది. ఒక కస్టమర్ కనీసం అర గ్రాము నుంచి గరిష్ఠంగా 20 గ్రాముల వరకు లీజుకు ఇచ్చుకోవచ్చు. 30 రోజుల నుంచి 360 రోజుల కాలాన్ని ఎంచుకోవచ్చు. అయితే తమ ప్లాట్‌ఫామ్‌పై ఎక్కువ లీజులు 90-180 రోజుల కాలానికి ఉంటున్నట్లు సేఫ్ గోల్డ్ అంటోంది. వార్షిక రాబడి 3-6 శాతం మధ్య ఉంటుంది. ప్రతి నెలా ఈ వడ్డీ ఆదాయం కస్టమర్ డిజిటల్ గోల్డ్ అకౌంట్‌కు డిజిటల్ గోల్డ్ రూపంలోనే జమ అవుతుంది.

# వడ్డీరేట్లను పెంచిన యాక్సిస్ బ్యాంకు

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ప్రైవేట్ రంగ దిగ్గ జం యాక్సిస్ బ్యాంకు వివిధ రుణాలపై ప్రభావం చూపే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటును (ఎంసిఎల్ఆర్)ను 25 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు మంగళ వారం ప్రకటించింది. సవరించిన రుణ రేట్లు మంగళవారం నుంచే అమలవుతాయని బ్యాంకు తెలిపింది. అధికారిక వివరాల ప్రకారం, ఓవర్‌నైట్ నుంచి మూడేళ్ల కాలవ్యవధి కలిగిన ఎంసిఎల్ఆర్ రేటు సవరించిన తర్వాత 8.15శాతం నుంచి 8.50శాతం మధ్య ఉండనుంది. ఇందులో మూడు నెలల ఎంసిఎల్ఆర్‌పై 8.25శాంత, ఆరు నెలల ఎంసిఎల్ఆర్ 8.30శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రధానంగా వినియోగదారులు తీసుకునే రుణాలపై ప్రభావం చూపే యేడాది కాలవ్యవధి కలిగిన ఎంసిఎల్ఆర్ 8.35 శాతానికి పెరిగింది. 2యేళ్ల కాలపరిమితికి 8.25 శాతంగా నిర్ణయించారు.

# దీపావళి బోనస్ ప్రకటించిన మహారాష్ట్ర సీమ్‌లెస్

**ముంబై, అక్టోబరు 18:** దీపావళికి ముందు స్టాక్ మార్కె ట్లో బోనస్ షేర్ల కోలాహలం నడుస్తోంది. చాలా కంపెనీలు తమ ఇన్వెస్టర్లకు ఉచితంగా షేర్లను అందిస్తున్నాయి. మహారాష్ట్ర సీమ్‌లెస్ కంపెనీ బోర్డ్ ఇన్వెస్టర్లకు బోనస్ షేర్లను అందించాలని నిర్ణయించింది. ఈ వివరాలను సెబీకి తెలియచేసింది. ఈ నిర్ణయం బయటకు రావడంతో మార్కెట్లో కంపెనీ షేర్లు రెండు శాతం పడి పోయాయి. కంపెనీ స్టాక్ మార్కెట్‌కు ఇచ్చిన సమాచారం ప్రకారం, ఇన్వెస్టర్లు కలిగి ఉన్న ఒక్కో షేరుకుగాను మరో షేరునుఉచితంగా అందించాలని నిర్ణయించింది.

# కంపెనీ బోర్డుల్లో మహిళలదే హవా!

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** దేశీయంగా కంపెనీల బోర్డుల్లో మహిళల ప్రాతినిధ్యం క్రమంగా పెరుగుతోంది. గడచిన దశాబ్ద కాలంలో 18శాతానికి చేరుకుంది. 2013లో ఇది 6శాతంగా ఉండేది. 4,500 మంది పైచిలుకు డైరెక్టర్లు ఉన్న నిఫ్టీ 500 కంపెనీలు, బహిరంగంగా అందుబాటులో ఉన్న డేటా విశ్లేషణ ఆధారంగా కన్సల్టెన్సీ సంస్థ ఈవై రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. కంపెనీల చట్టంలో తప్పనిసరి చేసిన ఫలితంగానే బోర్డుల్లోమహిళల ప్రాతినిధ్యం పెరిగిందని నివేదిక పేర్కొంది. నిఫ్టీ 500లోని 95 శాతం కంపెనీల బోర్డుల్లో ఒక మహిళ ఉన్నారని వివరించింది. అయితే మహిళా చైర్‌పర్సన్లు ఉన్న కంపెనీల సంఖ్య 5 శాతం కన్నా తక్కువేనని పేర్కొంది. బోర్డుల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచడంపై కంపెనీలు ఆసక్తిగానే ఉన్నప్పటికీ, ప్రయత్నాలు అంత వేగంగా పురోగమించడం లేదని వివరించింది. చారిత్రకంగా చూస్తే భారతీయ సంస్థల బోర్డుల్లోని మహిళలకు ఎక్కువగా ఫిర్యాదుల పరిష్కారం, కార్పొరేట్ సోషల్ సిఎస్ఆర్ కమిటీల్లోనే చోటు దక్కుతూ వస్తోందని, అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి మారుతోందని ఈవై తెలిపింది.








Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.